

శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్రమ్ - 2.

స్తోత్రమ్

- ప్రతిపదార్థముతో

సేకరణ: కిరణ్ టైప్ ఇనిస్టిట్యూట్, 41-1/8-13A,
గౌతమీనగర్,3వ లైను, కృష్ణలంక, విజయవాడ-520 013.
https://madhirafamily.wordpress.com/

కరన్యాసః।

విశ్వం విష్ణుర్-వషట్కార ఇత్యంగుష్ఠాభ్యాం నమః।
అమృతాం శూద్భవో భానురితితర్జనీభ్యాం నమః।
బ్రహ్మణ్యో బ్రహ్మకృత్ బ్రహ్మేతి మధ్యమాభ్యాం నమః
సువర్ణబిందు రక్షోభ్య ఇతి అనామికాభ్యాం నమః।
నిమిషోఽనిమిషః స్రగ్వీతి కనిష్ఠికాభ్యాం నమః।
రథాంగపాణి రక్షోభ్య ఇతి కరతల కరపృష్ఠాభ్యాం నమః

అంగన్యాసః। సువ్రతః సుముఖః సూక్ష్మ ఇతి జ్ఞానాయ హృదయాయ నమః।
సహస్రమూర్తిః విశ్వాత్మా ఇతి ఐశ్వర్యాయ శిరసే స్వాహా।
సహస్రార్చిః సప్తజిహ్వ ఇతి శక్త్యై శిఖాయై వషట్।
త్రిసామా సామగస్సామేతి బలాయ కవచాయ హుం।
రథాంగపాణి రక్షోభ్య ఇతి నేత్రాభ్యాం వౌషట్।
శాంగధన్వా గదాధర ఇతి వీర్యాయ అస్త్రాయఫట్।

ఋతుః సుదర్శనః కాల ఇతి దిగ్బంధః।



అథః శ్రీ విష్ణు సహస్ర నామ స్తోత్రమ్

01.విశ్వం-విష్ణు-ర్వషట్కారో-భూతభవ్యభవత్ప్రభుః।(1-9)

రూపొందియున్నదంతా తానైనవాడు - విశ్వమంతయు చొరబడియున్నవాడు - యజ్ఞ స్వరూపుడు - జరిగిన, జరుగనున్న, జరుగుచున్నవానిని తీర్చిదిద్దువాడు

001. విశ్వం (ఓం విశ్వస్మై నమః)

విశ్వం = మనకు గోచరమగు దృశ్యమాన జగత్తంతయు తానైన వాడు.

002. విష్ణుః (ఓం విష్ణవే నమః)

విష్ణుః = విశ్వమంతయు వ్యాపించి ఉన్నవాడు.

003. వషట్కారః (ఓం వషట్ కారాయ నమః)

వషట్కారః = వేదస్వరూపుడు

004. భూత భవ్య భవత్ ప్రభుః (ఓం భూతభవ్యభవత్ ప్రభవే నమః)

భూత భవ్య భవత్ ప్రభుః = భూత భవిష్యత్ వర్త మానము లందలి సర్వమునకు ప్రభువైన వాడు.

భూతకృద్-భూతభృ-ద్భావో-భూతాత్మా-భూతభావనః।।

ప్రాణులను సృష్టించువాడు - ప్రాణులను భరించువాడు - మనసున కలిగినది తానే ఐనవాడు - ప్రాణాలకు అంతర్యామి - ప్రాణాలకు ఆధారమైనవాడు

005. భూతకృద్ (ఓం భూతకృతే నమః)

భూతకృద్ = భూతములను సృష్టించిన వాడు.

006. భూతభృత్ (ఓం భూతభృతే నమః)

భూతభృత్ = జీవులనందరిని పోషించు వాడు.

007. భావాః (ఓం భావాయ నమః)

భావాః = సమస్త చరాచర ప్రపంచమంతయు తానే వ్యాపించిన వాడు.

008. భూతాత్మా (ఓం భూతాత్మనే నమః)

భూతాత్మా = సర్వ జీవ కోటి యందు అంతర్యామిగ ఉండువాడు.

009. భూత భావనః (ఓం భూతభావనాయ నమః)

భూత భావనః = జీవులు పుట్టి పెరుగుటకు కారణమైన వాడు.

01.తా) ఈ జగమంతయూ విష్ణువుచే వ్యాప్తి చెంది వున్నది. అతడే ఈ జగమంతా నిండి అందు నివసించి ఉన్నాడు. భూత భవిష్యత్ వర్తమాన కాలములు మరియు ఈ సృష్టి పాలకుడు అతడే. జీవులకు సృష్టికర్త అతడే. కనుక వానిని భరించి పోషించువాడు అతడే. ఉనికియే తన రూపముగా కలిగి భూతములకు (జీవులకు) ఆత్మ అయినవాడు, భరించి పోషించువాడు, తన ఉదరమందే జీవులను కల్పించువాడు -

02.పూతాత్మా-పరమాత్మా చ-ముక్తానాంపరమాగతిః।(10-17)

పవిత్రమైన ఆత్మస్వరూపుడు - కార్యాకారణ రహితుడు - ముక్తులకు కూడా పరమ గమ్యము

010. పూతాత్మా (ఓం పూతాత్మనే నమః)

పూతాత్మా = పవిత్రాత్ముడు.

011. పరమాత్మ, చ (ఓం పరమాత్మనే నమః)

పరమాత్మ = నిత్య శుద్ధ బుద్ధ ముక్త స్వరూపమై కార్య కారణముల కంటే విలక్షణమైన వాడు.

012. ముక్తానాం పరమాగతిః (ఓం ముక్తానాంపరమాగతయే నమః)

ముక్తానాం పరమాగతిః = ముక్త పురుషులకు పరమ గమ్యమైన వాడు.

అవ్యయః-పురుషః-స్సాక్షీ-క్షేత్రజ్ఞో-ఉ(అ)క్షరఏవచ।।

- నాశము పొందనివాడు - దేహమునందు నివసించువాడు - చూచువాడు - సర్వ శరీరములలో నెరుకయై యున్నవాడు - క్షయములేని వాడు -

013. అవ్యయః (ఓం అవ్యయాయ నమః)

అవ్యయః = వినాశము కానివాడు. వినాశము లేని వాడు.

014. పురుషః (ఓం పురుషాయ నమః)

పురుషః = నవద్వారములు కలిగిన పురములో ఉండువాడు.

015. సాక్షీ (ఓం సాక్షిణే నమః)

సాక్షీ = చక్కగా సమస్తమును దర్శించువాడు.

016. క్షేత్రజ్ఞః (ఓం క్షేత్రజ్ఞాయ నమః)

క్షేత్రజ్ఞః = శరీరములో జరుగు క్రియలన్నింటినీ గ్రహించువాడు.

017. అక్షర, ఏవ, చ (ఓం అక్షరాయ నమః)

అక్షరః = నాశరహితుడు.

02.తా) పవిత్రమైన ఆత్మకలవాడు, సర్వోత్తమ ఆత్మ ఉన్నవాడు, ముక్తిని పొందు వారికి ప్రధాన లక్ష్యమైనవాడు, పురంలో (శరీరంలో) శయనించి సాక్షాత్తుగా అందున్న ప్రజ్ఞలన్నింటినీ చూచువాడు, చైతన్యానికి ఆశ్రయమగు శరీరాన్ని తన జ్ఞాన శక్తిచే ఎరిగి నశించనివాడు -

03. యోగో-యోగవిదాంనేతా-ప్రధానపురుషేశ్వరః।

- సాధనమే సాధ్యవస్తువగు యోగస్వరూపుడు - యోగవిదులలో అగ్రగణ్యుడు -
ముఖ్య పురుషుడై లోకమంతా కలిగియున్నవాడు -

018. యోగః (ఓం యోగాయ నమః)

యోగః = యోగముచే పొందదగిన వాడు.

019. యోగవిదాంనేతా (ఓం యోగవిదాంనేత్రే నమః)

యోగవిదాంనేతా = యోగ విదులకు ప్రభువైన వాడు.

020. ప్రధాన పురుషేశ్వరః (ఓం ప్రధానపురుషేశ్వరాయ నమః)

ప్రధాన పురుషేశ్వరః = ప్రకృతి పురుషులకు అధినేత.

నారసింహవపుః-శ్రీమాన్-కేశవః-పురుషోత్తమః॥ (18-24)

- నరసింహస్వరూపములను దాల్చి అవతరించినవాడు - సదా లక్ష్మీదేవిని కలిగినవాడు -
కేశి అను అసురుని సంహరించినవాడు - క్షర అక్షర స్వరూపాతీతుడు -

021. నారసింహవపుః (ఓం నారసింహవపుషే నమః)

నారసింహవపుః = నరుని సింహమును బోలిన అవయవములు గల వాడు.

022. శ్రీమాన్ (ఓం శ్రీమతే నమః)

శ్రీమాన్ = సదా లక్ష్మీ దేవితో కూడి యుండువాడు.

023. కేశవః (ఓం కేశవాయ నమః)

కేశవః = కేశి యనెడు అసురుని వధించిన వాడు.

024. పురుషోత్తమః (ఓం పురుషోత్తమాయ నమః)

పురుషోత్తమః = పురుషులందరిలోను ఉత్తముడు.

03.తా) యోగము మరియు యోగులకు నాయకుడు, ప్రకృతిని, జీవున్ని తమ తమ వ్యాపారాలలో ప్రవర్తింప చేయువాడు, నరసింహ శరీరంతో వచ్చినవాడు, లక్ష్మీదేవికి భర్త, ప్రశస్త కేశాలు కలవాడు, చేతసత్వాలలో ఉత్తమమైనవాడు -

04.సర్వః-శ్శర్వః-శ్శివః-స్థాణుః-భూతాది-ర్నిధిరవ్యయః

- సమస్తము తానైనవాడు - ప్రళయమున జీవులను సంహరించువాడు - మంగళ స్వరూపుడు - మార్పు లేనివాడు - భూతములకు ఆది కారణము - నశింపని సంపద కలవాడు -

025. సర్వః (ఓం సర్వస్మై నమః)

సర్వః = సమస్తము తానై అయినవాడు.

026. శర్వః (ఓం శర్వాయ నమః)

శర్వః = సకల జీవులను సంహరింప జేయువాడు.

027. శివః (ఓం శివాయ నమః)

శివః = శాశ్వతుడు.

028. స్థాణుః (ఓం స్థాణవే నమః)

స్థాణుః = స్థిరమైనవాడు.

029. భూతాదిః (ఓం భూతాదయే నమః)

భూతాదిః = భూతములకు ఆదికారణమైన వాడు.

030. నిధిరవ్యయ (ఓం నిధయేఽ(అ)వ్యయాయ నమః)

అవ్యయనిధిః(నిధిరవ్యయ) = నశించని ఐశ్వర్యము గలవాడు.

సంభవో-భావనో-భర్తా-ప్రభవః-ప్రభు-రీశ్వరః॥(25-36)

- అవతారముల నెత్తువాడు - కర్మ ఫలమును పంచువాడు - బరువు మోయువాడు - కీర్తియుతమైన ఆవిర్భావములు కలవాడు (భూత, దేశ, కాలాదులను కూడి) - అన్నింటికి స్వామియైనవాడు - జీవుడే తానైన వాడు -

031. సంభవః (ఓం సంభవాయ నమః)(సమ్భవాయ)

సంభవః = వివిధ అవతారములను ఎత్తినవాడు.

032. భావనః (ఓం భావనాయ నమః)

భావనః = సర్వ జీవులకు సమస్త ఫలముల నొసగువాడు.

033. భర్తాః (ఓం భర్త్రే నమః)

భర్తాః = సకలమును కనిపెట్టి పోషించువాడు. సకలమును భరించువాడు.

034. ప్రభవః (ఓం ప్రభవాయ నమః)

ప్రభవః = పంచభూతములకు, దేశకాలాదులకు మూలమైనవాడు.

035. ప్రభుః (ఓం ప్రభవే నమః)

ప్రభుః = సర్వశక్తి సమన్వితమైనవాడు.

036. ఈశ్వరః (ఓం ఈశ్వరాయ నమః)

ఈశ్వరః = ఒకరి సహాయములేకనే సమస్త కార్యములు నెరవేర్చ గల్గినవాడు.

04.తా) సమస్తము తానైనవాడు, హింసను నశింపచేయువాడు, శుభము కలిగించు వాడు, భూతములకు స్థిర కారణమైనవాడు, వ్యయము కాని నిధి అయినవాడు, భావమై పుట్టుక అయినవాడు, భరించువాడు, మేల్కొల్పుటకు సమర్థుడైనవాడు, అట్టి సృష్టి వైభవమునకు కారణమైనవాడు -

05.స్వయమ్భూ-శమ్భు-రాదిత్యః-పుష్కరాక్షో-మహాస్వనః

- తానే తనంతట అవతరించినవాడు - శాంతిలో జన్మించెడువాడు - సూర్యకాంతికి ఆధార స్వరూపము - తామరలవంటి కన్నులు గలవాడు - వేదమును శబ్ధముగా కలవాడు -

037. స్వయంభూః (ఓం స్వయంభువే నమః)(స్వయమ్భువే)

స్వయంభూః = తనంతట తానే ఉద్భవించిన వాడు.

038. శంభుః (ఓం శంభవే నమః)

శంభుః = సర్వశ్రేయములకు మూలపురుషుడు.

039. ఆదిత్యః (ఓం ఆదిత్యాయ నమః)

ఆదిత్యః = సూర్యుని యందు స్వర్ణకాంతితో ప్రకాశించువాడు.

040. పుష్కరాక్షః (ఓం పుష్కరాక్షాయ నమః)

పుష్కరాక్షః = పద్మముల వంటి కన్నులు గలవాడు.

041. మహాస్వనః (ఓం మహాస్వనాయ నమః)

మహాస్వనః = గొప్పదియగు వేదరూపనాదము గలవాడు.

అనాదినిధనో-ధాతా-విధాతా-ధాతురుత్తమః॥ (37-45)

- ఆద్యంత రహితుడు - భూమిని ధరించినవాడు - విశ్వ యంత్రాంగమునకు విభువు - సృష్టికర్తయైన బ్రహ్మకు మించినవాడు-

042. అనాదినిధనః (ఓం అనాదినిధనాయ నమః)

అనాదినిధనః = ఆద్యంతములు లేని వాడు.

043. ధాతా (ఓం ధాత్రే నమః)

ధాతా = నామరూపాత్మకమైన ఈ జగత్తునకు అద్వితీయుడై ఆధారమై యున్నవాడు.

044. విధాతా (ఓం విధాత్రే నమః)

విధాతా = కర్మఫలముల నందించువాడు.

045. ధాతురుత్తమః (ఓం ధాతురుత్తమాయ నమః)

ధాతురుత్తమః = సర్వ ధాతువులలో ఉత్తమమైన చిద్రూప ధాతువు తానైనవాడు.

05.తా) పరమాత్మ, తనంతట తానే అవతరించువాడు, శాంతియే తానై వ్యక్తమగుచున్నవాడు, అదితి కుమారుడు, కలువపూల వంటి కన్నులు కలవాడు, గొప్ప శబ్దస్వరూపమైనవాడు, మొదలు - చివరలు లేనివాడు, సృష్టి క్రమమును ఏర్పరచువాడు, లేక కల్పించువాడు, తానే సృష్టికర్తయు అట్టి సృష్టికర్తకు పాలకుడై ఉన్నాడు.

06.అప్రమేయో-హృషీకేశః-పద్మనాభో-ఽ(అ)మరప్రభుః।

- ప్రమాణములకు అందనివాడు - ఇంద్రియములకు ప్రభువు - పద్మమును నాభిలో గలవాడు - దేవతలకు శాసకుడు -

046. అప్రమేయః (ఓం అప్రమేయాయ నమః)

అప్రమేయః = ఏ విధమైన ప్రమాణములకు అందనివాడు.

047. హృషీకేశః (ఓం హృషీకేశాయ నమః)

హృషీకేశః = ఇంద్రియములకు ప్రభువు.

048. పద్మనాభః (ఓం పద్మనాభాయ నమః)

పద్మనాభః = నాభియందు పద్మము గలవాడు.

049. అమరప్రభుః (ఓం అమరప్రభవే నమః)

అమరప్రభుః = దేవతలకు ప్రభువైనవాడు.

విశ్వకర్మా-మను-స్త్వష్టా-స్థవిష్ఠః-స్థవిరోధ్రువః॥ (46-54)

- విశ్వసృష్టి నిర్మాత - మను రూప స్వరూపుడు - భూతములను కృశింప చేయువాడు - స్థూలమున అతిశయుడు - సనాతన స్థిరుడు -

050. విశ్వకర్మా (ఓం విశ్వకర్మణే నమః)

విశ్వకర్మా = విశ్వరచన చేయగల్గినవాడు.

051. మనుః (ఓం మనవే నమః)

మనుః = మననము (ఆలోచన) చేయువాడు.

052. త్వష్టా (ఓం త్వష్ట్రే నమః)

త్వష్టా = ప్రళయకాలమున సమస్త భూతములను కృశింపజేసి నశింపజేయువాడు.

053. స్థవిష్ఠః (ఓం స్థవిష్ఠాయ నమః)

స్థవిష్ఠః = అతిశయ స్థూలమైన వాడు.

054. స్థవిరోధ్రువః (ఓం స్థవిరాయ ధ్రువాయ నమః)
(ఓం స్థవిరోధ్రువాయ నమః)

స్థవిరోధ్రువః = సనాతనుడు, శాశ్వతుడైనవాడు.

06.తా) భగవంతుడు కొలతలకు అతీతమైన హృదయమునకు అధిపతిగా, పద్మమే తన నాభిగా తెలియబడువాడు. ఆయనే దేవతలకు ప్రభువు. విశ్వమును నిర్మాణము చేసినవాడు. మానవజాతికి అధిపతి అయినవాడు, సకల రూపములను చెక్కువాడు, స్థిరమైన వానిలో మిక్కిలి స్థిరమైనవాడు, అందరికన్న ఎక్కువ వయస్సు కలవాడు, తానే ధ్రువమై స్థిరముగా ఉన్నవాడు -

07. అగ్రాహ్యః-శాశ్వతః-కృష్ణో-లోహితాక్షః-ప్రతర్దనః।

- ఇంద్రియాదులచే గ్రహింపబడనివాడు - కాలాతీతుడు - కృష్ణుడనబడువాడు - ఎఱ్ఱని కన్నులు కలవాడు - ప్రళయ వినాశమునకు కారణభూతుడు -

055. అగ్రాహ్యః (ఓం అగ్రాహ్యాయ నమః)

అగ్రాహ్యః = ఇంద్రియ మనోబుద్ధులచే గ్రహించుటకు వీలులేనివాడు.

056. శాశ్వతః (ఓం శాశ్వతాయ నమః)

శాశ్వతః = సర్వ కాలములందున్నవాడు.

057. కృష్ణః (ఓం కృష్ణాయ నమః)

కృష్ణః = సచ్చిదానంద స్వరూపుడైన భగవానుడు. సర్వమును ఆకర్షించువాడు.

058. లోహితాక్షః (ఓం లోహితాక్షాయ నమః)

లోహితాక్షః = ఎఱ్ఱని నేత్రములు గలవాడు.

059. ప్రతర్దనః (ఓం ప్రతర్దనాయ నమః)

ప్రతర్దనః = ప్రళయకాలమున సర్వమును నశింపచేయువాడు.

ప్రభూత-స్త్రికకుద్ధామ-పవిత్రం-మఙ్గళంపరమ్॥ (55-63)

- సర్వజ్ఞత్వాది విభూతులు కలిగినవాడు - మూడులోకములకు ఆధారభూతుడు - పాపములనుండి కాపాడువాడు - పరమ శుభముల నొసగువాడు -

060. ప్రభూతః (ఓం ప్రభూతాయ నమః)

ప్రభూతః = జ్ఞానైశ్వర్యాది గుణసంపన్నుడు.

061. త్రికకుబ్ధామ (ఓం త్రికకుబ్ధామ్నే నమః)

త్రికకుబ్ధామ = ముల్లోకములకు ఆధారభూతమైనవాడు.

062. పవిత్రం (ఓం పవిత్రాయ నమః)

పవిత్రం = పరిశుద్ధుడైనవాడు.

063. మంగళం పరం (ఓం మంగళాయ పరస్మై నమః)

(ఓం పరస్మై మఙ్గళాయ నమః)

పరం మంగళం = స్మరణ మాత్రముచే అద్భుతముల నంతమొందించి శుభముల నందించువాడు.

07.తా) తెలుసుకొనటానికి వీలులేనివాడు. శాశ్వతమైనవాడు. చీకటియే తన రూపముగా గలవాడు. ఎఱ్ఱని కన్నులు కలిగి మార్పులకు అతీతముగా ఉండు వాడు, చక్కని రూపముగా ఏర్పడి, మూడు పేర్లతో తెలియబడువాడు. వెలుగే తన మార్గముగా గలవాడు. నిర్మలమైనవాడు. పరమ మంగళమయుడు.

08.ఈశానః-ప్రాణదః-ప్రాణో-జ్యేష్ఠః-శ్రేష్ఠః-ప్రజాపతిః।

- అన్నిటిని ధర్మముచే శాసించువాడు - ప్రాణశక్తినిచ్చువాడు - ప్రాణశక్తి తానైనవాడు - అందరకు పెద్దయినవాడు - గుణాధికుడైనవాడు - ప్రజలకు తండ్రివంటివాడు -

064. ఈశానః (ఓం ఈశానాయ నమః)

ఈశానః = సర్వ భూతములను శాసించువాడు.

065. ప్రాణదః (ఓం ప్రాణాదాయ నమః)

ప్రాణదః = ప్రాణి కోటికి ప్రాణశక్తి నొసగువాడు.

066. ప్రాణః (ఓం ప్రాణాయ నమః)

ప్రాణః = ప్రాణశక్తి స్వరూపమైనవాడు.

067. జ్యేష్ఠః (ఓం జ్యేష్ఠాయ నమః)

జ్యేష్ఠః = వృద్ధతముడు (సృష్టికి పూర్వమునుండే ఉన్నవాడు)

068. శ్రేష్ఠః (ఓం శ్రేష్ఠాయ నమః)

శ్రేష్ఠః = అత్యంత ప్రశంసాపాత్రుడు.

069. ప్రజాపతిః (ఓం ప్రజాపతయే నమః)

ప్రజాపతిః = సమస్త ప్రజలకు పతి

హిరణ్యగర్భో-భూగర్భో-మాధవో-మధుసూదనః॥(64-73)

- బ్రహ్మకుకూడ ఆత్మయైనవాడు - భూమిని తనలోన నుంచుకున్నవాడు - లక్ష్మీదేవికి పెనిమిటి - మధువను రాక్షసుని అంతము చేసినవాడు -

070. హిరణ్యగర్భః (ఓం హిరణ్యగర్భాయ నమః)

హిరణ్యగర్భః = విశ్వగర్భమున నుండువాడు.

071. భూగర్భః (ఓం భూగర్భాయ నమః)

భూగర్భః = భూమిని తన గర్భమునందు ఉంచుకొన్నవాడు.

072. మాధవః (ఓం మాధవాయ నమః)

మాధవః = శ్రీదేవికి భర్తయైనవాడు.

073. మధుసూదనః (ఓం మధుసూదనాయ నమః)

మధుసూదనః = మధువను రాక్షసుని వధించినవాడు.

08.తా) పరమాత్మను మిక్కిలి గొప్పవానిగను, ప్రాణమును ఇచ్చువానిగను, మరియు ప్రాణముగను అందరికన్నా పెద్దవానిగను, ఉత్తమమైనవానిగను, పుట్టుకకు కారణమైనవాడుగను, బంగారుపు గ్రుడ్డుగను, భూమికి కేంద్రము మరియు గర్భము అయినవానిగను, లక్ష్మీదేవికి భర్తగను, మధువు అను రాక్షసుని సంహరించిన వానిగను భావించాలి.

09. ఈశ్వరో-విక్రమీ-ధన్వీ-మేధావీ-విక్రమః-క్రమః।

- పరమశక్తివంతుడు - శౌర్య స్వరూపుడు - కోదండమును ధరించినవాడు - మనో బుద్ధులను ప్రకాశింపజేయువాడు - ముందుకు సాగువాడు - క్రమనియమ స్వరూపుడు -

074. ఈశ్వరః (ఓం ఈశ్వరాయ నమః)(చూడుము 36)

ఈశ్వరః = సర్వశక్తి సంపన్నుడైనవాడు.

075. విక్రమీ (ఓం విక్రమిణే నమః)

విక్రమీ = శౌర్యము గలవాడు.

076. ధన్వీ (ఓం ధన్వినే నమః)

ధన్వీ = ధనస్సును ధరించినవాడు.

077. మేధావీ (ఓం మేధావినే నమః)

మేధావీ = ఏకకాలములో సర్వ విషయగ్రహణ సామర్థ్యము కలిగినవాడు.

078. విక్రమః (ఓం విక్రమాయ నమః)

విక్రమః = గరుడుని వీపుపై ఎక్కి ఇచ్ఛామాత్రముచే ఎచ్చటైనను విహరించగలవాడు.

079. క్రమః (ఓం క్రమాయ నమః)

క్రమః = నియమానుసారము చరించువాడు.

అనుత్తమో-దురాధర్షః-కృతజ్ఞః-కృతి-రాత్మవాన్॥(74-84)

- తనను మించినవాడు లేనివాడు - చులకన చేయబడజాలనివాడు - తనకు చేసిన మంచి నెంచువాడు - పుణ్యుడైనవాడు - తనను తానదుపులో నుంచుకొనువాడు -

080. **అనుత్తమః** (ఓం అనుత్తమాయ నమః)

అనుత్తమః = తనకంటె ఉత్తములు లేనివాడు.

081. **దురాధర్షః** (ఓం దురాధర్షాయ నమః)

దురాధర్షః = రాక్షసులు కూడా ఎదుర్కొను శక్యము గానివాడు.

082. **కృతజ్ఞః** (ఓం కృతజ్ఞాయ నమః)

కృతజ్ఞః = ప్రాణులు చేయు కర్మములను చేయువాడు

083. **కృతిః** (ఓం కృతయే నమః)

కృతిః = కర్మకు లేదా పురుష ప్రయత్నమునకు ఆధారభూతుడై యున్నవాడు.

084. **ఆత్మవాన్** (ఓం ఆత్మవతే నమః)

ఆత్మవాన్ = తన వైభవమునందే సర్వదా సుప్రతిష్ఠుడై యుండువాడు.

09.తా) భగవంతుణ్ణి జీవునియందున్న పరమాత్మగను, పరాక్రమము గలవానిగను, ధనస్సు ధరించినవానిగను, ప్రజ్ఞావంతునిగను, విశేషమైన క్రముగలవానిగను, తరింపచేయువానిగను, విషయములకు అతీతమైన వానిగను, భయ పెట్టుటకు వీలుకానివాడుగను, విశ్వాసము కలవానిగను, పనులు నెరవేర్చువానిగను, ఆత్మవంతునిగను గుర్తించాలి.

10. సురేశ - శ్శరణం - శర్మ - విశ్వరేతాః - ప్రజాభవః।

- దేవతలకు నాథుడు - ఆర్తులకు నీడ - ఆనంద స్వరూపుడు - సృష్టికి బీజ స్వరూపుడు - సమస్త ప్రాణకోటికి కారణము -

085. **సురేశః** (ఓం సురేశాయ నమః)

సురేశః = దేవతలకు ప్రభువైనవాడు.

086. **శరణః** (ఓం శరణాయ నమః)

శరణః = దుఃఖార్తులను బ్రోచువాడై, వారి ఆర్తిని హరించువాడు

.

087. శర్మ (ఓం శర్మణే నమః)

శర్మ = పరమానంద స్వరూపుడు.

088. విశ్వరేతాః (ఓం విశ్వరేతసే నమః)

విశ్వరేతాః = సర్వ ప్రపంచమునకు కారణమైన పరంధాముడు.

089. ప్రజాభవః (ఓం ప్రజాభవాయ నమః)

ప్రజాభవః = ప్రజోత్పత్తికి కారణభూతుడైనవాడు.

అహః-స్సంవత్సరో-వ్యాళః-ప్రత్యయ-స్సర్వదర్శనః॥(85-94)

- పగలు రూపముగా గలవాడు - ఏడాది - పట్టుటకు కష్టమైన సర్పము వంటివాడు - ఆత్మవిశ్వాసము కలవాడు - అన్నిటిని వీక్షించువాడు -

090. అహః (ఓం అహ్నే నమః)(ఓం అన్హే నమః)

అహః = పగలువలె ప్రకాశించు వాడు.

091. సంవత్సరః (ఓం సంవత్సరాయ నమః)

సంవత్సరః = కాలస్వరూపుడైనవాడు.

092. వ్యాళః (ఓం వ్యాళాయ నమః)

వ్యాళః = పాములవలె పట్టశక్యము గానివాడు.

093. ప్రత్యయః (ఓం ప్రత్యయాయ నమః)

ప్రత్యయః = ప్రజ్ఞా స్వరూపుడైనవాడు.

094. సర్వదర్శనః (ఓం సర్వదర్శనాయ నమః)

సర్వదర్శనః = సమస్తమును దర్శించగలవాడు.

10.తా) పరమాత్మ దేవతలకు అధిపతియైనవాడు. శరణ్యమైనవాడు. సహనశీలుడై విశ్వమునకు శుక్రబీజము వంటివాడై జీవుల పుట్టుకకు కారణమైనవాడై, అట్లే దినము, సంవత్సరము మరియు సర్పము వంటి కాలము తానే అయివున్నవాడు. విశ్వాసమునకు మూలము మరియు సమస్తములు చూచువాడు.

11.అజ-స్సర్వేశ్వర-స్సిద్ధ-స్సిద్ధి-స్సర్వాది-రచ్యుతః।

- పుట్టుకలేనివాడు - పరమేశ్వరుడు - అన్నింటిని పొందినవాడు - పొందవలసినది ఇచ్చువాడు - అన్నిటికి మొదటివాడు - జారిపోనివాడు -

095. అజః (ఓం అజాయ నమః)

అజః = పుట్టుకలేని వాడు.

096. సర్వేశ్వరః (ఓం సర్వేశ్వరాయ నమః)

సర్వేశ్వరః = ఈశ్వరులందరికి ఈశ్వరుడైనవాడు.

097. సిద్ధః (ఓం సిద్ధాయ నమః)

సిద్ధః = పొందవలసిన దంతయు పొందినవాడు.

098. సిద్ధిః (ఓం సిద్ధయే నమః)

సిద్ధిః = ఫలరూపుడైనవాడు.

099. సర్వాదిః (ఓం సర్వాదయే నమః)

సర్వాదిః = సర్వమునకు మూలమైనవాడు.

100. అచ్యుతః (ఓం అచ్యుతాయ నమః)

అచ్యుతః = స్వరూప సామర్థ్యముల యందు పతనము లేనివాడు.

వృషాకపి-రమేయాత్మా-సర్వయోగవినిస్సృతః॥(95-103)

- సూర్యునివంటివాడు, వాననీటిని త్రాగువాడు - కొలతమీరినవాడు - సంగరహితుడు -

101. వృషాకపిః (ఓం వృషాకపయే నమః)

వృషాకపిః = అధర్మముచే మునిగియున్న భూమిని వరహావతారమెత్తి ఉద్ధరించినవాడు.

102. అమేయాత్మ (ఓం అమేయాత్మనే నమః)

అమేయాత్మ = అపరిమిత స్వరూపము గలవాడు.

103. సర్వయోగ వినిస్సృతః (ఓం సర్వయోగ వినిస్సృతాయ నమః)

సర్వయోగ వినిస్సృతః = సర్వ విధములైన సంగత్యములనుండి విడిపడినవాడు.

11.తా) పరమాత్మ పుట్టుక లేనివాడు. అన్నింటికీ అధిపతియైనవాడు. సాధింపబడిన మరియు సాధించుటయును రెండునూ తానే అయిన వాడుగను, అన్నింటికన్నా మొదటగా నున్నవాడు, జారిపోవుట లేనివాడు, వర్షములు కలిగించి మరలా నీటిని స్వీకరించువాడు, కొలతల కందని ఆత్మతత్త్వము కలవాడు, అన్ని లోకముల యందలి పరిణామము వలన సృష్టిని పుట్టించువాడు –

12.వసు–ర్వసుమనాః–స్సత్యః–సమాత్మా–సమ్మితః–స్సమః।

– భూసంపద్రూపుడు – అమృతమువంటి మంచి మనసు కలవాడు –
సత్యస్వరూపుడు – సృష్టినంతా సమముగా నెంచువాడు –
సత్యమూర్తియని గ్రహింపబడినవాడు – వికారరహితసముడు –

104. వసుః (ఓం వసవే నమః)

వసుః = సర్వ భూతములయందు వశించువాడు.

105. వసుమనాః (ఓం వసుమనసే నమః)

వసుమనాః = పరిశుద్ధమైన మనస్సు గలవాడు.

106. సత్యః (ఓం సత్యాయ నమః)

సత్యః = సత్య స్వరూపుడు.

107. సమాత్మాః (ఓం సమాత్మనే నమః)

సమాత్మాః = సర్వప్రాణుల యందు సమముగా వర్తించువాడు.

108. సమ్మితః (ఓం సమ్మితాయ నమః)

సమ్మితః = భక్తులకు చేరువై భక్తాధీనుడైనవాడు.

109. సమః (ఓం సమాయ నమః)

సమః = సదా లక్ష్మీదేవితో కలిసి విరాజిల్లువాడు.

అమోఘః–పుణ్డరీకాక్షో–వృషకర్మా–వృషాకృతిః॥(104-113)

– వ్యర్థముకాని సంకల్పము కలవాడు – పద్మ నయనుడు –
ధర్మ కర్మపరుడు – ధర్మస్వరూపుడు –

110. అమోఘః (ఓం అమోఘాయ నమః)

అమోఘః = భక్తుల స్తుతులను ఆలకించి ఫలముల నొసగువాడు.

111. పుండరీకాక్షః (ఓం పుండరీకాక్షాయ నమః)

పుండరీకాక్షః = భక్తుల హృదయ పద్మమున దర్శనీయుడైనవాడు. పద్మనయనుడు.

112. వృషకర్మా (ఓం వృషకర్మణే నమః)

వృషకర్మా = ధర్మకార్యములు నిర్వర్తించువాడు.

113. వృషాకృతిః (ఓం వృషాకృతయే నమః)

వృషాకృతిః = ధర్మమే తన స్వరూపముగా గలవాడు.

12.తా) సృష్టియందలి సంపదగాను, ఆ సంపదను గోరు మనస్సుగను, సత్యముగను, సామ్యము గలవానిగను, చక్కగా కొలవబడువానిగను, సమత్వము కలిగినటువంటి వానిగను, వ్యర్థము కానివానిగను, పద్మములవంటి కన్నులు గలవానిగను, వర్షము కలిగించువానిగను, వర్షమే తానైనవానిగను భావించి ధ్యానించాలి.

13.రుద్రో-బహుశిరా-బభ్రుః-విశ్వయోని-శ్శుచిశ్రవాః। (114-122)

- దుఃఖములను పారద్రోలువాడు - ఎన్నో శిరస్సులు కలవాడు - లోకములను వహించినవాడు - విశ్వమునకు జననమిచ్చినవాడు - వినుటకు శ్రావ్యమైన నామాంకితుడు -

114. రుద్రః (ఓం రుద్రాయ నమః)

రుద్రః = దుఃఖమును లేదా దుఃఖ కారణమును పారద్రోలువాడు.

115. బహుశిరాః (ఓం బహుశిరసే నమః)

బహుశిరాః = అనేక శిరములు కలవాడు.

116. బభ్రుః (ఓం బభ్రవే నమః)

బభ్రుః = లోకములను భరించువాడు.

117. విశ్వయోనిః (ఓం విశ్వయోనయే నమః)

విశ్వయోనిః = విశ్వమునకు కారణమైనవాడు.

118. శుచిశ్రవాః (ఓం శుచిశ్రవసే నమః)

శుచిశ్రవాః = శుభప్రథమై శ్రవణము చేయదగిన దివ్య నామములు కలిగినవాడు.

అమృత-శ్శాశ్వతఃస్థాణుః-వరారోహో-మహాతపాః॥

- చావులేనివాడు - శాశ్వతముగ నిశ్చలుడైనవాడు -

గొప్ప పిరుదులు గలవాడు - జ్ఞానమయ తపస్సు కలవాడు -

119. అమృతః (ఓం అమృతాయ నమః)

అమృతః = మరణము లేనివాడు.

120. శాశ్వతస్థాణుః (ఓం శాశ్వతస్థాణవే నమః)

శాశ్వతస్థాణుః = నిత్యుడై, నిశ్చలుడైనవాడు.

121. వరారోహః (ఓం వరారోహాయ నమః)

వరారోహః = జ్ఞానగమ్యమైనవాడు.

122. మహాతపాః (ఓం మహాతపసే నమః)

మహాతపాః = మహాద్భుత జ్ఞానము కలవాడు.

13.తా) పరమాత్మను ఛందస్సులకు అధిదేవతగా అనేక శిరములు కలవానిగా, సృష్టియందలి వర్ణములన్నియు తన రూపమైనవానిగా, విశ్వమునకు పుట్టుకయైన వానిగా, విశ్వమునందు పుట్టుచున్నవానిగా, వినుటయందు నిర్మలత కలవానిగా, మృత్యువు లేనివానిగా, శాశ్వతునిగా, ఉత్తమమైన పుట్టుక కలవానిగా, గొప్ప తపస్సు చేయువానిగా మరియు తపస్సే తానైనవానిగా ధ్యానించాలి.

14. సర్వగ-స్సర్వవిద్భానుః-(ర్వి)విష్వక్సేనో-జనార్ధనః।

- సర్వవ్యాపి - సర్వము నెరుగు కాంతి గలవాడు -

విష్వక్సేన స్వరూపుడు - దుర్జన నిర్మూలకుడు -

123. సర్వగః (ఓం సర్వగాయ నమః)

సర్వగః = సర్వత్ర వ్యాపించియున్నవాడు.

124. సర్వవిద్భానుః (ఓం సర్వవిద్భానవే నమః)

సర్వవిద్భానుః = సర్వము తెలిసినవాడు.

125. విష్వక్సేనః (ఓం విష్వక్సేనాయ నమః)

విష్వక్సేనః = అసురుల సేనలను నిర్జించినవాడు. తాను యుద్ధమునకు ఉపక్రమించినంతనే అసురసేన యంతయు భీతితో పారిపోవుటచే భగవానుడు విష్వక్సేనుడాయెను.

126. జనార్ధనః (ఓం జనార్ధనాయ నమః)

జనార్ధనః = దుఃఖమును తొలగించువాడు. ఆనందము నొసగూర్చువాడు.

వేదో-వేదవి-దవ్యంగో-వేదాంగో-వేదవి-త్కవిః॥(123-132)

- వేద స్వరూపుడు - వేదజ్ఞుడు - వ్యక్తముకానివాడు -
వేదాంగ స్వరూపుడు - వేద విచారకర్త - రసమయుడు -

127. వేదః (ఓం వేదాయ నమః)

వేదః = మోక్షదాయకమైన జ్ఞానమును ప్రసాదించు వేదము తన స్వరూపముగా గలవాడు.

128. వేదవిత్ (ఓం వేదవిదే నమః)

వేదవిత్ = వేదజ్ఞానమును అనుభవములో కలిగినవాడు.

129. అవ్యంగః (ఓం అవ్యఙ్గాయ నమః)(అవ్యంగాయ)

అవ్యంగః = ఏ కొఱతయు, లోపము లేనివాడు.

130. వేదాంగః (ఓం వేదాఙ్గాయ నమః)(వేదాంగాయ)

వేదాంగః = వేదములనే అంగములుగా కలిగినవాడు.

131. వేదవిత్ (ఓం వేదవిదే నమః)(చూడుము 128)

వేదవిత్ = వేదములను విచారించువాడు.

132. కవిః (ఓం కవయే నమః)

కవిః = సర్వద్రష్ట యైనవాడు.

14.తా) పరమాత్మ అంతటనూ వ్యాపించి యున్నవాడు, సమస్తమూ తెలిసినవాడు, కిరణములనే వెలుగు తానే యైనవాడు, విశ్వమందలి సేనలకు నాయకుడు, జనులను కాలముగా తనలోనికి భక్షించువాడు, వేదము తానై అందలి జ్ఞానము తెలిసినవాడు, వేదాంగములు తానే యగుటచే అవయవ లోపము లేనివాడు, వేదాంగములకు అధిపతి. అందలి పరమార్థము తెలిసి పురాణములను కల్పించు కవి.

15.లోకాధ్యక్షః-స్సురాధ్యక్షో-ధర్మాధ్యక్షః-కృతాకృతః।(133-140)

- లోకములను పర్యవేక్షించువాడు - దేవతలకు అధ్యక్షుడు -
ధర్మాధర్మ నిర్వాహకుడు - కృతయుగ రూపుడు -

133. లోకాధ్యక్షః (ఓం లోకాధ్యక్షాయ నమః)

లోకాధ్యక్షః = లోకములను పరికించువాడు.

134. సురాధ్యక్షః (ఓం సురాధ్యక్షాయ నమః)

సురాధ్యక్షః = దేవతలకు కూడా తానే అధ్యక్షుడైనవాడు.

135. ధర్మాధ్యక్షః (ఓం ధర్మాధ్యక్షాయ నమః)

ధర్మాధ్యక్షః = ధర్మా ధర్మములను వీక్షించువాడు.

136. కృతాకృతః (ఓం కృతాకృతాయ నమః)

కృతాకృతః = కార్య, కారణ రూపములతో భాసించువాడు.

చతురాత్మా-చతుర్వ్యూహః-చతుర్దంష్ట్ర-శ్చతుర్భుజః॥

- నాలుగు దిక్కులు తానైనవాడు - వాసుదేవ, సంకర్షణ, ప్రద్యుమ్న, అనిరుద్ధ స్వరూపుడు - నాలుగు రకములైన దంతములు గలవాడు - నాలుగు భుజములు కలవాడు -

137. చతురాత్మా (ఓం చతురాత్మనే నమః)

చతురాత్మా = విభూతి చతుష్టయము తన స్వరూపముగా గలవాడు.

138. చతుర్వ్యూహః (ఓం చతుర్వ్యూహాయ నమః)

చతుర్వ్యూహః = నాలుగు విధముల వ్యూహము నొంది సృష్టి కార్యములను చేయువాడు.

139. చతుర్దంష్ట్రః (ఓం చతుర్దంష్ట్రాయ నమః)

చతుర్దంష్ట్రః = నాలుగు కోరపండ్లు గలిగినవాడు.

140. చతుర్భుజః (ఓం చతుర్భుజాయ నమః)

చతుర్భుజః = నాలుగు భుజములు కలిగినవాడు.

15.తా) పరమాత్మను లోకములకు ఆధ్యక్షునిగా, దేవతలకు అధిపతిగను, ధర్మమునకు నిర్వాహకునిగను, సాధింపబడినది మరియు సాధింప బడవలసినదిగను, నాలుగు స్థితులుగా వ్యక్తమగువానిగను, నాలుగు వ్యూహములుగా తెలియబడు వానిగను, నాలుగు కోరలు కలవానిగను, నాలుగు భుజములు గలవానిగను స్మరించి ధ్యానించాలి.

16.భ్రాజిష్ణు -ర్భోజనం -భోక్తా -సహిష్ణు -ర్జగదాదిజః।

– ప్రకాశించువాడు – భోజనరూపుము, అన్నమయరూపము – అనుభవించు పురుష స్వరూపుడు – క్షమించు స్వభావము కలవాడు – జగమునకన్న పూర్వుడు –

141. భ్రాజిష్ణుః (ఓం భ్రాజిష్ణవే నమః)

భ్రాజిష్ణుః = అద్వయ ప్రకాశరూపుడు.

142. భోజనః (ఓం భోజనాయ నమః)

భోజనః = భోజ్యరూపమైనవాడు.

143. భోక్తాః (ఓం భోక్త్రే నమః)

భోక్తాః = ప్రకృతిలోని సర్వమును అనుభవించు పురుషుడు.

144. సహిష్ణుః (ఓం సహిష్ణవే నమః)

సహిష్ణుః = భక్తుల అపరాధములను మన్నించి క్షమించ గలిగినవాడు.

145. జగదాదిజః (ఓం జగదాదిజాయ నమః)

జగదాదిజః = సృష్ట్యారంభముననే వ్యక్తమైనవాడు.

అనఘో–విజయో–జేతా–విశ్వయోనిః–పునర్వసుః॥(141–150)

– పాపములు లేనివాడు – గెలుపు రూపము కలవాడు – జయించువాడు – విశ్వానికి కారణభూతుడు – పునర్వసు నక్షత్రము –

146. అనఘః (ఓం అనఘాయ నమః)

అనఘః = పాపరహితుడైనవాడు.

147. విజయః (ఓం విజయాయ నమః)

విజయః = ఆత్మజ్ఞానముతో వైరాగ్యసంపన్నుడై, శ్రేష్టమైన జయము నొందువాడు.

148. జేతాః (ఓం జేత్రే నమః)

జేతాః = సదాజయము నొందువాడు.

149. విశ్వయోనిః (ఓం విశ్వయోనయే నమః)(చూడుము 117)

విశ్వయోనిః = విశ్వమునకుకారణభూతమైనవాడు.

150. పునర్వసుః (ఓం పునర్వసవే నమః)

పునర్వసుః = పదే పదే క్షేత్రజ్ఞుని రూపమున ఉపాధుల నాశ్రయించువాడు.

16.తా) భగవంతుణ్ణి దీప్తిమంతునిగను, జీవుల ఆహారము తానేయైన వానిగను, జీవులద్వారా ఆహారము స్వీకరించువానిగను, సహనమే తన రూపమైనవానిగను, సృష్టికి మొదట పుట్టినవానిగను, పాపము లేనివానిగను, విజయము తానే అయి జయించినవానిగను, విశ్వమునకు పుట్టుక స్థానము తానే అయినవానిగను కోరినప్పుడు సంపదలు కలిగించు వానిగను గుర్తించి ధ్యానించాలి.

17.ఉపేన్ద్రో-వామనః-ప్రాంశుః-అమోఘ-శ్శుచి-రూర్జితః।

- ఇంద్రుని తమ్ముడు (వామనావతారము) - వామన రూపము - ఎత్తైనవాడు - తప్పని లక్ష్యము కలిగినవాడు - పరిశుద్ధుడు - బలవంతుడు -

151. ఉపేంద్రః (ఓం ఉపేన్ద్రాయ నమః)(ఉపేంద్రాయ)

ఉపేంద్రః = ఇంద్రునికి పై నుండువాడు.

152. వామనః (ఓం వామనాయ నమః)

వామనః = చక్కగా సేవించదగినవాడు.

153. ప్రాంశుః (ఓం ప్రాంశవే నమః)

ప్రాంశుః = ఉన్నతమైన శరీరము గలవాడు.

154. అమోఘః (ఓం అమోఘాయ నమః)

అమోఘః = వ్యర్థముకాని పనులు గలవాడు.

155. శుచిః (ఓం శుచయే నమః)

శుచిః = తన దరిచేరు భక్తులను పవిత్రము చేయువాడు.

156. ఊర్జితః (ఓం ఊర్జితాయ నమః)

ఊర్జితః = మహా బలవంతుడు.

అతీన్ద్ర-సంగ్రహ-స్సర్గో-ధృతాత్మా-నియమో-యమః॥(151-162)

- ఇంద్రుని అధిగమించినవాడు - ఆదర్శసహితుడు - సృష్టియే స్వభావముగా కలవాడు - తనకుతానే చేయూతయైనవాడు - నియమముగా నుండువాడు - కాలుడు -

157. అతీంద్రః (ఓం అతీన్ద్రాయ నమః)

అతీంద్రః = ఇంద్రుని అతిక్రమించినవాడు.

158. సంగ్రహః (ఓం సంగ్రహాయ నమః)

సంగ్రహః = ప్రళయకాలమున సమస్తమును ఒక్కచోటికి సంగ్రహించువాడు.

159. సర్గః (ఓం సర్గాయ నమః)

సర్గః = సృష్టియు, సృష్టికారణమును అయినవాడు.

160. ధృతాత్మా (ఓం ధృతాత్మనే నమః)

ధృతాత్మా = తనపై తాను ఆధారపడినవాడు.

161. నియమః (ఓం నియమాయ నమః)

నియమః = జీవులను వారి వారి కార్యములలో నియమింప జేయువాడు.

162. యమః (ఓం యమాయ నమః)

యమః = లోపలనుండి నడిపించువాడు.

163. వేద్యః (ఓం వేద్యాయ నమః)

వేద్యః = సర్వులచేత తెలుసుకొనదగినవాడు.

17.తా) పరమాత్మ ఇంద్రుని సోదరుడు, పొట్టివాడు (వామనుడు), వ్యర్థము కానివాడు, పవిత్రత కలిగించువాడు, బల పరాక్రమము కలవాడు, ఇంద్రున్ని అతిక్రమించినవాడు, ప్రళయకాలములో అన్నింటినీ గ్రహించువాడు, సృష్టికి హేతుభూతుడు, ఆత్మను ధరించువాడు, ప్రాణుల యోగ్యతను బట్టి నియమించువాడు, క్రమశిక్షణ గలవాడు.

18.వేద్యో-వైద్యః-స్సదాయోగీ-వీరహా-మాధవో-మధుః। (163-172)

- తెలియతగినవాడు - రోగములను బాపువాడు - ఎల్లప్పుడు యోగమున నున్నవాడు - ధర్మ విరోధులగు వీరులను నశింపజేయువాడు - బ్రహ్మవిద్యకు భర్త - మకరంద స్వరూపుడు

164. వైద్యః (ఓం వైద్యాయ నమః)

వైద్యః = సమస్త విద్యలకు నిలయమైనవాడు.

165. సదాయోగి (ఓం సదాయోగినే నమః)

సదాయోగి = నిత్యము స్వస్వరూపమునందు విరాజిల్లువాడు.

166. వీరహా (ఓం వీరఘ్నే నమః)

వీరహా = ధర్మరక్షణ నిమిత్తము వీరులైన అసురులను వధించినవాడు.

167. మాధవః (ఓం మాధవాయ నమః)(చూడుము 72)

మాధవః = అర్హులగు వారికి ఆత్మజ్ఞానమును ప్రసాదించువాడు.

168. మధుః (ఓం మధవే నమః)

మధుః = భక్తులకు మధురమైన మకరందము వంటివాడు.

అతీన్ద్రియో-మహామాయో-మహోత్సాహో-మహాబలః॥

– ఇంద్రియాతీతుడు – మహామాయ తానైనవాడు –
మహోత్సాహము తానైనవాడు – మహా బలవంతుడు –

169. అతీంద్రియః (ఓం అతీన్ద్రియాయ నమః)

అతీంద్రియః = ఇంద్రియములద్వారా గ్రహించుటకు వీలులేనివాడు.

170. మహామాయః (ఓం మహామాయాయ నమః)

మహామాయః = మాయావులకు మాయావియైనవాడు.

171. మహోత్సాహః (ఓం మహోత్సాహాయ నమః)

మహోత్సాహః = ఉత్సాహవంతుడు.

172. మహాబలః (ఓం మహాబలాయ నమః)

మహాబలః = బలవంతులకంటెను బలవంతుడైనవాడు.

18.తా) భగవంతుడు తెలియబడువాడు, వేద్యుడు (అన్ని విద్యలు తనయందే గలవాడు) నిరంతర జ్ఞానరూపంతో యోగిగా యుండువాడు. తత్త్వజ్ఞానానికి రక్షకుడు. మధురమైనవాడు, ఇంద్రియముల కతీతమైనవాడు. మాయలకన్నింటికీ కారణమైనవాడు. గొప్ప ఉత్సాహవంతుడు. గొప్ప బలసంపన్నుడు.

19. మహాబుద్ధి – ర్మహావీర్యో – మహాశక్తి – ర్మహాద్యుతిః।

– మహా జ్ఞానవంతుడు – వీర్యంలో గొప్పవాడు –
శక్తివంతులలో శక్తి స్వరూపము – ప్రకాశవంతులలోని ప్రకాశము –

173. మహాబుద్ధిః (ఓం మహాబుద్ధయే నమః)

మహాబుద్ధిః = బుద్ధిమంతులలో బుద్ధిమంతుడు.

174. మహావీర్యః (ఓం మహావీర్యాయ నమః)

మహావీర్యః = బ్రహ్మాండములను సృష్టించి, పోషించి, లయింపచేయు శక్తి సామర్థ్యములు కలిగియున్నవాడు.

175. మహాశక్తిః (ఓం మహాశక్తయే నమః)

మహాశక్తిః = మహిమాన్విత శక్తిపరుడైనవాడు.

176. మహాద్యుతిః (ఓం మహాద్యుతయే నమః)

మహాద్యుతిః = గొప్ప ప్రకాశము అయినవాడు.

అనిర్దేశ్యవపు-శ్రీమాన్-అమేయాత్మా-మహాద్రిధృత్॥(173-180)

- ఇదిమిత్థమని తెలియజాలని సౌందర్యరాశి - అందపుచందమైనవాడు -
ఊహాతీతుడు - మహాపర్వతమును ధరించినవాడు (కూర్మావతారము) -

177. అనిర్దేశ్యవపుః (ఓం అనిర్దేశ్యవపుషే నమః)

అనిర్దేశ్యవపుః = నిర్దేశించుటకు, నిర్ణయించుటకు వీలుకానివాడు.

178. శ్రీమాన్ (ఓం శ్రీమతే నమః)(చూడుము 22)

శ్రీమాన్ = శుభప్రదుడు

179. అమేయాత్మా (ఓం అమేయాత్మనే నమః)

అమేయాత్మా = ఊహించుటకు వీలులేని మేధాసంపత్తి కలిగినవాడు.

180. మహాద్రిధృక్ (ఓం మహాద్రిధృతే నమః)

మహాద్రిధృక్ = మందర, గోవర్ధన పర్వతములను అవలీలగా ఎత్తినవాడు.

19.తా) పరమాత్ముడు బుద్ధికి ఆధారమైనవాడు, గొప్ప వీర్యవంతుడు, గొప్ప శక్తి సామర్థ్యము కలవాడు, గొప్ప ప్రకాశము కలవాడు, ఊహకందని శరీరము కలవాడు, లక్ష్మీదేవితో కూడినవాడు, కొలతలకందనివాడు, మహాపర్వతమును పైకెత్తినవాడు.

20. మహేష్వాసో-మహీభర్తా-శ్రీనివాసః-స్సతాంగతిః।

- మహాధనుస్సును ధరించినవాడు (రామావతారము) - వరాహావతారము -
లక్ష్మీదేవికి నివాసస్థలము - వివేకులకు పరమావధి -

181. మహేష్వాసః (ఓం మహేష్వాసాయ నమః)
మహేష్వాసః = శారంగ మను గొప్ప ధనువును ధరించినవాడు.

182. మహీభర్తా (ఓం మహీభర్త్రే నమః)
మహీభర్తా = భూదేవికి భర్తయై, రక్షకుడైనవాడు.

183. శ్రీనివాసః (ఓం శ్రీనివాసాయ నమః)
శ్రీనివాసః = శ్రీమహాలక్ష్మికి నివాస స్థానమైనవాడు.

184. సతాంగతిః (ఓం సతాంగతయే నమః)
సతాంగతిః = సత్పురుషులకు పరమగతి అయినవాడు.

అనిరుద్ధ-స్సురానన్దో-గోవిన్దో-గోవిదాంపతిః॥(181-188)

- అడ్డులేనివాడు - సురులకు ఆనందము నిచ్చువాడు -
గోవులకు ఆనందము నిచ్చువాడు - గోపాలకులకు పాలకుడు -

185. అనిరుద్ధః (ఓం అనిరుద్ధాయ నమః)
అనిరుద్ధః = మరొకరు ఎదురించువారు లేనివాడు.

186. సురానందః (ఓం సురానన్దాయ నమః)
సురానందః = దేవతలకు ఆనందము నొసంగువాడు.

187. గోవిందః (ఓం గోవిన్దాయ నమః)
గోవిందః = గోవులను రక్షించువాడు.

188. గోవిందాంపతిః (ఓం గోవిదాంపతయే నమః)
గోవిందాంపతిః = వాగ్విదులు, వేదవిదులైనవారికి ప్రభువైనవాడు.

20.తా) గొప్పదైన విల్లును ధరించినవాడు, భూమిని ధరించినవాడు, లక్ష్మీదేవికి నివాస స్థానమైనవాడు. సత్పురుషులకు గమ్యము తానే అయినవాడు, అడ్డగింప శక్యముకానివాడు, దేవతలకు ఆనందం చేకూర్చువాడు. గోవులకు యజమాని. జ్ఞానము తెలిసినవారిని రక్షించువాడు.

21. మరీచిః -ర్దమనో-హంసః-సుపర్ణో-భుజగోత్తమః।

- తేజస్వి - అదుపులో నుంచువాడు - హంసరూపము కలిగియున్నవాడు -
గరుత్మంతుని స్వరూపము - విటులలో శ్రేష్ఠుడు -

189. మరీచిః (ఓం మరీచయే నమః)
మరీచిః = తేజోవంతులలో తేజోవంతుడైనవాడు.

190. దమనః (ఓం దమనాయ నమః)
దమనః = తమకప్పగించబడిన బాధ్యతలనుండి తప్పిపోవు వారిని శిక్షించువాడు.

191. హంసః (ఓం హంసాయ నమః)
హంసః = నేను అతడే (అహం బ్రహ్మాస్మి)

192. సుపర్ణః (ఓం సుపర్ణాయ నమః)
సుపర్ణః = అందమైన రెక్కలు గలవాడు.

193. భుజగోత్తమః (ఓం భుజగోత్తమాయ నమః)
భుజగోత్తమః = భుజంగములలో ఉత్తముడు.

హిరణ్యనాభః-సుతపాః-పద్మనాభః-ప్రజాపతిః॥(189-197)

- బంగారుబొడ్డు కలిగియున్నవాడు - శ్రేష్ఠమైన తపస్సు -
తామరవంటి బొడ్డు కలిగినవాడు - ప్రజలకు పతి -

194. హిరణ్యనాభః (ఓం హిరణ్యనాభాయ నమః)
హిరణ్యనాభః = బ్రహ్మకు పుట్టుకనిచ్చిన బంగారు బొడ్డుగల సర్వోత్తముడు.

195. సుతపాః (ఓం సుతపసే నమః)
సుతపాః = చక్కటి తపమాచరించువాడు.

196. పద్మనాభః (ఓం పద్మనాభాయ నమః)(చూడుము 48)
పద్మనాభః = హృదయపద్మమధ్యమున భాసించువాడు.

197. ప్రజాపతిః (ఓం ప్రజాపతయే నమః)(చూడుము 169)
ప్రజాపతిః = అనంతజీవకోటికి ప్రభువైనవాడు.

21.తా) భగవంతుడు చీకటిని నశింపచేయు వెలుగు (సూర్యుడు). కర్తవ్యాచరణ లేనివారిని యముడై దమింపచేయువాడు. హంసతత్త్వ రూపుడు. సుపర్ణుడను గరుత్మంతుడు. సర్పములయందు శ్రేష్ఠుడు. బంగారపు బొడ్డు కలవాడు. చక్కగా తపస్సు చేయువాడు. లేక అట్టి తపస్సే తానైనవాడు. నాభియందు పద్మము కలవాడు. జీవుల పుట్టుకకు కారణమైనవాడు (తండ్రి).

22.అమృత్యు-స్సర్వదృ-క్సింహః-సన్ధాతా-సన్ధిమాన్ - స్థిరః

- మృత్యువు లేనివాడు - అగోచరమైనదేదియు లేనివాడు - సింహరూపము కలవాడు - (కర్మఫలము) కూర్చువాడు - శాంతిమంతుడు - అచంచలుడు -

198. అమృత్యుః (ఓం అమృత్యవే నమః)

అమృత్యుః = మరణముగాని, మరణ కారణముగాని లేనివాడు.

199. సర్వదృక్ (ఓం సర్వదృశే నమః)

సర్వదృక్ = తన సహజ జ్ఞానముచే ప్రాణులు చేసినది, చేయునది అంతయు చూచుచుండువాడు.

200. సింహః (ఓం సింహాయ నమః)

సింహః = సింహము. పాపములను నశింపజేయువాడు.

201. సంధాతా (ఓం సన్ధాత్రే నమః)

సంధాతా = జీవులను కర్మఫలములతో జోడించువాడు.

202. సంధిమాన్ (ఓం సన్ధిమతే నమః)

సంధిమాన్ = భక్తులతో సదాకూడియుండువాడు.

203. స్థిరః (ఓం స్థిరాయ నమః)

స్థిరః = సదా ఏకరూపము గలవాడు.

అజో-దుర్మర్షణ-శ్శాస్తా-విశ్రుతాత్మా-సురారిహా॥(198-208)

- బ్రహ్మరూపము - ధిక్కరింపనలవికానివాడు - శాసించువాడు - ప్రఖ్యాతి కలవాడు - దైత్య సంహారకుడు -

204. అజః (ఓం అజాయ నమః)(చూడుము 95)

అజః = పుట్టుకలేనివాడు.

205. దుర్మర్షణః (ఓం దుర్మర్షణాయ నమః)

దుర్మర్షణః = అసురులకు భరింపశక్యము గానివాడు.

206. శాస్తా (ఓం శాస్త్రే నమః)

శాస్తా = శృతి, స్మృతుల ద్వారా శాసించువాడు.

207. విశ్రుతాత్మా (ఓం విశ్రుతాత్మనే నమః)

విశ్రుతాత్మా = విశేషముగా శ్రవణము చేయబడినవాడు.

208. సురారిహా (ఓం సురారిఘ్నే నమః)

సురారిహా = దేవతల శత్రువులను నాశనము చేసినవాడు.

22.తా) మృత్యువులేనివాడు, ప్రాణుల కృతాకృతకర్మలను చూచే సర్వదృష్టికలవాడు. దుష్టులను హింసించు సింహము వంటివాడు. అన్ని విషయములను సంధానపరచి సమన్వయము జేయువాడు. స్థిరమైనవాడు. పుట్టుకలేకపోవుటచే జయించుటకు సాధ్యము కానివాడు. జగత్తును శాసించువాడు, జ్ఞానుల ఆత్మతానే అయినవాడు. మరియు దేవతల శత్రువులను సంహరించువాడు.

23.గురు - ర్గురుతమో - ధామ - సత్యః - స్సత్యపరాక్రమః।

- వెలుగునిచ్చువాడు - ఉత్తమ గురువు - ఎల్లరకు ఉనికి -

ఎల్లపుడుండువాడు - సత్యమైన పరాక్రమము కలవాడు -

209. గురుః (ఓం గురవే నమః)

గురుః = ఆత్మవిద్యను బోధించువాడు.

210. గురుత్తమః (ఓం గురుతమాయ నమః)

గురుత్తమః = గురువులకు గురువైనవాడు.

211. ధామః (ఓం ధామ్నే నమః)

ధామః = జీవులు చేరవలసిన పరమోత్కృష్ట స్థానము.

212. సత్యః (ఓం సత్యాయ నమః)(చూడుము 106)

సత్యః = సత్య స్వరూపుడు.

213. సత్యపరాక్రమః (ఓం సత్యపరాక్రమాయ నమః)

సత్యపరాక్రమః = సత్యనిరూపణలో అమోఘమైన పరాక్రమము కలవాడు.

నిమిషో-ఽ(అ)నిమిష-స్రగ్వీ-వాచస్పతిరుదారధీః॥(209-217)

- నిమీలిత నేత్రములు కలవాడు - తెరచిన నేత్రములు కలవాడు మాలలను ధరించినవాడు - మాటవైభవము కలవాడు, బుద్ధి గరిమ కలవాడు -

214. నిమిషః (ఓం నిమిషాయ నమః)

నిమిషః = నేత్రములు మూసుకొనినవాడు.

215. అనిమిషః (ఓం అనిమిషాయ నమః)

అనిమిషః = సదా మేలికొనియున్న వాడు.

216. స్రగ్వీ (ఓం స్రగ్విణే నమః)

స్రగ్వీ = వాడని పూలమాలను ధరించినవాడు.

217. వాచస్పతి రుదారధీః (ఓం వాచస్పతయే ఉదారధియే నమః)
(ఓం వాచస్పతిరుదారధియే నమః)

వాచస్పతి రుదారధీః = విద్యలకు పతియైనవాడు.

23.తా) సర్వవిద్యలను ఉపదేశించువాడు. మరియు గురువులలోకెల్ల ఉత్తముడు. జ్యోతిః స్వరూపుడు. సత్యముగా వెలుగువాడు. అట్టి సత్యముచే లోకములన్నియు ఆక్రమించువాడు. రెప్పపాటు కలవాడు. మరియు అట్టి రెప్పపాటు తానే అయి అన్నీ చూచువాడు. వైజయంతీ మాలను ధరించినవాడు. వాక్కునకు అధిపతి. తనంతట తాను వెలుగునట్టి బుద్ధిగా పనిచేయువాడు.

24.అగ్రణీ-ర్గ్రామణీః-శ్రీమాన్-న్యాయో-నేతా-సమీరణః।

- ముందు నడచువాడు - ఇంద్రియ సంచాలకుడు - ఐశ్వర్యవంతుడు - న్యాయరూపము - దారిజూపువాడు - ప్రాణస్వరూపుడు -

218. అగ్రణీః (ఓం అగ్రణ్యే నమః)

అగ్రణీః = భక్తులకు దారిచూపువాడు.

219. గ్రామణీః (ఓం గ్రామణ్యే నమః)

గ్రామణీః = సకల భూతములకు నాయకుడు.

220. శ్రీమాన్ (ఓం శ్రీమతే నమః)(చూడుము 22,178)

శ్రీమాన్ = ఉత్కృష్ణమైన కాంతి గలవాడు.

221. న్యాయః (ఓం న్యాయాయ నమః)

న్యాయః = సత్యజ్ఞానమును పొందుటకు అవసరమైన తర్కము, యుక్తి తానే అయినవాడు.

222. నేతా (ఓం నేత్రే నమః)

నేతా = జగత్తు యనెడి యంత్రమును నడుపువాడు.

223. సమీరణః (ఓం సమీరణాయ నమః)

సమీరణః = ప్రాణవాయు రూపములో ప్రాణులకు చేష్టలు కలిగించువాడు.

సహస్రమూర్ధా-విశ్వాత్మా-సహస్రాక్షః-సహస్రపాత్॥(218-227)

- వేలకొలది శిరములు కలిగియున్నవాడు - జగత్తుకు పరమాత్మ - వేలకొలది కన్నులు కలిగియున్నవాడు - వేలకొలది పాదములు కలియున్నవాడు -

224. సహస్రమూర్ధా (ఓం సహస్రమూర్ధ్నే నమః)

సహస్రమూర్ధా = సహస్ర శిరస్సులు గలవాడు.

225. విశ్వాత్మా (ఓం విశ్వాత్మనే నమః)

విశ్వాత్మా = విశ్వమునకు ఆత్మయైనవాడు.

226. సహస్రాక్షః (ఓం సహస్రాక్షాయ నమః)

సహస్రాక్షః = సహస్ర నేత్రములు కలవాడు.

227. సహస్రపాత్ (ఓం సహస్రపదే నమః)

సహస్రపాత్ = సహస్ర పాదములు కలవాడు.

24.తా) పరమాత్ముడు. మొదటగా నుండువాడు. జీవులను నడుపువాడు. సంపదలకు అధిపతి. న్యాయస్వరూపుడు. నాయకులను నడుపువాడు. శ్వాసరూపంతో ప్రశాంతముగా వీచువాడు. వేయి శిరస్సులు కలవాడు. విశ్వమే తన ఆత్మ అయిన వాడు. వేయి కన్నులు గలవాడు. వేయి పాదములు కలవాడు.

25. ఆవర్తనో - నివృత్తాత్మా - సంవృత - స్సంప్రమర్ధనః।

- త్రిప్పువాడు - కప్పబడియున్నవాడు (కనిపించనివాడు) - సుందరమగు వస్త్రములు ధరించినవాడు - రజస్తమోగుణాత్ములను నూరి పొడి చేయువాడు -

228. ఆవర్తనః (ఓం ఆవర్తనాయ నమః)

ఆవర్తనః = జగత్ చక్రమును లేదా సంసార చక్రమును సదా త్రిప్పుచుండువాడు.

229. నివృత్తాత్మా (ఓం నివృత్తాత్మనే నమః)

నివృత్తాత్మా = ప్రపంచముతో ఎట్టి సంబంధము లేనివాడు.

230. సంవృతః (ఓం సంవృతాయ నమః)

సంవృతః = అవిద్యారూపమైన మాయచే కప్పబడినవాడు.

231. సంప్రమర్దనః (ఓం సంప్రమర్ధనాయ నమః)

సంప్రమర్దనః = తమోగుణ ప్రధానులైన అజ్ఞానులను పీడించువాడు.

అహస్సంవర్తకో- వహ్నిః- అనిలో- ధరణీధరః॥(228-235)

- పగలును ప్రళయాగ్నిగా మార్చువాడు - అగ్ని స్వరూపుడు -
వాయు స్వరూపుడు - రాజ కులస్థుడు -

232. అహస్సంవర్తకః (ఓం అహస్సంవర్తకాయ నమః)

అహస్సంవర్తకః = రోజులను చక్కగా నడిపెడి ఆదిత్యరూపుడు.

233. వహ్నిః (ఓం వహ్నయే నమః)

వహ్నిః = యజ్ఞమునందు హోమకుండములలో హవిస్సును మోసెడి అగ్ని.

234. అనిలః (ఓం అనిలాయ నమః)

అనిలః = ప్రకృతిలో వాయు రూపమునను, ప్రాణులలో ప్రాణ రూపమునను ఉండువాడు.

235. ధరణీధరః (ఓం ధరణీధరాయ నమః)

ధరణీధరః = భూభారమును భరించువాడు.

25.తా) సంసార చక్రాన్ని త్రిప్పుతుండే అలవాటు ఉన్నవాడు. అనాసక్తుడు. సృష్టిగా చుట్టబడి వున్నవాడు. కాళరుద్ర తదితర విభూతతలో రాక్షస శక్తులను దహించువాడు. సూర్యుని రూపంలో దినములను గొప్పగా ప్రవర్తింప చేయువాడు. హోమ హవిస్సును దేవతల నిమిత్తం వహించువాడు. వాయువు గాను ఆదిశేషుని రూపముతోను, భూగోళమును ధరించువాడు.

26.సుప్రసాదః-ప్రసన్నాత్మా-విశ్వదృ-గ్విశ్వభు-గ్విభుః।(236-246)

- శాంతి విగ్రహుడు - శాంతి స్వభావుడు - విశ్వాధారుడు -
విశ్వపాలకుడు - శక్తి సంపన్నుడు -

236. సుప్రసాదః (ఓం సుప్రసాదాయ నమః)

సుప్రసాదః = చక్కని అనుగ్రహము కలవాడు.

237. ప్రసన్నాత్మా (ఓం ప్రసన్నాత్మనే నమః)

ప్రసన్నాత్మా = రాగద్వేషాదులతో కలుషితముగాని పరిశుద్ధ అంతఃకరణ కలవాడు.

238. విశ్వదృక్ (ఓం విశ్వధృషే నమః)(విశ్వసృజే)

విశ్వదృక్ = విశ్వమునంతటిని ధరించినవాడు.

239. విశ్వభుక్ (ఓం విశ్వభుజే నమః)

విశ్వభుక్ = విశ్వమును భక్షించువాడు.

240. విభుః (ఓం విభవే నమః)

విభుః = బ్రహ్మ మొదలు సకల రూపములలో గోచరించువాడు.

సత్కర్తా-సత్కృత-స్సాధుః-జహ్ను-ర్నారాయణో-నరః॥

- సత్కార్యము నెరపువాడు - పూజింపబడువాడు - అపకారబుద్ధి ఎరుగనివాడు - జహ్ను మహర్షి రూపము - నీటియందుండువాడు (జలధిశాయి) - అర్జునుని రూపము కలవాడు -

241. సత్కర్తా (ఓం సత్కర్త్రే నమః)

సత్కర్తా = సజ్జనులను సత్కరించువాడు.

242. సత్కృతః (ఓం సత్కృతాయ నమః)

సత్కృతః = పూజ్యులచే పూజింపబడువాడు.

243. సాధుః (ఓం సాధవే నమః)

సాధుః = ధర్మప్రవర్తన గలవాడు.

244. జుహ్నుః (ఓం జాహ్నవే నమః)

జుహ్నుః = భక్తులను పరమపదమునకు నడిపించువాడు.

245. నారాయణః (ఓం నారాయణాయ నమః)

నారాయణః = నరులకు ఆశ్రయమైనవాడు.

246. నరః (ఓం నరాయ నమః)

నరః = జీవులను కర్మానుసారము ఉత్తమగతికి నడుపువాడు.

26.తా) అనుగ్రహము కలవాడు. వరము లిచ్చువాడు. విశ్వాన్ని నేర్పుతో ధరించువాడు. ప్రపంచమును అనుభవించువాడు. వివిధ రూపాలతో ఉండువాడు. మంచిని చేయుట ద్వారా గౌరవింప బడువాడు. సౌజన్యము కలవాడు. తన మహాత్మ్యం తెలియనివారిని వదిలేవాడు. జీవుల మార్గము (లక్ష్యము) అయినవాడు. భక్తులను తన పరమ పదమునకు కొనిపోవువాడు (నరుడను మహర్షి)

27.అసంఖ్యేయో-ఽ(అ)ప్రమేయాత్మా-విశిష్టః-శ్శిష్టకృ-చ్ఛుచిః

- బుద్ధికందని వాడు - కొలతలకు లొంగని ఆత్మయైనవాడు -
పరమాతిశయుడు - శాసించువాడు - పరిశుద్ధుడు -

247. అసంఖ్యేయః (ఓం అసంఖ్యేయాయ నమః)

అసంఖ్యేయః = అనంతమైన నామరూపాదులు కలవాడు.

248. అప్రమేయాత్మా (ఓం అప్రమేయాత్మనే నమః)

అప్రమేయాత్మా = అప్రమేయమైన స్వరూపము కలవాడు.

249. విశిష్టః (ఓం విశిష్టాయ నమః)

విశిష్టః = శ్రేష్ఠతముడు, మిక్కిలి గొప్పవాడు.

250. శిష్టకృత్ (ఓం శిష్టకృతే నమః)

శిష్టకృత్ = శాసనము చేయువాడు.

251. శుచిః (ఓం శుచయే నమః)(చూడుము 155)

శుచిః = నిర్మలుడై, నిరంజనుడైనవాడు.

సిద్ధార్థః- సిద్ధసంకల్పః- సిద్ధిద- స్సిద్ధిసాధనః॥ (247-255)

- నెరవేర్చబడిన కోరికలు కలవాడు - మనో నిశ్చయము కలిగియున్నవాడు -
కోరికలను తీర్చువాడు - నెరవేర్చు ఉపకరణము -

252. సిద్ధార్థః (ఓం సిద్ధార్థాయ నమః)
సిద్ధార్థః = పొందదగినదంతయు పొందినవాడు.
253. సిద్ధసంకల్పః (ఓం సిద్ధసంకల్పాయ నమః)
సిద్ధసంకల్పః = నెఱవేరిన సంకల్పములు కలవాడు.
254. సిద్ధిదః (ఓం సిద్ధిదాయ నమః)
సిద్ధిదః = జీవుల కర్మానుసారముగా ఫలముల నందించువాడు.
255. సిద్ధిసాధనః (ఓం సిద్ధిసాధనాయ నమః)
సిద్ధిసాధనః = కార్యసిద్ధి కనుకూలించు సాధన సంపత్తి తానే అయినవాడు.

27.తా) లెక్కించడానికి అందనివాడు, కొలతలకందని ఆత్మస్వరూపుడు. ప్రత్యేకత గలవాడు. వేదరూప శాసనము చేయువాడు. ఏమియూ అంటనివాడు. ప్రయోజనము సిద్ధించినవాడగుటచే సంకల్పములు నెరవేరినవాడు. మరియు సిద్ధికి కారణమైనవాడు. ఆ విధంగా సిద్ధించు మార్గము కూడా తనే అయి ఉన్నవాడు.

28. వృషాహీ- వృషభో- విష్ణుః- వృషపర్వా- వృషోదరః।

- ధర్మము నడుపువాడు - ధర్మ స్వరూపుడు - వెన్నుడు - ధర్మపదములను ఏర్పరచినవాడు ధర్మమును కుక్షిలో యుంచినవాడు -

256. వృషాహీ (ఓం వృషాహిణే నమః)
వృషాహీ = అనేక వృషాహములు (ధర్మ దినములు) ద్వారా సేవింపబడువాడు.
257. వృషభః (ఓం వృషభాయ నమః)
వృషభః = భక్తుల అభీష్టములను నెరవేర్చువాడు.
258. విష్ణుః (ఓం విష్ణవే నమః)(చూడుము 2)
విష్ణుః = సర్వత్రా వ్యాపించి ఉన్నవాడు.
259. వృషపర్వాః (ఓం వృషపర్వణే నమః)
వృషపర్వాః = ధర్మమునకు భక్తుల ధర్మ సోపానములను నిర్మించినవాడు.
260. వృషోదరః (ఓం వృషోదరాయ నమః)
వృషోదరః = ధర్మమును ఉదరమున ధరించువాడు. (ప్రజలను వర్షించునదిగాయున్న ఉదరము గలవాడు)

వర్ధనో- వర్ధమానశ్చ- వివిక్త- శ్రుతిసాగరః॥(256-264)

- శ్రేయస్సును అభివృద్ధిసేయువాడు - ఎదుగుతున్న జగత్స్వరూపము -
ఒంటరివాడు - వేదములనబడు సముద్రమునందుండువాడు -

261. వర్ధనః (ఓం వర్ధనాయ నమః)
వర్ధనః = ఆశ్రితులైనవారి శ్రేయములను వృద్ధినొందించువాడు.

262. వర్ధమానః, చ (ఓం వర్ధమానాయ నమః)
వర్ధమానః = ప్రపంచరూపమున వృద్ధినొందువాడు.

263. వివిక్తః (ఓం వివిక్తాయ నమః)
వివిక్తః = మాయాస్వరూపమగువాడు.

264. శృతిసాగరః (ఓం శ్రుతిసాగరాయ నమః)
శృతిసాగరః = శృతులకు నిధియైనవాడు.

28.తా) గొప్ప సర్పము లేక వృషభాసురుని సంహరించినవాడు (వీర్యవంతమైన ఎద్దు). భక్తుల కోర్కెలను వర్షించువాడు. అంతటా వ్యాపించువాడు. భూమిని ఫలవంతము చేయు నైసర్గిక బీజము కలవాడు. ఎద్దువంటి ఉదరము కలవాడు.

29.సుభుజో- దుర్ధరో- వాగ్మి- మహేన్ద్రో- వసుదో- వసుః

- ఆర్తత్రాణములైన భుజములు కల్గియున్నవాడు - ధరింపనలవికానివాడు -
మాటకారి - ఇంద్రునకు ఇంద్రుడు - ధనముల నిచ్చువాడు - ధన స్వరూపుడు -

265. సుభుజః (ఓం సుభుజాయ నమః)
సుభుజః = జగద్రక్షణము గావించు సుందరమైన భుజములు గలవాడు.

266. దుర్ధరః (ఓం దుర్ధరాయ నమః)
దుర్ధరః = లోకములను ధరించి తనను ఒరులు ధరించేందుకు వీలుపడని భూమాతను ధరించినవాడు.

267. వాగ్మి (ఓం వాగ్మినే నమః)
వాగ్మి = వేదజ్ఞానమును వెలువరించినవాడు.

268. మహేంద్రః (ఓం మహేంద్రాయ నమః)

మహేంద్రః = దేవేంద్రునకు కూడా ప్రభువైనవాడు.

269. వసుదః (ఓం వసుదాయ నమః)

వసుదః = భక్తుల అవసరములను సకాలములో సమకూర్చువాడు.

270. వసుః (ఓం వసవే నమః)(చూడుము 104)

వసుః = తాను ఇచ్చు ధనము కూడా తానే అయినవాడు.

నైకరూపో- బృహద్రూపః- శిపివిష్టః- ప్రకాశనః॥(265-274)

- అనేక రూపములు కలవాడు - బ్రహ్మాండాకారుడు -
కిరణములు కలిగినవాడు - ప్రకాశింప చేయువాడు -

271. నైకరూపః (ఓం నైకరూపాయ నమః)

నైకరూపః = ఒక రూపము లేనివాడై, అనేక రూపములు గలవాడు.

272. బృహద్రూపః (ఓం బృహద్రూపాయ నమః)

బృహద్రూపః = బ్రహ్మాండ స్వరూపము గలవాడు.

273. శిపివిష్టః (ఓం శిపివిష్టాయ నమః)

శిపివిష్టః = సూర్యునియందలి కిరణప్రతాపము తానైనవాడు.

274. ప్రకాశనః (ఓం ప్రకాశనాయ నమః)

ప్రకాశనః = సర్వమును ప్రకాశింప చేయువాడు.

29.తా) అపారమైన భుజశక్తి గలవాడు. జయించుటకు సాధ్యము కానివాడు. వేదరూప వాక్కు కలవాడు. ఇంద్రులకు ఇంద్రుడు. సంపదలిచ్చువాడు. సంపదలన్నీ తానే అయినవాడు. అనేక రూపములు కలవాడు. అన్ని రూపములకన్నా గొప్పరూపము దాల్చువాడు. కిరణముల యందు లేక లోకములయందు యుండువాడు. సమస్తమూ వెలిగించువాడు.

30.ఓజస్తేజోద్యుతిధరః- ప్రకాశాత్మా- ప్రతాపనః।(275-282)

- దైహిక, మానసిక, బౌద్ధిక ప్రకాశము కలవాడు - ప్రకాశ స్వరూపుడు -
బాగుగ తపింప చేయువాడు -

275. ఓజస్తేజోద్యుతిధరః (ఓం ఓజస్తేజోద్యుతిధరాయ నమః)

ఓజస్తేజోద్యుతిధరః = ఓజస్సు, తేజస్సు, ద్యుతి కలవాడు.

276. ప్రకాశాత్మా (ఓం ప్రకాశాత్మనే నమః)

ప్రకాశాత్మా = తేజోమయ స్వరూపుడు.

277. ప్రతాపనః (ఓం ప్రతాపనాయ నమః)

ప్రతాపనః = సూర్యాగ్నుల రూపమున భూమిని తపింపచేయువాడు.

బుద్ధః-స్స్పష్టాక్షరో-మన్త్రః-చన్ద్రాంశు-ర్భాస్కరద్యుతిః॥

- జ్ఞాని - స్పష్టముగా మాటలాడువాడు - మంత్రములద్వారా వెలసియున్నవాడు -

అమృతమే ఐనవాడు - సూర్యతేజత్స్వరూపుడు -

278. బుద్ధః (ఓం బుద్ధాయ నమః)

బుద్ధః = ధర్మ, జ్ఞాన, వైరాగ్యములకు నిలయమైనవాడు.

279. స్పష్టాక్షరః (ఓం స్పష్టాక్షరాయ నమః)

స్పష్టాక్షరః = ఓం అనెడి దివ్యాక్షరముద్వారా సూచించబడినవాడు.

280. మంత్రః (ఓం మంత్రాయ నమః)

మంత్రః = వేదమంత్రముల ద్వారా తెలియదగినవాడు.

281. చంద్రాంశుః (ఓం చంద్రాంశవే నమః)

చంద్రాంశుః = చంద్రకిరణముల వంటివాడు.

282. భాస్కరద్యుతిః (ఓం భాస్కరద్యుతయే నమః)

భాస్కరద్యుతిః = సూర్యతేజమువంటివాడు.

30.తా) ప్రాణమును, శౌర్యాన్ని, ప్రకాశాన్ని ధరించినవాడు. ప్రకాశ స్వరూప ఆత్మ కలవాడు. తపింపచేయువాడు. సమృద్ధిగా నుండువాడు. స్పష్టాక్షరమైన ఓంకారమే తన నామముగా ఉన్నవాడు. వేదముల వలన తెలియబడు మంత్రస్వరూపుడు. చంద్రుని వెన్నెల. సూర్యుని వెలుగు తానే అయినవాడు.

31.అమృతాంశూద్భవో- భానుః- శశిబిన్దు- స్సురేశ్వరః।

- చంద్రోత్పత్తికి కారణభూతుడు - స్వయంప్రకాశ స్వరూపము -

కుందేలు బిందువుగా గల యిందు రూపుడు -దేవతలకు ఆరాధ్యదైవము -

283. అమృతాంశూద్భవః (ఓం అమృతాంశూద్భవాయ నమః)

అమృతాంశూద్భవః = చంద్రుని ఆవిర్భావమునకు కారణమైనవాడు.

284. భానుః (ఓం భానవే నమః)

భానుః = స్వప్రకాశ స్వరూపుడు.

285. శశిబిందుః (ఓం శశిబిందవే నమః)

శశిబిందుః = చంద్రునివలె ప్రజలను పోషించువాడు.

286. సురేశ్వరః (ఓం సురేశ్వరాయ నమః)

సురేశ్వరః = దేవతలకు ప్రభువైనవాడు.

ఔషధం - జగతస్సేతుః - సత్యధర్మపరాక్రమః॥(283-289)

- మందుగా వాడబడునది - సంసార సాగరానికి వంతెన వంటివాడు -
సత్యము, ధర్మము ఊతగా పరాక్రమము చూపువాడు -

287. ఔషధం (ఓం ఔషధాయ నమః)

ఔషధం = భవరోగహరమగు దివ్యౌషధము తానైనవాడు.

288. జగతస్సేతుః (ఓం జగతస్సేతవే నమః)

జగతస్సేతుః = ప్రపంచమునకు పరమాత్మకు మధ్య వంతెన వంటివాడు.

289. సత్యధర్మ పరాక్రమః (ఓం సత్యధర్మపరాక్రమాయ నమః)

సత్యధర్మ పరాక్రమః = సత్యజ్ఞానాది ధర్మములు, పరాక్రమము కలవాడు.

31.తా) చంద్రుని అమృత కిరణముల నుండి పుట్టినవాడు, సూర్యునివలె ప్రకాశించు కిరణములు కలవాడు. చంద్రునియందు బిందువుగా ఉండువాడు. దేవతలకు అధిపతి. స్వస్థత చేకూర్చువాడు. ఈ జగత్తంతా సంసార సాగరాన్ని దాటటానికి వంతెన వంటివాడు. సత్యముచేత, ధర్మముచేత, లోకములన్ని ఆక్రమించు పరాక్రమము కలవాడు.

32.భూతభవ్యభవన్నాథః-పవనః-పావనో-ఽ(అ)నలః॥(290-299)

- త్రికాలములలోని జీవకోటికి దిక్కు - వీచేవాడు -
వీవనతో తడి నార్పువాడు - అగ్నిరూపుడు -

290. భూతభవ్య భవన్నాదః (ఓం భూతభవ్యభవన్నాదాయ నమః)

భూతభవ్య భవన్నాదః = జీవులచే మూడుకాలములందు ప్రార్థించబడువాడు.

291. పవనః (ఓం పవనాయ నమః)

పవనః = సకలమును పవిత్ర మొనర్చువాడు.

292. పావనః (ఓం పావనాయ నమః)

పావనః = వాయువునందు చలనశక్తి కల్గించువాడు.

293. అనలః (ఓం అనలాయ నమః)

అనలః = ప్రాణధారణకు అవసరమైన అగ్ని స్వరూపుడు.

కామహా–కామకృ–త్కాన్తః–కామః–కామప్రదః–ప్రభుః॥

– కామములను ద్రుంచువాడు – కామములను పెంచువాడు – సుందరాకారుడు – మన్మథుడు – కోరికల నొసంగువాడు – ఏలిక –

294. కామహా (ఓం కామఘ్నే నమః)

కామహా = కామములను అంతము చేయువాడు.

295. కామకృత్ (ఓం కామకృతే నమః)

కామకృత్ = సాత్వికవాంఛలను నెరవేర్చువాడు.

296. కాంతః (ఓం కాంతాయ నమః)

కాంతః = అద్భుత రూపవంతుడై, సర్వులచే ఆకర్షింపబడువాడు.

297. కామః (ఓం కామాయ నమః)

కామః = చతుర్విధ పురుషార్థములను అభిలషించువారిచే కోరబడువాడు.

298. కామప్రదః (ఓం కామప్రదాయ నమః)

కామప్రదః = భక్తుల కోర్కెలను తీర్చువాడు.

299. ప్రభుః (ఓం ప్రభవే నమః)

ప్రభుః = సర్వోత్కృష్టమైనవాడు.

32.తా) పరమాత్మ భూత, భవిష్యత్, వర్తమానము అను మూడు కాలములకు అధిపతిగా, పరిశుభ్రము చేయు వాయువుగా, వాయువు వీచు విధంగా ప్రేరేపించువానిగా, ఈతనికి సరిపోవునది

ఏదియూ లేదు (అగ్నిగా) పరహింసకుల కామ ఫలములను నశింపజేయువానిగా, కోరికలను కలిగించువానిగా, సౌందర్యవంతునిగా, మన్మథునిగా, భక్తులకామిత ఫలాలను అందించువానిగా మిక్కిలి గొప్ప ధనంతో యుండువానిగా గ్రహించి ధ్యానించాలి.

33.యుగాదికృ - ద్యుగావర్తో - నైకమాయో - మహాశనః

- కాలానికి మొదలైనవాడు - యుగములను త్రిప్పుచుండువాడు -
అనేకమైన మాయా రూపములను దాల్చినవాడు - సర్వ భక్షకుడు -

300. యుగాదికృత్ (ఓం యుగాదికృతే నమః)

యుగాదికృత్ = కృతాది యుగములను ప్రారంభించినవాడు.

301. యుగావర్తః (ఓం యుగావర్తాయ నమః)

యుగావర్తః = యుగములను త్రిప్పువాడు.

302. నైకమాయః (ఓం నైకమాయాయ నమః)

నైకమాయః = తన మాయాశక్తిచే అనేక రూపములను ధరించి, ప్రదర్శించువాడు.

303. మహాశనః (ఓం మహాశనాయ నమః)

మహాశనః = సర్వమును కబళించువాడు.

అదృశ్యో- వ్యక్తరూపశ్చ- సహస్రజి- దనన్తజిత్॥ (300-307)

- కనిపించనివాడు - రూపములతో కనిపించువాడు -
వేలాదివైరులను జయించినవాడు - సదా జయించువాడు -

304. అదృశ్యః (ఓం అదృశ్యాయ నమః)

అదృశ్యః = దృశ్యము కానివాడు.

305. వ్యక్తరూపః (ఓం వ్యక్తరూపాయ నమః)

వ్యక్తరూపః = భక్తుల హృదయములలో వ్యక్తరూపుడై భాసిల్లువాడు.

306. సహస్రజిత్ (ఓం సహస్రజితే నమః)

సహస్రజిత్ = వేలకొలది రాక్షసులను సంగ్రామమున జయించువాడు.

307. అనంతజిత్ (ఓం అనంతజితే నమః)

అనంతజిత్ = అనూహ్యమైన శక్తి సామర్థ్యములు కలవాడై, రణరంగమున ఎదిరించువారిని జయించు శక్తి కలవాడు.

33.తా) యుగముల ప్రారంభకుడు, యుగ ధర్మములను కాలచక్రముగా నిర్మించువాడు. మాయలకు అధ్యక్షుడైనవాడు. కల్పాంతములో సర్వస్వాన్ని మ్రింగువాడు. ఇంద్రియముకు అగుపించని రూపము గలవాడు. యోగులకు వ్యక్తమగు రూపము గలవాడు. యుద్ధంలో వేయి విధాలుగా జయించువాడు. ఊహకందని విధాలుగా జయించువాడు.

34.ఇష్టో–ఉ(అ)విశిష్ట–శ్శిష్టేష్టః–శిఖణ్డీ–నహుషో–వృషః।

– అందరకును ప్రియమైనవాడు – శాసింపబడనివాడు – మంచివారికి ఆప్తుడు – నెమలి పింఛమువాడు – నహుష చక్రవర్తి –వృషభమూర్తి –

308. ఇష్టః (ఓం ఇష్టాయ నమః)

ఇష్టః = ప్రియమైనవాడు.

309. అవిశిష్ఠః (ఓం అవిశిష్టాయ నమః)(చూడుము 249)

అవిశిష్ఠః = సర్వాంతర్యామియైనవాడు.

310. శిష్టేష్టః (ఓం శిష్టేష్టాయ నమః)

శిష్టేష్టః = బుధజనులైన సాధుమహాత్ములకు ఇష్టుడైనవాడు.

311. శిఖండీ (ఓం శిఖండినే నమః)

శిఖండీ = శిరమున నెమలిపించమును ధరించినవాడు.

312. నహుషః (ఓం నహుషాయ నమః)

నహుషః = తన మాయచేత జీవులను సంసారమునందు బంధించువాడు.

313. వృషః (ఓం వృషాయ నమః)

వృషః = ధర్మస్వరూపుడైనవాడు.

క్రోధహా– క్రోధకృత్కర్తా– విశ్వబాహు– ర్మహీధరః॥(308–317)

– ద్వేషమును నశింపచేయువాడు – ద్వేషులను నిర్మూలించువాడు – విశ్వమంతా బాహువులు కలిగియున్నవాడు – కొండరూపమైనవాడు –

314. క్రోధహా (ఓం క్రోధఘ్నే నమః)

క్రోధహా = సాధకులలోని క్రోధమును నశింపచేయువాడు.

315. క్రోధ కృత్కర్తా (ఓం క్రోధకృత్కర్త్రే నమః)

క్రోధ కృత్కర్తా = క్రోధాత్ములగువారిని నిర్మూలించువాడు.

316. విశ్వబాహుః (ఓం విశ్వబాహవే నమః)

విశ్వబాహుః = బాహువులు విశ్వమంతటా కలవాడు.

317. మహీధరః (ఓం మహీధరాయ నమః)

మహీధరః = భూమిని ధరించినవాడు.

34.తా) అందరికీ ప్రీతిపాత్రుడు. ఏ భేదము లేక అంతటా నుండువాడు. విశిష్టులకు ఇష్టమైనవాడు. నెమలి పింఛము అలంకారముగా ధరించినవాడు. ప్రాణులను తన మాయచే బంధించువాడు. కామ ఫలాలను వర్షించువాడు (ధర్మస్వరూపుడు). క్రోధమును సంహరించి సృష్టించువాడు. నిర్వహించువాడు. సమస్త ప్రాణములకు తన హస్తములే ఆలంబనముగా గలవాడు. పూజను స్వీకరించువాడు లేదా భూమిని ధరించువాడు.

35.అచ్యుతః - ప్రథితః - ప్రాణః - ప్రాణదో - వాసవానుజః

- వికారహీనుడు - విశ్వాసములమలపరచినవాడు - పంచప్రాణరూపుడు - పంచప్రాణముల ననుగ్రహించువాడు - ఇంద్రుని తమ్ముడు (వామనావతారము) -

318. అచ్యుతః (ఓం అచ్యుతాయ నమః)(చూడుము 100)

అచ్యుతః = ఎట్టి వికారములకు లోనుగానివాడు. (ఎటువంటి మార్పు పొందనివాడు.)

319. ప్రథితః (ఓం ప్రథితాయ నమః)

ప్రథితః = ప్రఖ్యాతి నొందినవాడు.

320. ప్రాణః (ఓం ప్రాణయ నమః)(చూడుము 66)

ప్రాణః = అంతటా చైతన్య స్వరూపమై నిండి, ప్రాణులను కదిలించు ప్రాణస్వరూపుడు.

321. ప్రాణదః (ఓం ప్రాణదాయ నమః)(చూడుము 65)

ప్రాణదః = ప్రాణ బలము ననుగ్రహించువాడు.

322. వాసవానుజః (ఓం వాసవానుజాయ నమః)

వాసవానుజః = ఇంద్రునకు తమ్ముడు.

అపాంనిధి - రధిష్ఠాన - మప్రమత్తః - ప్రతిష్ఠితః॥(318-326)

- సముద్రస్వరూపుడు - జగత్తు అధిష్ఠానముగా కలవాడు -
జాగ్రత్త కలవాడు - తనలో తానే నెలకొన్నవాడు -

323. అపాంనిధిః (ఓం అపాంనిధయే నమః)

అపాంనిధిః = సాగరమువలె అనంతుడైనవాడు.

324. అధిష్టానం (ఓం అధిష్ఠానాయ నమః)

అధిష్టానం = సర్వమునకు ఆధారమైనవాడు.

325. అప్రమత్తః (ఓం అప్రమత్తాయ నమః)

అప్రమత్తః = ఏమరుపాటు లేనివాడు.

326. ప్రతిష్ఠితః (ఓం ప్రతిష్ఠితాయ నమః)

ప్రతిష్ఠితః = తన మహిమయందే నిలిచియుండువాడు.

35.తా) జారిపడుట లేనివాడు. పేరుపొందినవాడు. ప్రజలను జీవింపజేయు ప్రాణ (హిరణ్యగర్భ) తత్త్వుడు. ప్రాణశక్తి నిచ్చువాడు. ఇంద్రునకు తమ్ముడు (వామనుడు). నీటికి నివాసమైనవాడు. ఆశ్రయమిచ్చువాడు. అజాగ్రత్త లేనివాడు. నిశ్చలముగా నిలచియున్నవాడు.

36. స్కందః- స్కందధరో- ధుర్యో- వరదో-వాయువాహనః

- భక్తుల దిశగా ప్రవహించువాడు - జాలిధోరణి కలవాడు - సృష్టి స్థితి లయకార్య భారము మోయువాడు - వరములను ఇచ్చువాడు- సప్తవాయువులకు నాథుడు -

327. స్కందః (ఓం స్కందాయ నమః)

స్కందః = అమృత రూపమున స్రవించువాడు.

328. స్కందధరః (ఓం స్కందధరాయ నమః)

స్కందధరః = ధర్మమార్గమున నిలుపువాడు.

329. ధుర్యః (ఓం ధుర్యాయ నమః)

ధుర్యః = సర్వ జీవుల ఉత్పత్తి మొదలగు భారములను మొయువాడు.

330. వరదః (ఓం వరదాయ నమః)

వరదః = వరముల నొసగువాడు.

331. వాయువాహనః (ఓం వాయువాహనాయ నమః)

వాయువాహనః = సప్త వాయువులను బ్రహ్మాండమంతటను ప్రవర్తింప చేయువాడు.

వాసుదేవో- బృహద్భానుః- ఆదిదేవః- పురన్దరః॥(327-335)

- వసుదేవుని కుమారుడు - సూర్యులకు సూర్యుడై ప్రకాశించువాడు -
అగ్రదైవతము - ఇంద్రరూపుడు -

332. వాసుదేవః (ఓం వాసుదేవాయ నమః)

వాసుదేవః = అంతటను నిండియున్నవాడు.

333. బృహద్భానుః (ఓం బృహద్భానవే నమః)

బృహద్భానుః = ప్రకాశవంతమగు కిరణతేజముచే విశ్వమును ప్రకాశింపచేయువాడు.

334. ఆదిదేవః (ఓం ఆదిదేవాయ నమః)

ఆదిదేవః = సృష్టి కార్యమును ప్రారంభించినవాడు.

335. పురంధరః (ఓం పురందరాయ నమః)

పురంధరః = రాక్షసుల పురములను నశింపచేసినవాడు.

36.తా) అమృతరూపంలో ప్రవహించువాడు (దేవసేనను నడుపు సుబ్రహ్మణ్యస్వామి). ధర్మమార్గమున నిలుపువాడు. (సుబ్రహ్మణ్యస్వామి జన్మకు కారకులైన మాతృదేవతలుగా). నాయకుడు, వరములిచ్చువాడు. వాయువే తన వాహనమైనవాడు. వసుదేవునికి కుమారుడు. అందరిలో వారి ప్రవర్తనగా వసించు దేవుడు. గొప్ప ప్రకాశవంతుడు. రాక్షస పురములను నశింపజేయువాడు.

37.అశోక - స్తారణ - స్తారః - శూర - శ్శౌరి - ర్జనేశ్వరః

- శోకము కానివాడు - సంసారములకు తెప్పవంటివాడు - గొప్పతనము కలవాడు -
పరాక్రమవంతుడు - శూరసేనుని పరంపరలోనివాడు - మానవకోటికి ఈశ్వరుడు -

336. అశోకః (ఓం అశోకాయ నమః)

అశోకః = శోకము లేనివాడు.

337. తారణః (ఓం తారణాయ నమః)

తారణః = సంసార సాగరమును దాటించువాడు.

338. తారః (ఓం తారాయ నమః)

తారః = గర్భ, జన్మ, జరా, మృత్యురూపమైన భయమునుండి తరింప జేయువాడు.

339. శూరః (ఓం శూరాయ నమః)

శూరః = పరాక్రమము గలవాడు.

340. శౌరిః (ఓం శౌరయే నమః)

శౌరిః = బలవత్తరములైన ఇంద్రియ మనోబుద్ధులను అణిచినవాడు.

341. జనేశ్వరః (ఓం జనేశ్వరాయ నమః)

జనేశ్వరః = జనులకు ప్రభువు.

అనుకూల - శ్శతావర్తః - పద్మీ - పద్మనిభేక్షణః॥(336-345)

- అనుకూలముగా నుండువాడు - అనేకవిధములుగా అవతరించినవాడు -
తామర పుష్పధారి - తామరల వంటి స్వచ్ఛపు చూపులు కలిగినవాడు -

342. అనుకూలః (ఓం అనుకూలాయ నమః)

అనుకూలః = సర్వులకు అనుకూలుడైనవాడు.

343. శతావర్తః (ఓం శతావర్తాయ నమః)

శతావర్తః = ధర్మ రక్షణార్థము అనేక పర్యాయములు ఆవిర్భవించినవాడు.

344. పద్మీ (ఓం పద్మినే నమః)

పద్మీ = పద్మమును చేతియందు ధరించినవాడు.

345. పద్మనిభేక్షణః (ఓం పద్మనిభేక్షణాయ నమః)

పద్మనిభేక్షణః = పద్మమువంటి నేత్రములు కలవాడు.

37.తా) శోకము లేనివాడు. మాయను తరింపజేయువాడు. తారయై మార్గమును నిర్దేశించువాడు (సూర్యుడు). విక్రమ ప్రదర్శన సమర్థుడు. సూర్యునియందలి శూరత్వము. జనులకు అధిపతి. సర్వప్రాణులకు అనుకూలుడు. ధర్మరక్షణకై వందలకొలదీ అవతారముల నెత్తువాడు. నాభియందు పద్మము కలవాడు. పద్మములవంటి కన్నులు కలవాడు.

38. పద్మనాభో - ఽ(అ)రవిన్దాక్షః - పద్మగర్భ - శరీరభృత్।

- పద్మము వంటి కాంతిగలవాడు - శ్రేష్ట తామరల వంటి కండ్లు కలవాడు - హృదయారవిందమున నెలకొన్నవాడు - శరీరమును పొందినవాడు -

346. పద్మనాభః (ఓం పద్మనాభాయ నమః)(చూడుము 48,196)

పద్మనాభః = పద్మము నాభియందుండువాడు.

347. అరవిందాక్షః (ఓం అరవిందాక్షాయ నమః)

అరవిందాక్షః = కమలరేకులవంటి కన్నులు గలవాడు.

348. పద్మగర్భః (ఓం పద్మగర్భాయ నమః)

పద్మగర్భః = పద్మగర్భమున నివసించువాడు.

349. శరీరభృత్ (ఓం శరీరభృతే నమః)

శరీరభృత్ = ప్రాణుల శరీరములను పోషించువాడు.

మహర్ధి-ర్బుద్ధో-వృద్ధాత్మా-మహాక్షో-గరుడధ్వజః॥(346-354)

- మహాశక్తులు కలిగినవాడు - బుద్ధిస్వరూపుడు - సనాతనుడు - ఇతర నేత్రములను ప్రకాశింప చేయు నేత్రములు కలవాడు - గరుడ చిహ్నయుత పతాక ధ్వజము కలవాడు -

350. మహర్ధిః (ఓం మహర్ధయే నమః)

మహర్ధిః = మహావిభూతులు కలవాడు.

351. బుద్ధః (ఓం బుద్ధాయ నమః)(చూడుము 278)

బుద్ధః = ప్రపంచాకారముతో భాసించువాడు.

352. వృద్ధాత్మా (ఓం వృద్ధాత్మనే నమః)

వృద్ధాత్మా = సృష్టికి పూర్వమే ఉన్నవాడు.

353. మహాక్షః (ఓం మహాక్షాయ నమః)

మహాక్షః = గొప్ప నేత్రములు గలవాడు.

354. గరుడధ్వజః (ఓం గరుడధ్వజాయ నమః)

గరుడధ్వజః = తన పతాకమునందు గరుడ చిహ్నము కలవాడు.

38.తా) హృదయ పద్మపు నాభియందు వుండువాడు. పద్మదళములతో సమానమగు కన్నులు గలవాడు. హృదయమును పద్మ గర్భమున (నడుమ) ఉపాసింపబడువాడు. శరీరము నిర్వహించువాడు. మరియు శరీరము వృద్ధి పొందువాడు. ఆత్మ వృద్ధి పొందువాడు. వృద్ధి పొందిన ఆత్మ రూపమే తానైనవాడు. గొప్ప కన్నులు గలవాడు. గరుడ పతాకము ధరించినవాడు.

39.అతుల - శ్శరభో - భీమః - సమయజ్ఞో - హవిర్హరిః

- అసమానుడు - ఒంటె స్వరూపుడు - భయము కలుగజేయువాడు -
తగు సమయ మెరుగువాడు - హవిర్భాగము స్వీకరించువాడు -

355. అతులః (ఓం అతులాయ నమః)

అతులః = సాటిలేనివాడు

356. శరభః (ఓం శరభాయ నమః)

శరభః = శరీరములందు ప్రత్యగాత్మగా ప్రకాశించువాడు.

357. భీమః (ఓం భీమాయ నమః)

భీమః = భీకరమైన శక్తి సంపన్నుడు.

358. సమయజ్ఞః (ఓం సమయజ్ఞాయ నమః)

సమయజ్ఞః = సర్వులను సమభావముతో దర్శించుటయే తన పూజగా భావించువాడు.

359. హవిర్హరిః (ఓం హవిర్హరయే నమః)

హవిర్హరిః = యజ్ఞములలో హవిర్భాగమును గ్రహించువాడు.

సర్వలక్షణలక్షణ్యో - లక్ష్మీవాన్ - సమితింజయః॥(355-362)

- అన్ని లక్షణములతో చూడతగినవాడు - లక్ష్మీ సమేతుడు - సభలయందు విజయుడు -

360. సర్వలక్షణలక్షణ్యః (ఓం సర్వలక్షణలక్షణ్యాయ నమః)

సర్వలక్షణలక్షణ్యః = సర్వప్రమాణములచే సిద్ధించు జ్ఞానముచేత నిర్ణయింపబడినవాడు.

361. లక్ష్మీవాన్ (ఓం లక్ష్మీపతే నమః)

లక్ష్మీవాన్ = సదా లక్ష్మీదేవి తన వక్షస్థలమందు కలిగినవాడు.

362. సమితింజయః (ఓం సమితింజయాయ నమః)

సమితింజయః = యుద్ధమున జయించినవాడు.

39.తా) తనతో పోల్చదగినది లేనివాడు. వీరభద్రావతారుడు. శివునివలె భయము కలిగించువాడు. సంప్రదాయము తెలిసినవాడు. యజ్ఞములో సమర్పింపబడు సమిధలు తానే అయినవాడు. ధర్మము నిలబెట్టుటకు దిగివచ్చినవాడు. సృష్టి యందలి కళ్యాణ గుణములన్నీ కలిగియున్నవాడు. లక్ష్మీదేవికి భర్త. తోటివారిని తర్కములో మించువాడు.

40.విక్షరో- రోహితో- మార్గో- హేతు - ర్దామోదర - స్సహః

- తిరుగులేనివాడు - మత్స్యావతారుడు - తరించుమార్గము - నిమిత్త ఉపాదాన కారణభూతుడు - హారములు ఉదరమువరకు భాసించు చుండువాడు - సహనాస్పదుడు

363. విక్షరః (ఓం విక్షరాయ నమః)

విక్షరః = నాశములేనివాడు.

364. రోహితః (ఓం రోహితాయ నమః)

రోహితః = మత్స్యరూపమును ధరించినవాడు.

365. మార్గః (ఓం మార్గాయ నమః)

మార్గః = భక్తులు తరించుటకు మార్గము తాను అయినవాడు.

366. హేతుః (ఓం హేతవే నమః)

హేతుః = సృష్టికి కారణము అయినవాడు.

367. దామోదరః (ఓం దామోదరాయ నమః)

దామోదరః = దమాది సాధనలచేత ఉదారమైన బుద్ధిద్వారా పొందబడువాడు.

368. సహః (ఓం సహాయ నమః)

సహః = సహనశీలుడు.

మహీధరో- మహాభాగో- వేగవా- నమితాశనః॥(363-372)

- పశువుల కాపరి - గొప్ప భాగ్య స్వరూపుడు - అసమాన వేగము కలిగియున్నవాడు - ఎనలేని ఆకలి కలిగియున్నవాడు -

369. మహీధరః (ఓం మహీధరాయ నమః)(చూడుము 317)

మహీధరః = భూమిని ధరించినవాడు.

370. మహాభాగః (ఓం మహాభాగాయ నమః)

మహాభాగః = భాగ్యవంతుడు.

371. వేగవాన్ (ఓం వేగవతే నమః)

వేగవాన్ = అమితమైన వేగము కలవాడు.

372. అమితాశనః (ఓం అమితాశనాయ నమః)

అమితాశనః = అపరిమితమైన ఆకలి గలవాడు.

40.తా) పరమాత్మను నాశనము లేనివానిగా, ఎరుపు వర్ణము కలవానిగా, మోక్షము పొందువారికి మార్గమైన వానిగా, జగత్తునకు ఉపాదాన నిమిత్త కారణాలుగా, ఉదరముపై పూలమాల కలవానిగా, సహనశీలునిగా, సమస్త భూమండలము యొక్క భారవాహకునిగా, వేగవంతునిగా, అమిత ఆహారాన్ని గ్రహించేవానిగా గుర్తించాలి.

41.ఉద్భవః - క్షోభణో - దేవః - శ్రీగర్భః - పరమేశ్వరః।

- అన్నిటికి ఉత్పత్తి స్థానము - అసురులకు క్షోభకారకుడు -
వేలుపు - సర్వ విభూతులకు ఆటపట్టు - పరమాత్మ -

373. ఉద్భవః (ఓం ఉద్భవాయ నమః)

ఉద్భవః = ప్రపంచసృష్టికి ఉపాదానమైనవాడు.

374. క్షోభణః (ఓం క్షోభణాయ నమః)

క్షోభణః = సృష్టికాలమందు కల్లోలము కల్గించువాడు.

375. దేవః (ఓం దేవాయ నమః)

దేవః = క్రీడించువాడు.

376. శ్రీ గర్భః (ఓం శ్రీగర్భాయ నమః)

శ్రీ గర్భః = సకల ఐశ్వర్యములు తనయందే గలవాడు

377. పరమేశ్వరః (ఓం పరమేశ్వరాయ నమః)

పరమేశ్వరః = ఉత్కృష్టమైనవాడు.

కరణం-కారణం-కర్తా-వికర్తా-గహనో-గుహః॥(373-383)

- ఉపాధి స్వరూపుడు - నిమిత్తరూపుడు - సకల కర్మలు చేయువాడు -
కర్తృత్వములేనివాడు - ఎరుగశక్యము కానివాడు - రహస్యముగా దాగియున్నవాడు -

378. కరణమ్ (ఓం కరణాయ నమః)

కరణమ్ = జగదుత్పత్తికి సాధనము అయినవాడు.

379. కారణమ్ (ఓం కారణాయ నమః)

కారణమ్ = జగత్తునకు కారణమైనవాడు.

380. కర్తా (ఓం కర్త్రే నమః)

కర్తా = సమస్త కార్యములకు కర్తయైనవాడు.

381. వికర్తా (ఓం వికర్త్రే నమః)

వికర్తా = విచిత్రమైన ప్రపంచమును రచించినవాడు.

382. గహనః (ఓం గహనాయ నమః)

గహనః = గ్రహించ శక్యముగానివాడు.

383. గుహః (ఓం గుహాయ నమః)

గుహః = వ్యక్తము కానివాడు. (కప్పబడినవాడు)

41.తా) పరమాత్మను అన్నింటికీ కారణమైనవానిగా, కలతపెట్టువానిగా, ప్రకాశవంతునిగా, సంపదలకు మూలముగా, అందరినీ తన అదుపులో వుంచుకొనువానిగా, కార్యనిర్వాహకునిగా, కారణముగా, చేయువానిగా, మరియు చేయని వానిగా, జనులు గ్రహించుటకు కష్టమైనవానిగా, గుహవలె మనస్సులో దాగియున్న ప్రతిజ్ఞ కలవాడని గ్రహించాలి.

42.వ్యవసాయో- వ్యవస్థానః- సంస్థానః- స్థానదో- ధ్రువః

- కృషి స్వరూపుడు - వ్యవస్థాస్వరూపుడు - రాజ్యస్వరూపుడు -
హోదా యిచ్చువాడు - అచంచలమైనవాడు -

384. వ్యవసాయః (ఓం వ్యవసాయాయ నమః)

వ్యవసాయః = మానవాళి అభ్యున్నతికి తానే కృషిచేయువాడు.

385. వ్యవస్థానః (ఓం వ్యవస్థానాయ నమః)

వ్యవస్థానః = సర్వ వ్యవహారములను యధావిధిగ నడుపువాడు.

386. సంస్థానః (ఓం సంస్థానాయ నమః)

సంస్థానః = జీవులకు గమ్యస్థానమైనవాడు.

387. స్థానదః (ఓం స్థానదాయ నమః)

స్థానదః = వారివారి కర్మానుసారముగా స్థానముల నందించువాడు.

388. ధ్రువః (ఓం ధ్రువాయ నమః)

ధ్రువః = అవినాశియై, స్థిరమైనవాడు.

పరర్ధిః- పరమస్పష్టః- తుష్టః- పుష్ట- శ్శుభేక్షణః॥(384-393)

- మోక్షము అర్ధముగా కలిగినవాడు - స్పష్టరూపమున బాగుగ వెల్లడియైనవాడు -
తృప్తి స్వరూపుడు - పరిపూర్ణుడు - శుభముల నొసగు చూపులు కలిగియున్నవాడు -

389. పరర్ధిః (ఓం పరర్ధయే నమః)

పరర్ధిః = ఉత్కృష్టమైన వైభవముకలవాడు.

390. పరమస్పష్టః (ఓం పరమస్పష్టాయ నమః)

పరమస్పష్టః = మిక్కిలి స్పష్టముగా తెలియువాడు.

391. తుష్టః (ఓం తుష్టాయ నమః)

తుష్టః = సంతృప్తుడు.

392. పుష్టః (ఓం పుష్టాయ నమః)

పుష్టః = పరిపూర్ణుడు.

393. శుభేక్షణః (ఓం శుభేక్షణాయ నమః)

శుభేక్షణః = శుభప్రధమైన దృష్టిగలవాడు

42.తా) నిశ్చయాత్మక జ్ఞానము కలవానిగా, ఇతరులను తరగతులుగా విభజించి, స్థాపన చేసి, స్థలము ఏర్పరచు శక్తిగా యున్నవాడు. నిన్ను తను చుట్టూ త్రిప్పుకొను కేంద్రముగా ఉన్నాడు. అతడు ఇతరులకు అభివృద్ధి కలిగించి, శ్రేష్ఠము ఉత్తమములైన వ్యక్తము, అవ్యక్తము అను శక్తులుగా ఉన్నాడు.ఇంకనూ తృప్తిగా, పోషణగా శుభదృష్టిగా తెలియబడుచున్నాడు.

43.రామో-విరామో-విరజో-మార్గో-నేయో-నయో-నయః

- సృష్టియందు రమించువాడు (రామనామము కలవాడు) - విశ్రాంతి స్వరూపుడు - రజోవిదూరుడు - మోక్షమునకు త్రోవ - దారి తెలియగోరువాడు - నీతి స్వరూపుడు - అవినీతి పరులయెడ అవినీతి కలవాడు -

394. రామః (ఓం రామాయ నమః)

రామః = నిత్యానంద చైతన్యములో సదా రమించువాడు..

395. విరామః (ఓం విరామాయ నమః)

విరామః = సకలజీవులకు విశ్రాంతి స్థానమైనవాడు.

396. విరతః (విరజః) (ఓం విరజాయ నమః)

విరతః = విషయ వాంఛలు లేనివాడు.

397. మార్గః (ఓం మార్గాయ నమః)(చూడుము 365)

మార్గః = మోక్షమునకు మార్గము తానైనవాడు.

398. నేయః (ఓం నేయాయ నమః)

నేయః = ఆత్మజ్ఞానము ద్వారా జీవులను నడిపించువాడు.

399. నయః (ఓం నయాయ నమః)

నయః = జీవులను నడిపించి పరమపదస్థితికి గొనిపోవువాడు.

400. అనయః (ఓం అనయాయ నమః)

అనయః = తనను నడుపువాడు మరొకడు లేనివాడు.

వీర- శ్శక్తిమతాంశ్రేష్ఠః- ధర్మో- ధర్మవిదుత్తమః॥(394-404)

- దానధర్మదయ బుద్ధవీరుడు - ప్రభుశక్తి, మంత్రశక్తి, ఉత్సాహశక్తి, కలిగి శ్రేష్టుడైనవాడు - ధర్మనిరతుడు - ధర్మ మెరిగినవారిలో ఉత్తముడు -

401. వీరః (ఓం వీరాయ నమః)

వీరః = పరాక్రమశాలియైనవాడు.

402. శక్తిమతాం శ్రేష్ఠః (ఓం శక్తిమతాంశ్రేష్ఠాయ నమః)

శక్తిమతాం శ్రేష్ఠః = శక్తిమంతులలో శ్రేష్ఠుడైన భగవానుడు.

403. ధర్మః (ఓం ధర్మాయ నమః)

ధర్మః = ధర్మ స్వరూపుడు.

404. ధర్మ విదుత్తమః (ఓం ధర్మవిదుత్తమాయ నమః)

ధర్మ విదుత్తమః = ధర్మము నెఱింగినవారిలో శ్రేష్ఠుడు.

43.తా) భగవంతుణ్ణి శ్రీరామునిగా, సృష్టిని లయము చేయువానిగా, రజస్సునకు అతీతునిగా, మోక్షమునకు తానే మార్గమై, నడుపువానిగా, నీతి పథముగా, నీతికి అతీతునిగా గ్రహించాలి. ఆయన శక్తిగలవారందరికన్నా శ్రేష్ఠుడైన వీరునిగా, ధర్మరూపునిగా, ధర్మము తెలిసినవానిగా, ఇతరులందరికన్నా గొప్పవానిగా భావించి ధ్యానించాలి.

44.వైకుణ్ఠః-పురుషః-ప్రాణః- ప్రాణదః- ప్రణవః- పృథుః

- వైకుంఠపురవాసి - దేహమను పురమున నివసించువాడు - ప్రాణస్వరూపుడు - ప్రాణముల నొసంగువాడు - ఓంకార స్వరూపుడు -పృథు చక్రవర్తి -

405. వైకుంఠః (ఓం వైకుంఠాయ నమః)

వైకుంఠః = సృష్ట్యారంభమున పంచమహాభూతములను సమ్మేళనము చేసినవాడు.

406. పురుషః (ఓం పురుషాయ నమః)

పురుషః = ఈ సర్వముకంటే పూర్వమునుండువాడు.

407. ప్రాణః (ఓం ప్రాణాయ నమః)

ప్రాణః = ప్రాణరూపమున చేష్ట కల్గించువాడు.

408. ప్రాణదః (ఓం ప్రాణదాయ నమః)

ప్రాణదః = ప్రాణమును ప్రసాదించువాడు. (ప్రాణము లిచ్చువాడు)

409. ప్రణవః (ఓం ప్రణవాయ నమః)

ప్రణవః = ఓంకార స్వరూపుడు.

410. పృథుః (ఓం పృథవే నమః)

పృథుః = ప్రపంచరూపమున విస్తరించినవాడు.

హిరణ్యగర్భ-శ్శత్రుఘ్నో-వ్యాప్తో-వాయు-రధోక్షజః॥(405-415)

- పైడి చూలాల చూలు కైకొన్నవాడు - శత్రువులను అంతమొనర్చువాడు - బాహ్య అంతరంగములలో బాగుగా వ్యాపించు యున్నవాడు - వాయు రూపమున గంథాదుల వ్యాపింప చేయువాడు - క్రిందకు దిగజారనివాడు -

411. హిరణ్యగర్భః (ఓం హిరణ్యగర్భాయ నమః)

హిరణ్యగర్భః = బ్రహ్మదేవుని పుట్టుకకు కారణమైనవాడు.

412. శత్రుఘ్నః (ఓం శత్రుఘ్నాయ నమః)

శత్రుఘ్నః = శత్రువులను సంహరించువాడు.

413. వ్యాప్తః (ఓం వ్యాప్తాయ నమః)

వ్యాప్తః = సర్వత్ర వ్యాపించియున్నవాడు.

414. వాయుః (ఓం వాయవే నమః)

వాయుః = వాయురూపమున యుండి సకలమును పోషించువాడు.

415. అధోక్షజః (ఓం అధోక్షజాయ నమః)

అధోక్షజః = స్వరూపస్థితి నుండి ఎన్నడును జాఱనివాడు.

44. తా) నడకలో కలుగు ఆటంకములు అధిగమించువాడు లేక వైకుంఠవాసుడు. పురమందు శయనించువాడు. సర్వ శరీరాలలో క్షేత్రజ్ఞునిగా శ్వాసించువాడు. ప్రళయకాలంలో ప్రాణులను ఖండించువాడు. ఓంకార స్వరూపుడు. అతడే పృథుచక్రవర్తిగా, హిరణ్యగర్భునిగా, శత్రువులను సంహరించువానిగా, శత్రువులను శాశించువానిగా, వాయువుగా, సృష్టిలోనికి దిగివచ్చు శక్తిగా అయివున్నాడు.

45. ఋతు- స్సుదర్శనః- కాలః- పరమేష్ఠీ- పరిగ్రహః

- ప్రతి ఋతువు తానైనవాడు - అయుథమైన చక్రము తానైనవాడు - యమ స్వరూపుడు - పరమనిష్టగల బ్రహ్మరూపము - దేనినైనను ఇష్టముగా గ్రహించువాడు -

416. ఋతుః (ఓం ఋతవే నమః)

ఋతుః = కాలరూపమై తెలియబడు ఋతువులై భాసించువాడు.

417. సుదర్శనః (ఓం సుదర్శనాయ నమః)

సుదర్శనః = భక్తులకు మనోహరమగు దర్శనము నొసంగువాడు.

418. కాలః (ఓం కాలాయ నమః)

కాలః = శత్రువులను మృత్యురూపమున త్రోయువాడు.

419. పరమేష్ఠీ (ఓం పరమేష్ఠినే నమః)

పరమేష్ఠీ = హృదయగుహలో తన మహిమచే ప్రకాశించువాడు.

420. పరిగ్రహః (ఓం పరిగ్రహాయ నమః)

పరిగ్రహః = గ్రహించువాడు

ఉగ్ర-స్సంవత్సరో-దక్షో-విశ్రామో-విశ్వదక్షిణః॥(416-425)

- ఉగ్రస్వరూపుడు - స్థావరజంగమ సృష్టిని తనలో వసింపజేయువాడు - అన్నింటిలో నేర్పరి - విశ్రమించు ధామము - విశ్వమును దాక్షిణ్యముతో గనువాడు -

421. ఉగ్రః (ఓం ఉగ్రాయ నమః)

ఉగ్రః = ఉగ్రరూపధారి

422. సంవత్సరః (ఓం సంవత్సరాయ నమః)(చూడుము 91)

సంవత్సరః = సర్వజీవులకు వాసమైనవాడు.

423. దక్షః (ఓం దక్షాయ నమః)

దక్షః = సమస్త కర్మలను శీఘ్రముగా సమర్థతతో నిర్వర్తించువాడు.

424. విశ్రామః (ఓం విశ్రామాయ నమః)

విశ్రామః = జీవులకు పరమ విశ్రాంతి స్థానము అయినవాడు.

425. విశ్వదక్షిణః (ఓం విశ్వదక్షిణాయ నమః)

విశ్వదక్షిణః = అశ్వమేధయాగములో విశ్వమునే దక్షిణగా ఇచ్చినవాడు.

45.తా) ఋతువులకు అధిపతి అయినవాడు. తమ దర్శనము చేతనే శుభములను ఇచ్చువాడు. గణనకు పాత్రమగునట్లు చేయువాడు. సృష్టియను మహాయజ్ఞ స్వరూపుడు. గ్రహించబడువాడు. రాక్షసులను సంహరించుటలో తీవ్రమైనవాడు. సకల భూతములను తనయందు వసింపచేయువాడు. సమర్థుడు. ప్రశాంత స్వరూపుడు. విశ్వమే దక్షిన అయినవాడు.

46.విస్తారః-స్థావరస్థాణుః-ప్రమాణం-బీజమవ్యయమ్। (426-434)

- విస్తరించువాడు - చలనరహితముగా నున్నవాడు -
గీటురాయి - ఒరిగిపోని బీజ స్వరూపము -

426. విస్తారః (ఓం విస్తారాయ నమః)
విస్తారః = సమస్త లోకములు తనయందే విస్తరించి ఉన్నవాడు.

427. స్థావరఃస్థాణుః (ఓం స్థావరస్థాణవే నమః)
స్థావరః స్థాణుః = కదులుట మెదలుట లేనివాడు.

428. ప్రమాణః (ఓం ప్రమాణాయ నమః)
ప్రమాణః = సకలమునకు ప్రమాణమైనవాడు.

429. బీజమవ్యయః (ఓం బీజమవ్యయాయ నమః)
బీజమవ్యయం = క్షయము కాని బీజము.

అర్థో-ఽ(అ)నర్థో-మహాకోశో-మహాభోగో-మహాధనః॥

- కోరబడువాడు - కోరికలు లేనివాడు - పంచకోశ స్వరూపుడు -
సచ్చిదానంద స్వరూపము - మహా ధనవంతుడు -

430. అర్థః (ఓం ఆర్థాయ నమః)
అర్థః = అందరిచే కోరబడినవాడు.

431. అనర్థః (ఓం అనర్థాయ నమః)
అనర్థః = తాను ఏదియును కోరనివాడు.

432. మహాకోశః (ఓం మహాకోశాయ నమః)
మహాకోశః = అన్నమయాది పంచకోశములచే ఆవరించినవాడు.

433. మహాభోగః (ఓం మహాభోగాయ నమః)
మహాభోగః = ఆనంద స్వరూపమైన భోగము కలవాడు.

434. మహాధనః (ఓం మహాధనాయ నమః)
మహాధనః = గొప్ప ఐశ్వర్యము కలవాడు.

46.తా) పరమాత్మను సృష్టిగా, వికసించువానిగా, స్థిరముగా నున్నవానిగా, మార్పులేని వానిగా, మొట్టమొదటగా కొలతగా ఏర్పడినవాడినిగా, సృష్టికి మొదటి విత్తనముగా, వ్యయము లేనివానిగా, సృష్టికి భావము, ప్రయోజనము తానే అయినవానిగా, అరెండింటికీ అతీతమైనవానిగా, గొప్ప నిధిగా , గొప్పసంపదగా, మరియు గొప్ప సుఖమునకు కారణమైనవానిగా భావించి ధ్యానించాలి.

47.అనిర్విణ్ణః – స్థవిష్ఠో – భూ – ర్ధర్మయూపో – మహామఖః

– దుఃఖరహితుడు – విరాణ్మూర్తి – జన్మలేనివాడు – స్తంభమువలె ధర్మమును యజ్ఞముగా ప్రతిష్ఠించుకొనినవాడు – గొప్ప యజ్ఞకర్త –

435. అనిర్విణ్ణః (ఓం అనిర్విణ్ణాయ నమః)

అనిర్విణ్ణః = వేదన లేనివాడు.

436. స్థవిష్ఠః (ఓం స్థవిష్ఠాయ నమః)(చూడుము 53)

స్థవిష్ఠః = విరాడ్రూపమై భాసించువాడు.

437. అభూః (ఓం అభూవే నమః)

అభూః = పుట్టుక లేనివాడు.

438. ధర్మయూపః (ఓం ధర్మయూపాయ నమః)

ధర్మయూపః = ధర్మము లన్నియు తనయందే ఉన్నవాడు.

439. మహామఖః (ఓం మహామఖాయ నమః)

మహామఖః = యజ్ఞస్వరూపుడు.

నక్షత్రనేమి– ర్నక్షత్రీ– క్షమః– క్షామ –స్సమీహనః॥(435-444)

– జ్యోతిష చక్రములకు ఇరుసువలె నున్నవాడు – చంద్ర స్వరూపము – సహనశీలి – కృశించువాడు – సర్వహితము కోరువాడు –

440. నక్షత్రనేమిః (ఓం నక్షత్రనేమయే నమః)

నక్షత్రనేమిః = జ్యోతిష చక్రమును ప్రవర్తింపచేయువాడు.

441. నక్షత్రీ (ఓం నక్షత్రిణే నమః)

నక్షత్రీ = చంద్ర రూపమున భాసించువాడు.

442. క్షమః (ఓం క్షమాయ నమః)

క్షమః = సహనశీలుడు

443. క్షామః (ఓం క్షామాయ నమః)

క్షామః = సర్వము నశించినను తాను క్షయ మెరుగక మిగిలియుండువాడు.

444. సమీహనః (ఓం సమీహనాయ నమః)

సమీహనః = సర్వ భూతహితమును కోరువాడు.

47.తా) విస్మయము చెందనివాడు. స్థిరమైనవారిలో శ్రేష్ఠుడు. జననము లేనివాడు. దర్మమను యజ్ఞస్తంభమునకు మూలమైనవాడు. అన్ని యజ్ఞములకు యజ్ఞ స్వరూపుడు. అంతరిక్షములో తిరుగు నక్షత్రాలకు పట్టా వంటివాడు. నక్షత్రాలు తనను ఆశ్రయించగా వున్నవాడు. సహనము గలవాడు. కరువు, ఆకలి అను వాని రూపమున జీవులకు క్రమశిక్షణ యిచ్చువాడు. జీవుల కోర్కెల వరుస తానే అయినవాడు.

48.యజ్ఞ- ఇజ్యో- మహేజ్యశ్చ- క్రతు- స్సత్రం- సతాంగతిః

- యజ్ఞ స్వరూపుడు - గురు స్వరూపుడు - పరమ పూజ్యుడు - యజ్ఞోద్దేశ్యము - మంచివారిని కాపాడువాడు - సాధుజనులకు దారి, గమ్యము రెండును తానే ఐనవాడు -

445. యజ్ఞః (ఓం యజ్ఞాయ నమః)

యజ్ఞః = యజ్ఞ స్వరూపుడు.

446. ఇజ్యః (ఓం ఇజ్యాయ నమః)

ఇజ్యః = యజ్ఞములచే ఆరాధించుబడువాడు.

447. మహేజ్యః (ఓం మహేజ్యాయ నమః)

మహేజ్యః = గొప్పగా పూజింపదగినవాడు.

448. క్రతుః (ఓం క్రతవే నమః)

క్రతుః = యజ్ఞముగా నున్నవాడు.

449. సత్రమ్ (ఓం సత్రాయ నమః)

సత్రమ్ = సజ్జనులను రక్షించువాడు.

450. సతాంగతిః (ఓం సతాంగతయే నమః)(చూడుము 184)

సతాంగతిః = సజ్జనులకు పరమాశ్రయ స్థానమైనవాడు.

సర్వదర్శీ-విముక్తాత్మా-సర్వజ్ఞో-జ్ఞానముత్తమమ్॥(445-454)

- సాక్షీ స్వరూపుడు - ముక్త పురుషుడు - సర్వము నెరిగినవాడు - ఉత్తమజ్ఞానము తానైనవాడు -

451. సర్వదర్శీ (ఓం సర్వదర్శినే నమః)

సర్వదర్శీ = సకలమును దర్శించువాడు.

452. విముక్తాత్మా (ఓం విముక్తాత్మనే నమః)

విముక్తాత్మా = స్వరూపతః ముక్తి నొందినవాడు.

453. సర్వజ్ఞః (ఓం సర్వజ్ఞాయ నమః)

సర్వజ్ఞః = సర్వము తెలిసినవాడు.

454. జ్ఞానముత్తమమ్ (ఓం జ్ఞానముత్తమాయ నమః)

జ్ఞానముత్తమమ్ = ఉత్తమమమైన జ్ఞానము కలవాడు భగవానుడు.

48.తా) పరమాత్ముడు యజ్ఞముగా, యజ్ఞము వలన సాధింపదగిన ఫలితముగా, గొప్ప యజ్ఞ స్వరూపునిగా, క్రతువుగా, సత్రము అని పిలువబడు సజ్జన కూటమిగా. అట్టివారి గమ్యము తానే అయినవానిగా, అన్నింటినీ చూచువానిగా, అన్నింటినీ తెలుసుకొనువానిగా, ముక్తి పొందినవానిగా, పరిపూర్ణ జ్ఞాన స్వరూపునిగా భావించి ధ్యానించాలి.

49.సువ్రత-స్సుముఖ-స్సూక్ష్మః-సుఘోష-స్సుఖద-స్సుహృత్।

- మంచి వ్రతము(నోము) - ప్రసన్న వదనుడు - సూక్ష్మస్వరూపుడు - మంగళకరమైన ధ్వని కలవాడు - సౌఖ్యము నొసగువాడు - సానుభూతి కలవాడు -

455. సువ్రతః (ఓం సువ్రతాయ నమః)

సువ్రతః = చక్కని వ్రతదీక్ష కలవాడు.

456. సుముఖః (ఓం సుముఖాయ నమః)

సుముఖః = ప్రసన్న వదనుడు.

457. సూక్ష్మః (ఓం సూక్ష్మాయ నమః)

సూక్ష్మః = సర్వవ్యాపి

458. సుఘోషః (ఓం సుఘోషాయ నమః)

సుఘోషః = చక్కటి ధ్వని గలవాడు.

459. సుఖదః (ఓం సుఖదాయ నమః)

సుఖదః = సుఖమును అనుగ్రహించువాడు.

460. సుహృత్ (ఓం సుహృదే నమః)

సుహృత్=ఏ విధమైన ప్రతిఫలము నాశించకనే సుహృద్భావముతో ఉపకారము చేయువాడు.

మనోహరో-జితక్రోధో-వీరబాహు-ర్విదారణః॥(455-464)

- మనస్సును హరించు సౌందర్య స్వరూపుడు - కోపమును జయించినవాడు - వీరునకు తగిన భుజములు కలవాడు - చీల్చి వధించువాడు -

461. మనోహరః (ఓం మనోహరాయ నమః)

మనోహరః = మనస్సులను హరించువాడు.

462. జితక్రోధః (ఓం జితక్రోధాయ నమః)

జితక్రోధః = క్రోధమును జయించినవాడు.

463. వీరబాహుః (ఓం వీరబాహవే నమః)

వీరబాహుః = పరాక్రమముగల బాహువులు కలవాడు.

464. విదారణః (ఓం విదారణాయ నమః)

విదారణః = దుష్టులను చీల్చి చెండాడువాడు.

49.తా) సత్కర్మకు అంకితమైనవాడు. మంచి ముఖము కలవాడు. సూక్ష్మమైనవాడు. మంచి కంఠస్వరము కలవాడు. సుఖమునకు కారణమైనవాడు. సహృదయుడైన మిత్రుడు, తన వాక్కు వలన మనస్సును తనలోనికి హరించువాడు - క్రోధమును జయించినవాడు - శౌర్య సంపన్న బాహువులు కలవాడు. అధార్మికులను చీల్చువాడు.

.50. స్వాపనః- స్వవశో- వ్యాపీ- నైకాత్మా- నైకకర్మకృత్।

- నిద్రించువాడు - స్వాధీనపరుడు - అంతట నిండియున్నవాడు - అనేక నామరూపములు కలిగి యున్నవాడు - అనేక కర్మలను చేయువాడు -

465. స్వాపనః (ఓం స్వాపనాయ నమః)

స్వాపనః = తన మాయచేత ప్రాణులను ఆత్మజ్ఞాన రహితులుగాజేసి నిద్రపుచ్చువాడు.

466. స్వవశః (ఓం స్వవశాయ నమః)

స్వవశః = సర్వ స్వతంత్రమైనవాడు.

467. వ్యాపీ (ఓం వ్యాపినే నమః)

వ్యాపీ = సర్వత్ర వ్యాపించియున్నవాడు.

468. నైకాత్మా (ఓం నైకాత్మనే నమః)

నైకాత్మా = అనేక రూపములలో విరాజిల్లువాడు.

469. నైక కర్మకృత్ (ఓం నైకకర్మకృతే నమః)

నైక కర్మకృత్ = సృష్టి, స్థితి, లయము మున్నగు అనేక కార్యములు చేయువాడు.

వత్సరో- వత్సలో- వత్సీ- రత్నగర్భో-ధనేశ్వరః॥(465-474)

- అన్నిటికి నివాస స్థానము - వాత్సల్యయుతుడు - పితృస్వరూపుడు - తనయందు రత్నములను కలిగియున్నవాడు - కుబేర స్వరూపుడు -

470. వత్సరః (ఓం వత్సరాయ నమః)

వత్సరః = సర్వులకు వాసమైనవాడు.

471. వత్సలః (ఓం వత్సలాయ నమః)

వత్సలః = భక్తులపై అపరిమిత వాత్సల్యము కలవాడు.

472. వత్సీ (ఓం వత్సినే నమః)

వత్సీ = తండ్రి వంటివాడు.

473. రత్నగర్భః (ఓం రత్నగర్భాయ నమః)

రత్నగర్భః = సాగరమువలె తన గర్భమున రత్నములు గలవాడు.

474. ధనేశ్వరః (ఓం ధనేశ్వరాయ నమః)

ధనేశ్వరః = ధనములకు ప్రభువు

50.తా) నారాయణుడు స్వప్నమును కలిగించువాడు. తన వశమందే తానుండు వాడు. ఆకాశమువలె సర్వత్రా వుండువాడు. ఒక ఆత్మకాక అనేక ఆత్మలు కలవాడు. అనేక పనులు చేయువాడు. సంవత్సర చక్రమునకు అధిపతి. జీవుల యందలి వాత్సల్యమే ఆయన రూపము. కనుక జీవులందరూ అయనకు దూడలై రక్షింపబడుచున్నారు. సత్ రత్నమలన్నింటికీ ఆయన నిలయం. ఇంకనూ ఆయన సంపదలకు అధిపతి.

51.ధర్మగు-బ్ధర్మకృ-ద్ధర్మీ-సత్-ఽ(అ)సత్-క్షరమ్-ఽ(అ)క్షరమ్

- ధర్మమును తనలో నిలుపుకొన్నవాడు - ధర్మాచరణ తత్పరుడు - ధర్మమునకు ఆధారభూతుడు - ఉంటూ ఉండువాడు - లేకుండువాడు - నశించునదియైనవాడు - అసశ్వరుడు -

475. ధర్మగుప్ (ఓం ధర్మగుపే నమః)

ధర్మగుప్ = ధర్మమును రక్షించువాడు.

476. ధర్మకృత్ (ఓం ధర్మకృతే నమః)

ధర్మకృత్ = ధర్మము నాచరించువాడు.

477. ధర్మీ (ఓం ధర్మిణే నమః)

ధర్మీ = ధర్మమునకు ఆధారమైనవాడు.

478. సత్ (ఓం సతే నమః)

సత్ = మూడు కాలములలో పరిణామ రహితుడై, నిత్యుడై ఉన్నవాడు.

479. అసత్ (ఓం అసతే నమః)

అసత్ = పరిణామయుతమైన జగద్రూపమున గోచరించువాడు.

480. క్షరః (ఓం క్షరాయ నమః)

క్షరః = వ్యయమగు విశ్వరూపమున తెలియబడువాడు.

481. అక్షరః (ఓం అక్షరాయ నమః)(చూడుము 17)

అక్షరః = క్షరమగు ప్రపంచమున అవినాశియై భాసిల్లువాడు.

అవిజ్ఞాతా- సహస్రాంశుః- విధాతా -కృతలక్షణః॥(475-485)

- ఏమియు నేరనివాడు - వేలకొలది భాగములు కలవాడు -
పద్ధతి నిర్వాహకుడు - లక్షణ శాస్త్రకర్త -

482. **అవిజ్ఞాతా** (ఓం అవిజ్ఞాత్రే నమః)

అవిజ్ఞాతా = తెలుసుకొనువాని కంటెను విలక్షణమైనవాడు.

483. **సహస్రాంశుః** (ఓం సహస్రాంశవే నమః)

సహస్రాంశుః = అనంత కిరణములు గలవాడు.

484. **విధాతా** (ఓం విధాత్రే నమః)(చూడుము 44)

విధాతా = సర్వమునకు ఆధారమైనవాడు.

485. **కృతలక్షణః** (ఓం కృతలక్షణాయ నమః)

కృతలక్షణః = వేదశాస్త్రములను వెలువరించినవాడు.

51.తా) నారాయణుడు ధర్మమును రక్షించువాడు. ధర్మమును స్వయంగా ఆచరించువాడు. ధర్మమున కధిపతి. ఉండుట, లేకుండుట అను రెండూ తానే అయినవాడు. నశించువాడు. నశింపనివాడు కూడా తానే. కర్తృత్వ, భోక్తృత్వానుభవం పొందనివాడు. వేయి కిరణములు కలవాడు. సర్వభూతములను, వస్తువులను విశేషణంగా ధరించువాడు. తనను గూర్చి సిద్ధాంతములను తానే నిర్మించుకొనువాడు.

52.గభస్తినేమి - స్సత్త్వస్థః - సింహో - భూతమహేశ్వరః

- మయూఖ చక్ర మధ్యస్థితుడు - అన్నిటిలో సత్వపదార్థమై యున్నవాడు -
సింహరూపశాలి - సర్వ భూతములకు పైవాడు -

486. **గభస్తినేమిః** (ఓం గభస్తినేమయే నమః)

గభస్తినేమిః = మయూఖ చక్రమునకు కేంద్రమైనవాడు.

487. **సత్త్వస్థః** (ఓం సత్త్వస్థాయ నమః)

సత్త్వస్థః = అందరిలో నుండువాడు.

488. **సింహః** (ఓం సింహాయ నమః)(చూడుము 200)

సింహః = సింహమువలె పరాక్రమశాలియైనవాడు.

489. భూతమహేశ్వరః (ఓం భూతమహేశ్వరాయ నమః)

భూతమహేశ్వరః = సర్వ భూతములకు ప్రభువైనవాడు.

ఆదిదేవో - మహాదేవో - దేవేశో - దేవభృద్గురుః॥(486-493)

- వేల్పులలో అగ్రగణ్యుడు - వేల్పులలో మిన్న -
వేల్పులకు వేల్పు - బృహస్పతి స్వరూపుడు -

490. ఆదిదేవః (ఓం ఆదిదేవాయ నమః)(చూడుము 334)

ఆదిదేవః = తొలి దేవుడు.

491. మహాదేవః (ఓం మహాదేవాయ నమః)

మహాదేవః = గొప్ప దేవుడు.

492. దేవేశః (ఓం దేవేశాయ నమః)

దేవేశః = దేవదేవుడు.

493. దేవభృద్గురుః (ఓం దేవభృద్గురవే నమః)

దేవభృద్గురుః = దేవతల ప్రభువైన మహేంద్రునకు జ్ఞానోపదేశము చేసినవాడు.

52.తా) నారాయణుడు కిరణములకు ఇరుసు వంటివాడు. సర్వప్రాణుల యందు అంతర్యామి. మహా విక్రమశాలి. సింహము వంటివాడు. అన్ని భూతములకు ఈశ్వరుడు. మొట్టమొదటి దేవుడు. గొప్ప దేవుడు. దేవతలకు కూడా ఈశుడు. దేవతలందరినీ భరించి పోషించు పూజ్యుడగు గురువు.

53.ఉత్తరో - గోపతి - ర్గోప్తా - జ్ఞానగమ్యః - పురాతనః

- ఊర్ధ్వలోక విధాయకుడు - గోళ ప్రపంచములకు ప్రభువు - సృష్టిని పరిరక్షించువాడు -
జ్ఞానయోగముచే చేరబడువాడు - సృష్టికి ముందేయున్న కాలాతీతుడు -

494. ఉత్తరః (ఓం ఉత్తరాయ నమః)

ఉత్తరః = అందరికంటెను అధికుడై, ఉత్తముడైనవాడు.

495. గోపతిః (ఓం గోపతయే నమః)

గోపతిః = గోవులను పాలించువాడు.

496. గోప్తా (ఓం గోప్త్రే నమః)

గోప్తా = సర్వులను సంరక్షించువాడు.

497. జ్ఞానగమ్యః (ఓం జ్ఞానగమ్యాయ నమః)

జ్ఞానగమ్యః = జ్ఞానము చేతనే తెలియబడినవాడు.

498. పురాతనః (ఓం పురాతనాయ నమః)

పురాతనః = సృష్టికి పూర్వమే వున్నవాడు.

శరీరభూతభృ - ద్భోక్తా - కపీన్ద్రో - భూరిదక్షిణః॥(494-502)

- శరీరములు కలిగియున్న జీవకోటిని పోషించువాడు - అనుభవించు అహంకారరూపుడు - హనుమత్స్వరూపుడు - గొప్ప దక్షిణలనిచ్చువాడు -

499. శరీరభూతభృత్ (ఓం శరీరభూతభృతే నమః)

శరీరభూతభృత్ = శరీరముల నుత్పన్నము చేయు పంచభూతములను పోషించువాడు.

500. భోక్తా (ఓం భోక్త్రే నమః)(చూడుము 143)

భోక్తా = అనుభవించువాడు.

501. కపీంద్రః (ఓం కపీంద్రాయ నమః)

కపీంద్రః = వానరులకు ప్రభువైనవాడు.

502. భూరిదక్షిణః (ఓం భూరిదక్షిణాయ నమః)

భూరిదక్షిణః = యజ్ఞ సమయములలో విశేషముగా దక్షిణ లిచ్చువాడు.

53.తా) సర్వోత్కృష్టుడు, గోవులను రక్షించువాడు, గుప్తముగా ఉండి రక్షించువాడు. జ్ఞానంచేత పొందబడువాడు. కాలపరిమితికి అందనివాడు. శరీర పంచ భూతాలను పోషించువాడు. ప్రాణుల శరీరమందుండి భుజించువాడు. వానరులకు అధిపతి. యజ్ఞములందు సంపదలను విశేషంగా దానమిచ్చువాడు.

54.సోమపో-ఽ(అ)మృతప-స్సోమః-పురుజిత్-పురుసత్తమః

- సోమరసము పానము చేయువాడు - అమృతతత్వము పానము చేయువాడు - సోమరస స్వరూపము - అనేకులను జయించినవాడు - శ్రేష్ఠుడు -

503. సోమపః (ఓం సోమపాయ నమః)

సోమపః = యజ్ఞముల యందు యజింపబడిన దేవతలరూపముతో సోమరసమును పానము చేయువాడు.

504. అమృతపః (ఓం అమృతపాయ నమః)

అమృతపః = ఆత్మానందరసమును అనుభవించువాడు.

505. సోమః (ఓం సోమాయ నమః)

సోమః = చంద్రరూపమున ఓషధులను పోషించువాడు.

506. పురజిత్ః (ఓం పురుజితే నమః)

పురుజిత్ః = ఒక్కడై అనేకమందిని ఎదురించి, జయించగల్గినవాడు.

507. పురుసత్తమః (ఓం పురుసత్తమాయ నమః)

పురుసత్తమః = ఉత్తములలో ఉత్తముడైనవాడు.

వినయో-జయ-స్సత్యసన్ధో-దాశార్హ -స్సాత్వతాంపతిః॥ (503-512)

- వినమ్రతకలవాడు - జయము పొందువాడు - ఆడితప్పనివాడు -
దాశార్హవంశమున జనించినవాడు - యాదవ ప్రభువు -

508. వినయః (ఓం వినయాయ నమః)

వినయః = దుష్టులను దండించి, వినయము కల్గించువాడు.

509. జయః (ఓం జయాయ నమః)

జయః = సర్వులను జయించి వశపరుచుకొనువాడు.

510. సత్యసంధః (ఓం సత్యసంధాయ నమః)

సత్యసంధః = సత్యసంకల్పములు, సత్యవాక్కులు గలవాడు.

511. దాశార్హః (ఓం దాశార్హాయ నమః)

దాశార్హః = దశార్హుడనువాని వంశమున పుట్టినవాడు.

512. సాత్వతాంపతిః (ఓం సాత్వతాంపతయే నమః)

సాత్వతాంపతిః = యదుకులమునకు ప్రభువు.

54.తా) పరమాత్మను యజ్ఞరూపంలో సోమరసముత్రాగువానిగా, అమృతం త్రాగువానిగా, చంద్రరూపంలో ఓషధులను పోషించువానిగా, తిరిగి విజయాలను సాధించువానిగా, మానవుల యందలి ఉత్తమోత్తమ మానవునిగా, వినయవంతునిగా జయము కలిగించువానిగా, సత్యమునకు అంకితమైనవానిగా, దాశకులమునకు చెందినవాడు, లేక దానమందుకొనడానికి అర్హుడు. సాత్వతులు అను కులమునకు చెందినవాడు. వారిని రక్షించువాడు.

55.జీవో- వినయితాసాక్షీ- ముకున్దో- ఽ(అ)మితవిక్రమః

- జీవస్వరూపుడు - వినయాది సద్గుణములకు సాక్షీ చైతన్యము -
మోక్షమునిచ్చువాడు - పరమపరాక్రమవంతుడు -

513. జీవః (ఓం జీవాయ నమః)

జీవః = జీవుడు.

514. వినయితాసాక్షీ (ఓం వినయితాసాక్షిణే నమః)

వినయితాసాక్షీ = భక్తుల యందలి వినయమును గాంచువాడు.

515. ముకుందః (ఓం ముకుందాయ నమః)

ముకుందః = ముక్తి నొసగువాడు.

516. అమిత విక్రమః (ఓం అమితవిక్రమాయ నమః)

అమిత విక్రమః = అమితమైన పరాక్రమము గలవాడు.

అమ్భోనిధి-రనన్తాత్మా-మహోదధిశయో-ఽ(అ)న్తకః॥(513-520)

- జీవనాశ్రయము - అంతములేని ఆత్మస్వరూపము -
పాలకడలిలో పవళించియున్నవాడు - లయకారకుడు -

517. అంభోనిధిః (ఓం అంభోనిధయే నమః)

అంభోనిధిః = దేవతలు, మనుష్యులు, పితరులు, అసురులు ఈ నాలుగు వర్గములు అంభశబ్దార్థములు, అంభస్సులు తనయందే ఇమిడి యున్నవాడు.

518. అనంతాత్మా (ఓం అనంతాత్మనే నమః)

అనంతాత్మా = అనంతమైన ఆత్మస్వరూపుడు.

519. మహోదధిశయః (ఓం మహోదధిశయాయ నమః)

మహోదధిశయః = వైకుంఠమునందు క్షీరసాగరమున శేషతల్పముపై శయనించువాడు.

520. అంతకః (ఓం అన్తకాయ నమః)

అంతకః = ప్రళయకాలమున సర్వమును అంతము చేయువాడు.

55.తా) పరమాత్మను జీవునిగా, వినయముచే మనస్సును ముందుకు నడుపు వానిగా, చూచువానిగా, అంతర్యామిగా, గొప్ప పరాక్రమము కలవానిగా, జీవులను నీటితో కూడిన మహాసముద్రముగా, అట్టి మహాసముద్రమునందు అనంతముగా శయనించి వుండువానిగా, మరలా అట్టి సముద్రమే జీవులకు లయస్థానముగా, అనంతమైన ఆత్మగా భావించి ధ్యానించాలి.

56.అజో- మహార్హః- స్వాభావ్యో- జితామిత్రః- ప్రమోదనః

- జన్మరహితుడు - మహాపూజకు అర్హుడు - స్వరూపమున భాసించువాడు - పగవారిని జయించినవాడు -సౌఖ్య సంధాత -

521. అజః (ఓం అజాయ నమః)(చూడుము 95,204)

అజః = పుట్టుకలేనివాడు.

522. మహార్హః (ఓం మహార్హాయ నమః)

మహార్హః = విశేష పూజకు అర్హుడైనవాడు.

523. స్వాభావ్యః (ఓం స్వాభావ్యాయ నమః)

స్వాభావ్యః = నిరంతరము స్వరూపజ్ఞానముతో విరాజిల్లువాడు.

524. జితమిత్రః (ఓం జితమిత్రాయ నమః)

జితమిత్రః = శత్రువులను జయించినవాడు.

525. ప్రమోదనః (ఓం ప్రమోదనాయ నమః)

ప్రమోదనః = సదా ఆనందమునందుండువాడు.

ఆనన్దో- నన్దనో- నన్దః- సత్యధర్మా- త్రివిక్రమః॥(521-530)

- ఆనందదాయకుడు - ఆనందము పొరలుచోటు - తానే నందుడైనవాడు - సత్యమే ధర్మముగా కలవాడు - మూడడుగుల నేల కోరినవాడు -

526. ఆనందః (ఓం ఆనందాయ నమః)

ఆనందః = ఆనందమే తన స్వరూపముగా గలవాడు.

527. నందనః (ఓం నందనాయ నమః)

నందనః = సర్వులకు ఆనందము నొసగువాడు.

528. నందః (ఓం నందాయ నమః)

నందః = విషయ సంబంధమైన సుఖమునకు దూరుడు.

529. సత్యధర్మా (ఓం సత్యధర్మిణే నమః)

సత్యధర్మా = సత్య, ధర్మ స్వరూపుడు.

530. త్రివిక్రమః (ఓం త్రివిక్రమాయ నమః)

త్రివిక్రమః = మూడడుగులచే ముల్లోకములు వ్యాపించినవాడు.

56.తా) నారాయణుని జన్మలకతీతునిగా, గొప్పగా పూజింపబడువానిగా, స్వయం ప్రకాశ చిద్రూపం గలవానిగా, అమిత్రులను జయించువానిగా, తృప్తికి కారణమైనవానిగా, ఆనందాన్ని కలిగించువానిగా, ఆనందస్వరూపముగా, ఆనందంచే నిండియున్నవానిగా, సత్యమే తన ధర్మమైనవానిగా, మూడడుగులలో సమస్తము ఆక్రమించువానిగా భావించి ధ్యానించాలి.

57.మహర్షిఃకపిలాచార్యః – కృతజ్ఞో – మేదినీపతిః।

– కపిలమహర్షి అవతారమూర్తి – ఏ కార్యములను చేసి ముగింపవలెనో తెలిసిన జ్ఞాని – భూమి ఇల్లాలుగా కలవాడు –

531. మహర్షిః కపిలాచార్యః (ఓం మహర్షిఃకపిలాచార్యాయ నమః)

మహర్షిః కపిలాచార్యః = వేదవిదుడైన కపిలమునిగా అవతరించినవాడు.

532. కృతజ్ఞః (ఓం కృతజ్ఞాయ నమః)(చూడుము 82)

కృతజ్ఞః = సృష్టి, సృష్టికర్త రెండును తానైనవాడు.

533. మేదినీపతిః (ఓం మేదినీపతయే నమః)

మేదినీపతిః = భూదేవికి భర్తయైనవాడు.

త్రిపద– స్త్రిదశాధ్యక్ష– మహాశృఙ్గః– కృతాన్తకృత్॥(531-537)

– మూడు చరణములవాడు – అవస్థాత్రయమునకు సాక్షిగా నున్నవాడు – గొప్ప కొమ్ము కలిగియున్నవాడు – మృత్యువునంతమొందించువాడు –

534. త్రిపదః (ఓం త్రిపదాయ నమః)

త్రిపదః = మూడు పాదములతో సమస్తము కొలిచినవాడు, వామనుడని భావము.

535. త్రిదశాధ్యక్షః (ఓం త్రిదశాధ్యక్షాయ నమః)

త్రిదశాధ్యక్షః = జీవులనుభవించు జాగ్రుత, స్వప్న, సుషుప్త్య వస్థలకు సాక్షియైనవాడు.

536. మహాశృంగః (ఓం మహాశృంగాయ నమః)

మహాశృంగః = ప్రళయకాల సాగరములోని నావను గొప్పదియైన తన కొమ్మున బంధించి సత్యవ్రతుని ఆయన అనుచరులైన ఋషులను ప్రళయము నుండి రక్షించినవాడు.

537. కృతాంతకృత్ (ఓం కృతాంతకృతే నమః)

కృతాంతకృత్ = మృత్యువును ఖండించినవాడు.

57.తా) శుద్ధతత్వ విజ్ఞాన సాంఖ్య దర్శనుడైన మహా ఋషి కపిలునిగా, చేసిన మేలు మరువనివానిగా, భూమికి అధిపతిగా, సృష్టిని మూడడుగులలో కొలుచు వానిగా, జాగ్రత్ స్వప్న సుషుప్తి అనే మూడు దశలకు అధ్యక్షునిగా, గొప్ప శిఖరముగా, ప్రళయకాలంలో తనచే నిర్మితమైన సృష్టిని అంతమొందించువానిగా గ్రహించి ధ్యానించాలి.

58.మహావరాహో - గోవిన్దః - సుషేణః - కనకాఙ్గదీ।

- వరాహావతారమూర్తి - భూమికి సంతోషము కలుగజేయువాడు - మంచిసేనతో కూడియున్నవాడు- బంగారపు భుజకీర్తులు కలిగియున్నవాడు -

538. మహావరాహః (ఓం మహావరాహాయ నమః)

మహావరాహః = మహిమగల వరాహమూర్తి.

539. గోవిందః (ఓం గోవిందాయ నమః)

గోవిందః = గోవులకు ఆనందాన్నిచ్చువాడు, భూమికి ఆధారభూతమైనవాడు.

540. సుషేణః (ఓం సుషేణాయ నమః)

సుషేణః = శోభనమైన సేన గలవాడు.

541. కనకాంగదీ (ఓం కనకాంగదినే నమః)

కనకాంగదీ = సువర్ణమయములైన భుజకీర్తులు కలవాడు.

గుహ్యో- గభీరో- గహనో-గుప్త-శ్చక్రగదాధరః॥ (538-546)

- మరుగుపడినవాడు - లోతైనవాడు -చొరరాని స్వరూపము కలవాడు - దాచియుంచబడినవాడు - చక్రగదలను ఆయుధములుగా ధరించినవాడు -

542. గుహ్యః (ఓం గుహ్యాయ నమః)

గుహ్యః = హృదయగుహలో దర్శించదగినవాడు.

543. గభీరః (ఓం గభీరాయ నమః)

గభీరః = జ్ఞానము, ఐశ్వర్యము, బలము, వీర్యము మొదలగు వానిచే గంభీరముగా నుండువాడు.

544. గహనః (ఓం గహనాయ నమః)(చూడుము 382)

గహనః = సులభముగా గ్రహించుటకు వీలుకానివాడు.

545. గుప్తః (ఓం గుప్తాయ నమః)

గుప్తః = నిగూఢమైన ఉనికి గలవాడు.

546. చక్రగదాధరః (ఓం చక్రగదాధరాయ నమః)

చక్రగదాధరః = సుదర్శనమను చక్రమును, కౌమోదకీ యను గదను ధరించినవాడు.

58.తా) గొప్ప వరాహ రూపము ధరించినవాడు, వాక్కులచే తెలియబడువాడు, దివ్య గుణాలున్న మంచి సేన గలవాడు, బంగారు ఆభరణాలు ధరించినవాడు. గంభీరమై, గుప్తమై గ్రహించుటకు సాధ్యము కానివాడు, రహస్యముగా నుండువాడు, చక్రమును గదను ధరించినవాడు.

59.వేధా-స్స్వాంగో-ఽ(అ)జితః-కృష్ణో-దృఢ-స్సఙ్కర్షణో ఽచ్యుతః

- అనుభవములు కలిగించువాడు - పరికరములు కలిగినవాడు - ఓటమి నెరుగనివాడు - నల్లనివాడు - నిశ్చయమైనవాడు - సంకర్షణ అచ్యుత స్వరూపుడు -

547. వేధాః (ఓం వేదసే నమః)

వేధాః = సృష్టి చేయువాడు.

548. స్వాంగః (ఓం స్వాంగాయ నమః)

స్వాంగః = సృష్టి కార్యమును నిర్వహించుటకు అవసరమగు సాధన సామాగ్రి కూడా తానే అయినవాడు.

549. అజితః (ఓం అజితాయ నమః)

అజితః = ఎవనికి తలవొగ్గనివాడై జయింప వీలుకానివాడు.

550. కృష్ణః (ఓం కృష్ణాయ నమః)(చూడుము 57)

కృష్ణః = నీలమేఘశ్యాముడు.

551. దృఢః (ఓం దృఢాయ నమః)

దృఢః = చలించని స్వభావము కలవాడు.

552. సంకర్షణోచ్యుతః (ఓం సంకర్షణాచ్యుతాయ నమః)

సంకర్షణోచ్యుతః = విశ్వమంతయు ప్రళయకాలములో కదిలిపోయినను తాను ఏవిధమైన పరిణామము చెందనివాడు.

వరుణో-వారుణో-వృక్షః-పుష్కరాక్షో-మహామనాః॥(547-557)

- వరుణ దిక్పాలుడు - వరుణుని కుమార స్వరూపుడు (వసిష్టుడు, అగస్త్యుడు) - వృక్షాకారుడు, చెట్టువలె నీడనిచ్చువాడు, అశ్వత్థ వృక్షమువలె నుండి సంసారకారుడు - నీలి తామరలవంటి కళ్ళు కలవాడు - గొప్ప తలపులు కలవాడు -

553. వరుణః (ఓం వరుణాయ నమః)

వరుణః = తన కిరణములను ఉపసంహరించుకొను సాయంకాల సూర్యుడు.

554. వారుణః (ఓం వారుణాయ నమః)

వారుణః = వరుణుని కుమారులైన వశిష్ఠుడు మరియు అగస్త్యులుగా వ్యక్తమైనవాడు.

555. వృక్షః (ఓం వృక్షాయ నమః)

వృక్షః = భక్తులకు అనుగ్రహఛాయ నందించువాడు.

556. పుష్కరాక్షః (ఓం పుష్కరాక్షాయ నమః)(చూడుము 40)

పుష్కరాక్షః = ఆకాశమంతయు వ్యాపించినవాడు.

557. మహామనాః (ఓం మహామనసే నమః)

మహామనాః = గొప్ప మనస్సు కలవాడు.

59.తా) పరమాత్మను సృష్టికర్త తనకు తానే శరీరముగా గలవాడు, జయింప శక్యముకానివాడు, ఇంద్రియములకందని గొప్ప చిత్రమైన చీకటి అను అంతర్యామి. అన్నింటియందు నిలుచు బలం కలవాడు. జీవుని శరీరాలను నశింపచేసి తనలోనికి స్వీకరించువాడు. పొరపాటు అనునది లేనివాడు. నీటికి అధిపతియైనవాడు. వరుణునిగా, ఆయన కుమారుడైన భృగువుగా, విశ్వ వృక్షమును పుట్టించుటకు కారణమైనవానిగా, పద్మమునందలి దళములుగా, అందరియందు ఒక్కటిగాన్న మనస్సుగా భావించి ధ్యానించాలి.

60.భగవాన్-భగహా-ఉఉ(ఆ)నన్దీ-వనమాలీ-హలాయుధః

- సూర్యాంశములు కలిగియున్నవాడు - విభూతులను విరమింపచేయువాడు -
ఆనందము పొందియున్నవాడు- తులసిహారము ధరించువాడు - బలరామావతారుడు -

558. భగవాన్ (ఓం భగవతే నమః)

భగవాన్ = భగమను ఆరు లక్షణములు సమగ్రముగా యున్నవాడు.

559. భగహా (ఓం భగఘ్నే నమః)

భగహా = ప్రళయ సమయమున తన విభూతులను పోగొట్టువాడు.

560. ఆనందీ (ఓం ఆనందినే నమః)

ఆనందీ = ఆనందము నొసంగువాడు.

561. వనమాలీ (ఓం వనమాలినే నమః)

వనమాలీ = వైజయింతి అను వనమాలను ధరించినవాడు.

562. హలాయుధః (ఓం హలాయుధాయ నమః)

హలాయుధః = నాగలి ఆయుధముగా కలవాడు.

ఆదిత్యో- జ్యోతిరాదిత్యః- సహిష్ణు- ర్గతిసత్తమః॥(558-566)

- అదితి సంతానమైనవాడు - తేజోరాశులలో సూర్యస్వరూపుడు -
సహించువాడు - ఉత్తమమైన గతి స్వరూపుడు -

563. ఆదిత్యః (ఓం ఆదిత్యాయ నమః)(చూడుము 334)

ఆదిత్యః = అదితి యొక్క కుమారుడు. వామనుడు.

564. జ్యోతిరాదిత్యః (ఓం జ్యోతిరాదిత్యాయ నమః)

జ్యోతిరాదిత్యః = సూర్యునియందు తేజోరూపమై భాసిల్లువాడు.

565. సహిష్ణుః (ఓం సహిష్ణవే నమః)

సహిష్ణుః = ద్వంద్వములను సహించువాడు.

566. గతిసత్తమః (ఓం గతిసత్తమాయ నమః)

గతిసత్తమః = సర్వులకు గతియై ఉన్నవాడు.

60.తా) పరమాత్మ శక్తులను, మహిమలను గలవాడు, చీకటిని నశింప చేయువాడు. ఆనందము కలుగచేయువాడు. వనపుష్పములచే చేయబడిన మాల ధరించినవాడు. హలమను ఆయుధం ధరించినవాడు. అదితి యొక్క కుమారుడు. మిక్కిలి ప్రకాశవంతమైన కుమారుడై సృష్టినంతటిని భరించి సహించువాడు. సన్మార్గంలో నడచువారిలో అత్యంత ముఖ్యుడైనవాడు.

61.సుధన్వా – ఖణ్డపరశు – ర్దారుణో – ద్రవిణఃప్రదః।

– విల్లును చేపట్టిన మంచివాడు – పరశురామావతార స్వరూపుడు –
(చెడ్డవారికి) భీకర స్వరూపుడు – సిరిసంపదలనిచ్చు దైవము –

567. సుధన్వా (ఓం సుధన్వనే నమః)

సుధన్వా = శార్ఙ్గశారంగమను గొప్పధనువుని ధరించినవాడు.

568. ఖండ పరుశుః (ఓం ఖండపరశవే నమః)

ఖండ పరశుః = శత్రువులను ఖండించునట్టి గొడ్డలిని ధరించినవాడు.

569. దారుణః (ఓం దారుణాయ నమః)

దారుణః = దుష్టులైన వారికి భయమును కలిగించువాడు.

570. ద్రవిణప్రదః (ఓం ద్రవిణప్రదాయ నమః)

ద్రవిణప్రదః = భక్తులకు కావలిసిన సంపదలను ఇచ్చువాడు.

దివస్పృ- క్సర్వదృగ్వ్యాసో- వాచస్పతిరయోనిజః॥(567-573)

– ఆకసమంటిన వాడు – సర్వజ్ఞత్వమును విస్తరింపజేయువాడు –
తల్లి గర్భమునుండి పుట్టుక ఎరగనివాడు. విద్యానాథుడు –

571. దివః స్పృక్ (ఓం దివస్పృశే నమః)

దివః స్పృక్ = దివిని అంటియున్నవాడు.

572. సర్వదృగ్వ్యాసః (ఓం సర్వదృగ్వ్యాసాయ నమః)

సర్వదృగ్వ్యాసః = సమస్తమైన జ్ఞానములను వ్యాపింపచేయు వ్యాసుడు.

573. వాచస్పతి రయోనిజః (ఓం వాచస్పతయేఅయోనిజాయ నమః)

వాచస్పతి రయోనిజః = విద్యలకు పతి, మరియు మాతృగర్భమున జన్మించనివాడు.

61.తా) గొప్ప ధనుస్సు ధరించినవాడు. విరిగిన గొడ్డలిని ధరించి భయంకరముగా నున్నను సంపదలనిచ్చువాడు. విద్యులోకాన్ని అంటే కాంతిలోకాన్ని స్పృశించి సమస్తమును చూచువాడు. జ్ఞానులను వ్యాపింపజేయువాడు. వాక్కునకు, భాషకు అధిపతియైనవాడు (వ్యాసుడు). స్త్రీ గర్భమునందు పుట్టనివాడు.

62.త్రిసామా- సామగ- స్సామ- నిర్వాణం- భేషజం- భిషక్।

– మూడు ఉపాయములు తానైనవాడు – శాంతి మార్గమునవలంబించువాడు – సామవేద పాఠమైనవాడు – పరమసుఖము – ఔషధాకారుడు – వైద్యస్వరూపుడు –

574. త్రిసామా (ఓం త్రిసామ్నే నమః)

త్రిసామా = మూడు సామ మంత్రములచే స్తుతించబడువాడు.

575. సామగః (ఓం సామగాయ నమః)

సామగః = సామగానము చేయు ఉద్గాత కూడా తానే అయినవాడు.

576. సామ (ఓం సామ్నే నమః)

సామ = సామవేదము తానైనవాడు.

577. నిర్వాణమ్ (ఓం నిర్వాణాయ నమః)

నిర్వాణమ్ = సమస్త దుఃఖ విలక్షణమైన పరమానంద స్వరూపుడు.

578. భేషజం (ఓం భేషజాయ నమః)

భేషజం = భవరోగమును నివారించు దివ్యౌషధము తానైనవాడు.

579. భిషక్ (ఓం భిషజే నమః)

భిషక్ = భవరోగమును నిర్మూలించు వైద్యుడు.

సన్న్యాసకృ-చ్ఛమ-శ్శాన్తో-నిష్ఠా-శాన్తిః-పరాయణమ్॥ (574-585)

– కార్యకర్మలను త్యజింపజేయువాడు – కామక్రోధాదులుజ్జగించినవాడు – శాంతిసంపన్నుడు – శ్రద్ధాస్వరూపుడు – ప్రసన్న స్వరూపుడు – ఆఖరుమెట్టుగా నున్నవాడు –

580. సన్న్యాసకృత్ (ఓం సన్న్యాసకృతే నమః)

సన్న్యాసకృత్ = సన్యాస వ్యవస్థను ఏర్పరచినవాడు.

581. శమః (ఓం శమాయ నమః)

శమః =శాంత స్వరూపమైనవాడు.

582. శాంతః (ఓం శాంతాయ నమః)

శాంతః = శాంతి స్వరూపుడు.

583. నిష్ఠా (ఓం నిష్ఠాయై నమః)

నిష్ఠా = ప్రళయ కాలమున సర్వజీవులకు లయస్థానమైనవాడు.

584. శాంతిః (ఓం శాంత్యై నమః)

శాంతిః = శాంతి స్వరూపుడు.

585. పరాయణమ్ (ఓం పరాయణాయ నమః)

పరాయణమ్ = పరమోత్కృష్ట స్థానము.

62.తా) మూడు విధములైన సామములచేత ప్రశంసింపబడువాడు. స్వయంగా సామవేదగానము చేయువాడు. తాను సామవేదరూపంగా నున్నవాడు. ఆయనే నిర్వాణము మరియు చికిత్సకుడు. సన్న్యాసమును కలిగించువాడు. సంయమము కలవాడు. శాంతి కలవాడు. దీక్ష కలవాడు. శాంతి రూపుడు. పునరావృత్తి లేని (ఉత్కృష్ట) స్థానము కలవాడు.

63.శుభాంగ- శ్శాన్తిద- స్రష్టా- కుముదః- కువలేశయః।

– మంగళకరమైన భాగములు కలవాడు – శాంతినిచ్చువాడు – సృష్టికర్త –
ఎట్టకలువ ఆకారుడు – భూమి పై విశ్రమించువాడు –

586. శుభాంగః (ఓం శుభాంగాయ నమః)

శుభాంగః = మనోహరమైన రూపము గలవాడు.

587. శాంతిదః (ఓం శాంతిదాయ నమః)

శాంతిదః = శాంతిని ప్రసాదించువాడు.

588. స్రష్టా (ఓం స్రష్ట్రే నమః)

స్రష్టా = సృష్ట్యారంభమున జీవులందరిని ఉత్పత్తి చేసినవాడు.

589. కుముదః (ఓం కుమదాయ నమః)

కుముదః = కు అనగా భూమి, ముద అనగా సంతోషము. భూమి యందు సంతోషించువాడు.

590. కువలేశయః (ఓం కువలేశయాయ నమః)

కువలేశయః = భూమిని చుట్టియున్న సముద్రమునందు శయనించువాడు.

గోహితో-గోపతి-ర్గోప్తా-వృషభాక్షో-వృషప్రియః॥(586-595)

- భూమికి మంచి చేయువాడు - గ్రహాదులకు అధిపతి - జగద్రక్షకుడు - ధర్మదృష్టి కలిగియున్నవాడు - ధర్మ ప్రియుడు -

591. గోహితః (ఓం గోహితాయ నమః)

గోహితః = భూమికి హితము చేయువాడు.

592. గోపతిః (ఓం గోపతయే నమః)(చూడుము 495)

గోపతిః = భూదేవికి భర్తయైనవాడు.

593. గోప్తా (ఓం గోప్త్రే నమః)(చూ.. 496)

గోప్తా = జగత్తును రక్షించువాడు.

594. వృషభాక్షః (ఓం వృషభాక్షాయ నమః)

వృషభాక్షః = ధర్మదృష్టి కలవాడు.

595. వృషప్రియః (ఓం వృషప్రియాయ నమః)

వృషప్రియః = ధర్మమే ప్రియముగా గలవాడు.

63.తా) శుభమైన అవయవ నిర్మాణము కలవాడు. శాంతిని కలిగించువాడు - సృష్టించువాడు. భూలోకమునకు సంతోషము కలిగించువాడు. భూగోళమంతయు శయనించువాడు. గోవులకు హితము కోరువాడు. భూభారము వహించువాడు. జగములను గుప్తముగా నుంచి రక్షించువాడు. వర్షించు కన్నులు కలవాడు. ధర్మప్రియుడు.

64.అనివర్తీ - నివృత్తాత్మా - సంక్షేప్తా - క్షేమకృ - చ్ఛివః

- వెనుకాడనివాడు - ప్రాపంచికముల నుండి మరల్చబడిన మనస్సు గలవాడు - చక్కగా అమర్చువాడు - శుభములను చేకూర్చువాడు - శివుని రూపము గలవాడు -

596. అనివర్తీ (ఓం అనివర్తినే నమః)

అనివర్తీ = ధర్మ మార్గమున ఎన్నడూ వెనుకకు మఱలని వాడు.

597. నివృత్తాత్మా (ఓం నివృత్తాత్మనే నమః)(చూ.. 229)

నివృత్తాత్మా = నియమింపబడిన మనసు గలవాడు.

598. సంక్షేప్తా (ఓం సంక్షేప్త్రే నమః)

సంక్షేప్తా = జగత్తును ప్రళయకాలమున సూక్ష్మము గావించువాడు.

599. క్షేమకృత్ (ఓం క్షేమకృతే నమః)

క్షేమకృత్ = క్షేమమును గూర్చువాడు.

600. శివః (ఓం శివాయ నమః)(చూ.. 27)

శివః = తనను స్మరించు వారలను పవిత్రము చేయువాడు.

శ్రీవత్సవక్షాః- శ్రీవాసః- శ్రీపతిః- శ్రీమతాంవరః॥(596-604)

- శ్రీవత్సమణిని రొమ్ముమీద కలవాడు - లక్ష్మీదేవికి వాసమైనవాడు -

సిరికి పెనిమిటి - సిరిసంపదలు కలిగియున్నవారలలో మేటి -

601. శ్రీవత్సవక్షా (ఓం శ్రీ వత్సవక్షసే నమః)

శ్రీవత్సవక్షా = శ్రీ వత్సమనెడి చిహ్నమును వక్షస్థలమున ధరించినవాడు.

602. శ్రీ వాసః (ఓం శ్రీ వాసాయ నమః)

శ్రీ వాసః = వక్షస్థలమున లక్ష్మీదేవికి వాసమైనవాడు.

603. శ్రీపతిః (ఓం శ్రీ పతయే నమః)

శ్రీపతిః = లక్ష్మీదేవికి భర్తయైనవాడు.

604. శ్రీమతాంవరాః (ఓం శ్రీ మతాంవరాయ నమః)

శ్రీమతాంవరాః = శ్రీమంతులైన వారిలో శ్రేష్ఠుడు.

64.తా) ధర్మమును విస్మరింపక, కర్మలయందు చిక్కుకొనిన ఆత్మ కలిగి, సంఘటనలు, వస్తువులు సమకూర్చువాడు. భక్తులకు క్షేమము కలిగించు మంగళప్రదుడు. శ్రీవత్సమును వక్షస్థలమున గలవాడై, ధనమునకు నిలయలమైనవాడు. లక్ష్మీపతి అయినవాడు. శ్రీమంతులలో శ్రేష్ఠుడు.

65.శ్రీద - శ్రీశః - శ్రీనివాసః - శ్రీనిధి - శ్రీవిభావనః।

- సిరిసంపదలను అనుగ్రహించువాడు - సిరిసంపదలకు ప్రభువు -

ఆది ఆకృతికి ఉనికి - ఆదిలక్ష్మి నిక్షేపముగా నున్నవాడు - సిరిసంపదలను పంచువాడు -

605. శ్రీ దః (ఓం శ్రీ దాయ నమః)

శ్రీ దః = భక్తులకు సిరిని గ్రహించువాడు.

606. శ్రీ శః (ఓం శ్రీ శాయ నమః)

శ్రీశః = శ్రీ దేవికి నాధుడైనవాడు.

607. శ్రీనివాసః (ఓం శ్రీ నివాసాయ నమః)(చూ.. 183)

శ్రీనివాసః = ఆధ్యాత్మిక ఐశ్వర్యవంతులైనవారి హృదయముల యందు వసించువాడు.

608. శ్రీ నిధిః (ఓం శ్రీ నిధయే నమః)

శ్రీ నిధిః = ఐశ్వర్య నిధి.

609. శ్రీ విభావనః (ఓం శ్రీ విభావనాయ నమః)

శ్రీ విభావనః = సిరులను పంచువాడు.

శ్రీధర-శ్రీకర-శ్శ్రేయః-శ్రీమాన్-లోకత్రయాశ్రయః॥ (605-614)

- శ్రీదేవిని సగర్వముగా చూపువాడు - సిరిసంపదలను కలుగచేయువాడు - శ్రేయమే తన స్వరూపముగా కలవాడు - వైభవోపేతుడు - ముల్లోకములకు ఆశ్రయుడు -

610. శ్రీ ధరః (ఓం శ్రీ ధరాయ నమః)

శ్రీ ధరః = శ్రీదేవిని వక్షస్థలమున ధరించినవాడు.

611. శ్రీ కరః (ఓం శ్రీ కరాయ నమః)

శ్రీకరః = శుభముల నొసగువాడు.

612. శ్రేయః (ఓం శ్రేయసే నమః)

శ్రేయః = మోక్ష స్వరూపుడు.

613. శ్రీమాన్ (ఓం శ్రీమతే నమః)(చూ. 22,178,220)

శ్రీమాన్ = సర్వ విధములైన ఐశ్వర్యములు గలవాడు.

614. లోకత్రయాశ్రయః (ఓం లోకత్రయాశ్రయాయ నమః)

లోకత్రయాశ్రయః = ముల్లోకములకు ఆశ్రయమైనవాడు.

65.తా) భక్తులకు ధనమిచ్చి, దానికి అధిపతియై, నివాసమైనవాడు. సంపదకు మూలమై సంపదను అనేకవిధాలుగా భావనచేయువాడు. ఇతరులకు సంపదను కలిగించుచూ దానిని ధరించువాడు. లక్ష్మీవంతుడై, ఇతరులకు హితము కూర్చువాడు. మూడు లోకములకు ఆశ్రయమైనవాడు.

66.స్వక్ష - స్స్వఙ్గ - శ్శతానన్దో - నన్ది - ర్జ్యోతిర్గణేశ్వరః।

- అందమైన కన్నులు కలవాడు - అందమైన అంగములు కలవాడు - అనేక రకముల ఆనందములను (ఉపాధిజన్యము) కలిగి యున్నవాడు - నంది స్వరూపుడు - స్వయంప్రకాశకములైన అసంఖ్యాక జ్యోతిర్గణములకు ఈశ్వరుడు -

615. స్వక్షః (ఓం స్వక్షాయ నమః)

స్వక్షః = చక్కని కన్నులు కలవాడు.

616. స్వంగః (ఓం స్వంగాయ నమః)(చూ.. 548)

స్వంగః = చక్కని అంగములు కలవాడు.

617. శతానందః (ఓం శతానందాయ నమః)

శతానందః = అసంఖ్యాకమైన ఉపాధుల ద్వారా ఆనందించువాడు.

618. నందిః (ఓం నందయే నమః)

నందిః = పరమానంద స్వరూపుడు.

619. జ్యోతిర్గణేశ్వరః (ఓం జ్యోతిర్గణేశ్వరాయ నమః)

జ్యోతిర్గణేశ్వరః = జ్యోతిర్గణములకు ప్రభువు.

విజితాత్మా-విధేయాత్మా-సత్కీర్తి-శ్ఛిన్నసంశయః॥(615-623)

- జయింపబడిన మనస్సు కలవాడు - భక్తికి ఎల్లప్పుడు విధేయుడై యున్నవాడు - మంచి యశస్సు కలిగియున్నవాడు - సంశయములను తెగగొట్టువాడు -

620. విజితాత్మ (ఓం విజితాత్మనే నమః)

విజితాత్మ = మనస్సును జయించువాడు.

621. విధేయాత్మా (ఓం విధేయాత్మనే నమః)

విధేయాత్మా = సదా భక్తులకు విధేయుడు.

622. సత్కీర్తిః (ఓం సత్కీర్తయే నమః)

సత్కీర్తిః సత్యమైన యశస్సు గలవాడు.

623. ఛిన్నసంశయః (ఓం ఛిన్నసంశయాయ నమః)

ఛిన్నసంశయః = సంశయములు లేనివాడు.

66.తా) చక్కని అవయవములు, నేత్రములు కలవాడు. నూరు విధాలుగా ఆనందము కలిగించు ఆనందరూపుడు. అన్నింటియందు కాంతియున్న గణముల కధిపతియై. ఆత్మను జయించి ఆత్మచే అన్నింటిని లోబరుచుకొనువాడు. మంచి పేరు కలిగి సందేహములు నశించినవాడు.

67. ఉదీర్ణ - స్సర్వతశ్చక్షు - రనీశ - శ్శాశ్వతస్థిరః।

- గొప్ప పొగడ్త పొందినవాడు - అంతటా కన్నులు కలిగియున్నవాడు - వేరుప్రభువు లేనివాడు - ఎల్లప్పుడు నిలకడ కలవాడు -

624. ఉదీర్ణః (ఓం ఉదీర్ణాయ నమః)

ఉదీర్ణః = సర్వ జీవుల కంటెను ఉత్కృష్టుడు.

625. సర్వతశ్చక్షుః (ఓం సర్వతశ్చక్షుషే నమః)

సర్వతశ్చక్షుః = అంతటను నేత్రములు గలవాడు.

626. అనీశః (ఓం అనీశాయ నమః)

అనీశః = తనకు ప్రభువు గాని, నియామకుడు గాని లేనివాడు.

627. శాశ్వతస్థిరః (ఓం శాశ్వతస్థిరాయ నమః)

శాశ్వతస్థిరః = శాశ్వతుడు, స్థిరుడు.

భూశయో-భూషణో-భూతి-ర్విశోక-శ్శోకనాశనః॥(624-632)

- భూమిమీద పండుకొనువాడు (శ్రీరామావతారమున దర్భశయనుడు) - అలంకారమైన వాడు - సత్తా స్వరూపుడు - శోకరహితుడు - శోకము నశింపచేయువాడు -

628. భూశయః (ఓం భూశయాయ నమః)

భూశయః = భూమిపై శయనించువాడు.

629. భూషణః (ఓం భూషణాయ నమః)

భూషణః = తానే భూభరణము, అలంకారము అయినవాడు.

630. భూతిః (ఓం భూతయే నమః)

భూతిః = సర్వ ఐశ్వర్యములకు నిలయమైనవాడు.

631. విశోకః (ఓం విశోకాయ నమః)

విశోకః = శోకము లేనివాడు.

632. శోకనాశనః (ఓం శోకనాశనాయ నమః)

శోకనాశనః = భక్తుల శోకములను నశింపచేయువాడు.

67.తా) పరమాత్ముడు పైకి ప్రకాశించుచు, అన్నింటినీ చూచుచూ, తనకు పైన మరియొకడు లేక, శాశ్వతుడై, స్థిరముగానుండి, భూమియందు శయనించి, భూమికి ఆభరణమై, వైభవము కలిగించుచూ, దుఃఖమునకు అతీతుడై, దుఃఖ నిర్మూలనము చేయువాడు.

68.అర్చిష్మా-నర్చితః-కుమ్భో-విశుద్ధాత్మా-విశోధనః।(633-641)

– ప్రకాశ స్వరూపుడు – పూజింప బడువాడు – కుంభరాశి స్వరూపుడు –
పరిశుద్ధ స్వభావుడు – (పాపులను) పరిశుద్ధము చేయువాడు –

633. అర్చిష్మాన్ (ఓం అర్చిష్మతే నమః)

అర్చిష్మాన్ = తేజోరూపుడు

634. అర్చితః (ఓం అర్చితాయ నమః)

అర్చితః = సమస్త లోకములచే పూజింపబడువాడు.

635. కుంభః (ఓం శ్రీకుంభాయ నమః)

కుంభః = సర్వము తనయందుండువాడు.

636. విశుద్ధాత్మా (ఓం విశుద్ధాత్మనే నమః)

విశుద్ధాత్మా = పరిశుద్ధమైన ఆత్మ స్వరూపుడు.

637. విశోధనః (ఓం విశోధనాయ నమః)

విశోధనః = తనను స్మరించు వారి పాపములను నశింపచేయువాడు.

అనిరుద్ధో-ఽ(అ)ప్రతిరథః-ప్రద్యుమ్నో-ఽ(అ)మితవిక్రమః॥

– అహంకార స్వరూపుడు – ఎదురులేని పరాక్రమశాలి –
మానస ప్రకాశరూపుడు – విస్తారమైన పాద విక్షేపము కలవాడు –

638. అనిరుద్ధః (ఓం అనిరుద్ధాయ నమః)(చూ.. 185)

అనిరుద్ధః = శత్రువులచే అడ్డగింపబడనివాడు.

639. అప్రతిరథః (ఓం అప్రతిరథాయ నమః)

అప్రతిరథః = తన నెదుర్కొను ప్రతిపక్షము లేని పరాక్రమవంతుడు.

640. ప్రద్యుమ్నః (ఓం ప్రద్యుమ్నాయ నమః)

ప్రద్యుమ్నః = విశేష ధనము కలవాడు.

641. అమిత విక్రమః (ఓం అమితవిక్రమాయ నమః)(చూ.. 516)

అమిత విక్రమః = విశేష పరాక్రమము గలవాడు.

68.తా) తేజశ్శాలి. పూజ్యుడు. కుంభరాశియందు వ్యక్తమగువాడు, అతి నిర్మల ఆత్మరూపమున తెలుసుకొన శక్యుడు – ఆత్మలను శోధించుచూ, నిరోధించుటకు శక్యముకాని సృష్టియను రూపముగా, ఎదురులేని రథము కలవానిగా, సృష్టిగా ప్రకాశించుచున్న రూపమైన వానిగా, మిక్కిలి పరాక్రమము కలవాడు.

69. కాలనేమినిహా – శౌరిః – శూరి – శ్శూరజనేశ్వరః।

– కాలనేమిని చంపినవాడు – వీరుడు –

శూరసేనుని వంశమువాడు – శూరజనాధిపతి –

642. కాలనేమినిహా (ఓం కాలనేమినిహాయ నమః)

కాలనేమినిహా = కాలనేమి యను రాక్షసుని వధించినవాడు.

643. శౌరిః (ఓం శౌరయే నమః)

శౌరిః = శూరుడను వాడి వంశమున పుట్టినవాడు.

644. శూరః (ఓం శూరాయ నమః)(చూ.. 340)

శూరః = శూరత్వము గలవాడు.

645. శూరజనేస్వరః (ఓం శూరజనేశ్వరాయ నమః)

శూరజనేస్వరః = శూరులలో శ్రేష్ఠుడు.

త్రిలోకాత్మా–త్రిలోకేశః–కేశవః–కేశిహా–హరిః॥(642–650)

– మూడు లోకములకు అంతర్యామియైనవాడు – మూడు లోకములకు అధినేత –

సుందరమగు కేశములు కలవాడు – కేశియను రాక్షసుని పరిమార్చినవాడు –

పాపములను హరింప చేయువాడు –

646. త్రిలోకాత్మా (ఓం త్రిలోకాత్మనే నమః)

త్రిలోకాత్మా = త్రిలోకములకు ఆత్మయైనవాడు.

647. త్రిలోకేశః (ఓం త్రిలోకేశాయ నమః)

త్రిలోకేశః = మూడు లోకములకు ప్రభువు.

648. కేశవః (ఓం కేశవాయ నమః)(చూ.. 23)

కేశవః = పొడవైన కేశములు గలవాడు.

649. కేశిహా: (ఓం కేశిఘ్నే నమః)

కేశిహా: = కేశి యను రాక్షసుని చంపినవాడు.

650. హరిః (ఓం హరయే నమః)

హరిః = అజ్ఞాన జనిత సంసార దుఃఖమును సమూలముగా అంతమొందించువాడు.

69.తా) కాలనేమి అను అసురుణ్ణి సంహరించినవాడు. ప్రాణులకు ప్రభువై ప్రకాశించు నాయకుడు. శౌర్యాది పరాక్రమవంతుడు. ఆయన త్రిజగములకు ఆత్మ మరియు ప్రభువు. కిరణములే తన కేశములైనవాడు. కేశియను అసురుణ్ని వధించినవాడు. చెడును, పాపమును నాశనము చేయువాడు.

70.కామదేవః-కామపాలః-కామీ-కాన్తః-కృతాగమః। (651-660)

- కోరికలతో ఆడుకొనువాడు - ధర్మానికి విరుద్ధముకాని కామమును పోషించువాడు - కోరికలు కలవాడు - కాంతి రూపుడు - వేదములు రచించినవాడు -

651. కామదేవః (ఓం కామదేవాయ నమః)

కామదేవః = చతుర్విధ పురుషార్థములను కోరువారిచే పూజింపబడువాడు.

652. కామపాలః (ఓం కామపాలాయ నమః)

కామపాలః = భక్తులు తననుండి పొందిన పురుషార్థములను చక్కగా ఉపయోగపడునట్లు చూచువాడు.

653. కామీ (ఓం కామినే నమః)

కామీ = సకల కోరికలు సిద్ధించినవాడు.

654. కాంతః (ఓం కాంతాయ నమః)(చూ.. 296)

కాంతః = రమణీయ రూపధారియైన వాడు.

655. కృతాగమః (ఓం కృతాగమాయ నమః)

కృతాగమః = శ్రుతి, స్మృతి ఇత్యాది శాస్త్రములు రచించినవాడు.

అనిర్దేశ్యవపుః-విష్ణుః-వీరో-ఽ(అ)నంతో-ధనంజయః॥

- చూసి చెప్పుటకు అలవికాని రూపములు కలవాడు - అంతటా నిండియున్నవాడు - కర్మవీరుడు - అంతము లేనివాడు - అర్జునరూపుడు -

656. అనిర్దేశ్యవపుః (ఓం అనిర్దేశ్యవపుసే నమః)(చూ.. 177)

అనిర్దేశ్యవపుః = నిర్దేశించి, నిర్వచించుటకు వీలుకానివాడు.

657. విష్ణుః (ఓం విష్ణవే నమః)(చూ.. 2,258)

విష్ణుః = భూమ్యాకాశాలను వ్యాపించినవాడు.

658. వీరః (ఓం వీరాయ నమః)(చూ.. 643)

వీరః = వీ ధాతువుచే సూచించు కర్మలచే నిండియున్నవాడు.

659. అనంతః (ఓం అనంతాయ నమః)

అనంతః = సర్వత్రా, సర్వకాలములందు ఉండువాడు.

660. ధనంజయః (ఓం ధనంజయాయ నమః)

ధనంజయః = ధనమును జయించినవాడు.

70.తా) కోరికలకు అధిదేవత. కోరికలపై ఆధిపత్యము కలిగి కోరికలను పాలించువాడు. కోరబడనివాడు. సుందర స్వరూపము గలవాడు. శ్రుతి, స్మృతి తదితర శాస్త్రాగమములను రచించినవాడు. పుట్టుక వగైరా గమనించుటకు అసాధ్యుడు. సర్వవ్యాప్తి. వీరుడు. అనంతుడను కాలసర్పముగా, ధనమును జయించినవాడు.

71.బ్రహ్మణ్యో-బ్రహ్మకృ-ద్బ్రహ్మ-బ్రహ్మ-బ్రహ్మవివర్ధనః। (661-670)

- బ్రహ్మకు పూజాపాత్రుడు - బ్రహ్మను సృజించినవాడు - సృష్టికర్త అయిన దేవుడు - ప్రపంచ స్వరూపుడు - ప్రపంచమును వృద్ధి చేయువాడు -

661. బ్రహ్మణ్యః (ఓం బ్రహ్మణ్యాయ నమః)

బ్రహ్మణ్యః = బ్రహ్మను అభిమానించువాడు.

662. బ్రహ్మకృత్ (ఓం బ్రహ్మకృతే నమః)

బ్రహ్మకృత్ = తపస్సు మొదలైనవిగా తెలియజేయుబడిన బ్రహ్మకు తానే కర్త అయినవాడు.

663. బ్రహ్మ (ఓం బ్రహ్మణే నమః)

బ్రహ్మ = బ్రహ్మదేవుని రూపమున తానే సృష్టిచేయువాడు.

664. బ్రహ్మ (ఓం బ్రాహ్మణే నమః)

బ్రహ్మ = బ్రహ్మ అనగా పెద్దదని అర్థము.

665. బ్రహ్మవివర్ధనః (ఓం బ్రహ్మవివర్ధనాయ నమః)

బ్రహ్మవివర్ధనః = తపస్సు మొదలైనవానిని వృద్ధి నొందించువాడు.

బ్రహ్మవి-ద్బ్రాహ్మణో-బ్రహ్మీ-బ్రహ్మజ్ఞో-బ్రాహ్మణప్రియః॥

- బ్రహ్మమెరిగినవాడు - బ్రహ్మజ్ఞానము పొందినవాడు - బ్రహ్మను తనయందు కలవాడు - వేదముల నెరిగినవాడు - బ్రహ్మజ్ఞానులకు ప్రియుడు -

666. బ్రహ్మవిత్ (ఓం బ్రహ్మవిదే నమః)

బ్రహ్మవిత్ = బ్రహ్మమును చక్కగా తెలిసినవాడు.

667. బ్రాహ్మణః (ఓం బ్రాహ్మణాయ నమః)

బ్రాహ్మణః = వేదజ్ఞానమును ప్రబోధము చేయువాడు.

668. బ్రహ్మీ (ఓం బ్రహ్మిణే నమః)

బ్రహ్మీ = తపస్యాది బ్రహ్మము తనకు అంగములై భాసించువాడు.

669. బ్రహ్మజ్ఞః (ఓం బ్రహ్మజ్ఞాయ నమః)

బ్రహ్మజ్ఞః = వేదములో తన స్వరూపమని తెలిసికొనిన వాడు.

670. బ్రాహ్మణప్రియః (ఓం బ్రాహ్మణ ప్రియాయ నమః)

బ్రాహ్మణప్రియః = బ్రహ్మజ్ఞానులైన వారిని ప్రేమించువాడు.

71.తా) బ్రహ్మ అను సంజ్ఞ గలవాటికి హితము కలిగించుచూ, వాటి నిర్మాణము చేస్తూ, సృష్టికర్తగా అంతటా వ్యాప్తి చెందువానిగా, జ్ఞానము వివరించువానిగా బ్రహ్మను తెలిసినవానిగా అయివున్నాడు. బ్రాహ్మన రూపంతో ప్రజలకు వేదార్థాన్ని తెలుపువాడు. బ్రాహ్మణున్ని కుమారునిగా పొందినవాడు. తన రూపమైన వేదాలను సమగ్రంగా తెలిసినవాడు. బ్రాహ్మణులకు ఇష్టమైనవాడు.

72.మహాక్రమో - మహాకర్మా - మహాతేజా - మహోరగః

- క్రమబద్ధమైన మహానుభావుడు - గొప్ప పనులను చేయు మహనీయుడు -
గొప్ప ప్రకాశమైన తేజోనిధి- గొప్ప ఉరగ స్వరూపుడు -

671. మహాక్రమః (ఓం మహాక్రమాయ నమః)

మహాక్రమః = గొప్ప పద్ధతి గలవాడు.

672. మహాకర్మా (ఓం మహాకర్మణే నమః)

మహాకర్మా = గొప్ప కర్మను ఆచరించువాడు.

673. మహాతేజాః (ఓం మహాతేజసే నమః)

మహాతేజాః = గొప్ప తేజస్సు గలవాడు.

674. మహోరగః (ఓం మహోరగాయ నమః)

మహోరగః = గొప్ప సర్ప స్వరూపుడు.

మహాక్రతు-ర్మహాయజ్వా-మహాయజ్ఞో-మహాహవిః॥ (671-678)

- గొప్ప సంకల్పము కలవాడు - గొప్ప యాగములు చేయువాడు -
యజ్ఞ స్వరూపుడైన గొప్పవాడు - యజ్ఞములలోని హవిస్సు స్వరూపుడు -

675. మహాక్రతుః (ఓం మహాక్రతవే నమః)

మహాక్రతుః = గొప్ప యజ్ఞ స్వరూపుడు.

676. మహాయజ్వా (ఓం మహాయజ్వనే నమః)

మహాయజ్వా = విశ్వ శ్రేయమునకై అనేక యజ్ఞములు నిర్వహించినవాడు.

677. మహాయజ్ఞః (ఓం మహాయజ్ఞాయ నమః)

మహాయజ్ఞః = గొప్ప యజ్ఞ స్వరూపుడు.

678. మహాహవిః (ఓం మహాహవిషే నమః)

మహాహవిః = యజ్ఞములోని హోమసాధనములు, హోమద్రవ్యములు అన్నిటి స్వరూపుడు.

72.తా) పరమాత్మను గొప్ప అడుగులు వేయువానిగా, గొప్ప కర్మగలవానిగా, గొప్ప తేజస్సుగా, గొప్ప సర్పముగా, గొప్ప యజ్ఞముగా, గొప్ప యజ్ఞకర్తగా, గొప్ప క్రతువుగా, క్రియా నిర్వాహకునిగా, గొప్ప హవిస్సుగా భావించి, ధ్యానించాలి.

73. స్తవ్య–స్తవప్రియ–స్తోత్రం–స్తుతి–స్తోతా–రణప్రియః

– స్తుతింపదగువాడు – స్తుతి ప్రియుడు – స్తోత్ర స్వరూపుడు – స్తుతించు ప్రక్రియ తానే ఐనవాడు – స్తుతి చేయువాడు – దుష్టులపై రణము చేయువాడు –

679. స్తవ్యః (ఓం స్తవ్యాయ నమః)

స్తవ్యః = సర్వులచే స్తుతించబడువాడు.

680. స్తవప్రియః (ఓం స్తవప్రియాయ నమః)

స్తవప్రియః = స్తోత్రములయందు ప్రీతి కలవాడు.

681. స్తోత్రం (ఓం స్తోత్రాయ నమః)

స్తోత్రం = స్తోత్రం కూడా తానే అయినవాడు.

682. స్తుతిః (ఓం స్తుతయే నమః)

స్తుతిః = స్తవనక్రియ కూడా తనే అయినవాడు.

683. స్తోతా (ఓం స్తోత్రే నమః)

స్తోతా = స్తుతించు ప్రాణి కూడా తానే అయినవాడు.

684. రణప్రియః (ఓం రణప్రియాయ నమః)

రణప్రియః = యుద్ధమునందు ప్రీతి కలవాడు.

పూర్ణః–పూరయితా–పుణ్యః–పుణ్యకీర్తి–రనామయః॥ (679-689)

– అన్నిటిలో నిండినవాడు – పూరించువాడు – పుణ్య స్వరూపుడు – పుణ్యమిచ్చు కీర్తి కలిగి యున్నవాడు – రోగము లేనివాడు –

685. పూర్ణః (ఓం పూర్ణాయ నమః)

పూర్ణః = సర్వము తనయందే గలవాడు.

686. పూరయితా (ఓం పూరయిత్రే నమః)

పూరయితా = తన నాశ్రయించిన భక్తులను శుభములతో నింపువాడు.

687. పుణ్యః (ఓం పుణ్యాయ నమః)

పుణ్యః = పుణ్య స్వరూపుడు.

688. పుణ్యకీర్తిః (ఓం పుణ్యకీర్తయే నమః)

పుణ్యకీర్తిః = పవిత్రమైన కీర్తి గలవాడు.

689. అనామయః (ఓం అనామయాయ నమః)

అనామయః = ఏవిధమైన భౌతిక, మానసిక వ్యాధులు దరిచేరనివాడు.

73.తా) పరమాత్ముడు పొగడదగినవాడు. ప్రార్థింపబడువాడు - ప్రార్థించుట - ప్రార్థన అను మూడు తానే అయినవాడు. యుద్ధమును ఇష్టపడువాడు - మరియు పూర్ణత్వముగా నిండి నిండుటకు కారకుడైనవాడు. పుణ్యమే తన రూపమై, కీర్తి కలిగించువాడు. అవయవ లోపం లేనివాడు.

74. మనోజవ - స్తీర్థకరో - వసురేతా - వసుప్రదః।

- మనోవేగము కలిగియున్నవాడు - తన ఉనికిచేత పవిత్రము చేయువాడు - తేజోరూపమైన రేతస్సు కలవాడు - భాగ్య ప్రదాత -

690. మనోజవః (ఓం మనోజవాయ నమః)

మనోజవః = మనసు వలె అమిత వేగము కలవాడు.

691. తీర్థకరః (ఓం తీర్థకరాయ నమః)

తీర్థకరః = సకల విద్యలను రచించినవాడు.

692. వసురేతాః (ఓం వసురేతసే నమః)

వసురేతాః = బంగారము వంటి వీర్యము గలవాడు.

693. వసుప్రదః (ఓం వసుప్రియాయ నమః)

వసుప్రదః = ధనమును ఇచ్చువాడు.

వసుప్రదో-వాసుదేవో-వసు-ర్వసుమనా-హవిః॥(690-698)

- మోక్షప్రదాత - భూతత్వము, దేవత్వము కలిగియున్నవాడు - కిరణ స్వరూపుడు - కోరదగిన మనస్సు కలవాడు - హోమార్పణము -

694. వసుప్రదః (ఓం వసుప్రదాయ నమః)

వసుప్రదః = మోక్షప్రదాత

695. వాసుదేవః (ఓం వాసుదేవాయ నమః)(చూ.. 332)

వాసుదేవః = వాసుదేవునకు కుమారుడు.

696. వసుః (ఓం వసవే నమః)(చూ.. 104,270)

వసుః = సర్వులకు శరణ్యమైనవాడు.

697. వసుమనాః (ఓం వసుమనసే నమః)(చూ.. 105)

వసుమనాః = సర్వత్ర సమమగు మనస్సు గలవాడు.

698. హవిః (ఓం హవిషే నమః)

హవిః = తానే హవిస్స్వరూపుడైన వాడు.

74.తా) నారాయణుని మనస్సునందలి వేగంగా, మనస్సునందలి బంధములను తొలగించువానిగా, సృష్టిబీజముగా, సంపద కలిగించువానిగా, తన సాన్నిధ్యము వలన సంపదనిచ్చువానిగా, జీవుల ప్రవర్తన యను రూపమున వ్యక్తమగువానిగా, సకల భూతాలలో వసించి, వాని మనస్సులో సమానంగా వసించువానిగా,అర్పణచేయబడే హవిస్సు బ్రహ్మగా భావించి ధ్యానించాలి.

75.సద్గతి- స్సత్కృతి- స్సత్తా- సద్భూతి- స్సత్పరాయణః।

- పరమోన్నతబుద్ధి కలవాడు - సత్కార్యరూపుడు - ఉనికి పట్టయైనవాడు -
సిద్ధులలోని సద్భావము - మంచివారియందాసక్తి కలవాడు -

699. సద్గతిః (ఓం సద్గతయే నమః)

సద్గతిః = సజ్జనులకు పరమగతియైన వాడు.

700. సత్కృతిః (ఓం సత్కృతయే నమః)

సత్కృతిః = జగత్కళ్యాణమైన ఉత్తమ కార్యము.

701. సత్తా (ఓం సత్తాయై నమః)

సత్తా = సజాతీయ విజాతీయ స్వగత భేదరహితమైన అనుభవ స్వరూపము.

702. సద్భూతిః (ఓం సద్భూతయే నమః)

సద్భూతిః = పరమోత్కృష్టమైన మేధా స్వరూపుడు.

703. సత్పరాయణః (ఓం సత్పరాయణాయ నమః)

సత్పరాయణః = సజ్జనులకు పరమగతి అయినవాడు.

శూరసేనో-యదుశ్రేష్ఠః-సన్నివాస-స్సుయామునః॥(699-707)

- శూరసేనుడను పేరుగలవాడు - యదువంశులలో మేటి -
మంచివారు నివాసస్థలముగా కలవాడు - యమునాతీరవాసులలో శ్రేష్ఠుడు -

704. శూరసేనః (ఓం శూరసేనాయ నమః)

శూరసేనః = శూరత్వము గల సైనికులు గలవాడు.

705. యదుశ్రేష్ఠః (ఓం యదుశ్రేష్ఠాయ నమః)

యదుశ్రేష్ఠః = యాదవులలో గొప్పవాడు.

706. సన్నివాసః (ఓం సన్నివాసాయ నమః)

సన్నివాసః = సజ్జనులకు నిలయమైనవాడు.

707. సుయామునః (ఓం సుయామునాయ నమః)

సుయామునః = యమునా తీర వాసులగు గోపకులచే పరివేష్ఠింప బడినవాడు.

75.తా) పరమాత్మను సత్పురుషుల మార్గంగా, మంచి పనిగా, మంచిగా, మంచి యొక్క వైభవముగా, మంచివారి మార్గమునకు అంకితమైనవానిగా, శూరులు తన సేనగా కలవానిగా, మరియు యదువంశములో శ్రేష్ఠునిగా, మంచివారి యందు నివసించు వాడగుటచే తన మంచి మార్గమును యమున ఒడ్డును ప్రసాదించు వానిగా భావించి ధ్యానించాలి.

76.భూతావాసో-వాసుదేవః-సర్వాసునిలయో-ఽ(అ)నలః।

- పంచమహాభూతములు నివాసముగా కలవాడు - వసుదేవపుత్రుడు -
సర్వప్రాణులందు నివాసము కలవాడు - వైశ్వానరాగ్ని స్వరూపుడు -

708. భూతవాసః (ఓం భూతావాసాయ నమః)

భూతవాసః = సర్వ భూతములకు నిలయమైనవాడు.

709. వాసుదేవః (ఓం వాసుదేవాయ నమః)(చూ.332,694)

వాసుదేవః = తన మాయాశక్తిచే సర్వము ఆవరించియున్నవాడు. వసుదేవుని కుమారుడు.

710. సర్వాసు నిలయః (ఓం సర్వాసునిలయాయ నమః)

సర్వాసు నిలయః = సమస్త జీవులకు, ప్రాణులకు నిలయమైనవాడు.

711. అనలః (ఓం అనలాయ నమః)(చూ.. 293)

అనలః = అపరిమిత శక్తి, సంపద గలవాడు.

దర్పహా-దర్పదో-దృప్తో-దుర్ధరో-థా ఽ(అ)పరాజితః॥(708-716)

- మదము నంతరించువాడు - మంచివారికి పెంపొసగువాడు -
ఆత్మానందమున తన్మయుడు - అలవిలేని బరువు కలవాడు - ఓటమి లేనివాడు -

712. దర్పహా (ఓం దర్పఘ్నే నమః)

దర్పహా = దుష్టచిత్తుల గర్వమణుచు వాడు.

713. దర్పదః (ఓం దర్పదాయ నమః)

దర్పదః = ధర్మమార్గమున చరించువారికి దర్పము నొసంగువాడు.

714. దృప్తః (ఓం దృప్తాయ నమః)

దృప్తః = సదా ఆత్మానందామృత రసపాన చిత్తుడు.

715. దుర్ధరః (ఓం దుర్ధరాయ నమః)(చూ.. 266)

దుర్ధరః = ధ్యానించుటకు, బంధించుటకు సులభసాధ్యము కానివాడు.

716. అపరాజితః (ఓం అపరాజితాయ నమః)

అపరాజితః = అపజయము పొందనివాడు.

76.తా) పరమాత్మను పంచభూతములకు అన్ని ప్రాణులకు ఆశ్రయమైనవానిగా, పవిత్రమైన అగ్నిగా, వసుదేవుని కుమారుడై, గర్వమును నశింపచేయువానిగా, గర్వమునకు కారణమైనవానిగా, గర్వము లేనివానిగా, గర్వముగలవారికి ధరించుటకు వీలుకానివానిగా, జయించుటకు సాధ్యము కానివానిగా భావించ ధ్యానించాలి.

77.విశ్వమూర్తి-ర్మహామూర్తిః-దీప్తమూర్తిః-రమూర్తిమాన్।

- విశ్వము మూర్తిగా కలిగియున్నవాడు - పరమాకారుడు -
ఆత్మజ్ఞానములో ప్రకాశించువాడు - బంధుపూర్వకమూర్తి కానివాడు -

717. విశ్వమూర్తిః (ఓం విశ్వమూర్తయే నమః)

విశ్వమూర్తిః = విశ్వమే తన మూర్తిగా గలవాడు.

718. మహామూర్తిః (ఓం మహామూర్తయే నమః)

మహామూర్తిః = గొప్ప మూర్తి గలవాడు.

719. దీప్తమూర్తిః (ఓం దీప్తమూర్తయే నమః)

దీప్తమూర్తిః = సంపూర్ణ జ్ఞానముతో ప్రకాశించువాడు.

720. అమూర్తిమాన్ (ఓం అమూర్తమతే నమః)

అమూర్తిమాన్ = కర్మాధీనమైన దేహమే లేనివాడు.

అనేకమూర్తి- రవ్యక్తః- శతమూర్తి- శ్శతాననః॥(717-724)

- అనేక రూపాధ్యుడు - సృష్టికి బీజమై తెలియరాక ఉండువాడు - తన సంకల్పబలముతో అనేక రూపములను దాల్చకలిగినవాడు - అనేక వక్త్రములు కలిగిన, లయ స్వరూపుడు -

721. అనేకమూర్తిః (ఓం అనేక మూర్తయే నమః)

అనేకమూర్తిః = అనేక మూర్తులు ధరించినవాడు.

722. అవ్యక్తః (ఓం అవ్యక్తాయ నమః)

అవ్యక్తః = అగోచరుడు.

723. శతమూర్తిః (ఓం శతమూర్తయే నమః)

శతమూర్తిః = అనేక మూర్తులు ధరించినవాడు.

724. శతాననః (ఓం శతాననాయ నమః)

శతాననః = అనంత ముఖములు గలవాడు.

725. ఏకః (ఓం ఏకస్మై నమః)

ఏకః = ఒక్కడే అయినవాడు.

77.తా) పరమాత్మను విశ్వమే తన రూపమైన పెద్ద ఆకారము కలవానిగా, ప్రకాశించుచున్న రూపము గలవానిగా, అసలు రూపమే లేనివానిగా, అందునూ అనేక రూపములు గలవానిగా, భౌతికంగా దర్శించుటకు వీలులేనివానిగా, వందల కొలది రూపములుగానుండి, వందలకొలది ముఖములు గలవానిగా, భావించి ధ్యానము చేయాలి.

78.ఏకో-నైక-స్సవః-కః-కిం-యత్-తత్-పదమనుత్తమమ్।

- సర్వము తానై ఏకముగ ఉన్నవాడు - అనేకత్వము కలిగియున్నవాడు - అనేకమున అంతర్యామియై యున్నవాడు - కం అను పద స్వరూపుడు (సౌఖ్యమని అర్ధము) - కిం అను ప్రశ్నార్థ స్వరూపుడు - యత్ అను సంబంధార్ధక శబ్ద స్వరూపుడు - తత్ అను సర్వాతీత శబ్ధ స్వరూపుడు - సర్వోత్తమ పదవి కలవాడు -

726. నైకః (ఓం నైకస్మై నమః)

నైకః = అనేక రూపములు గలవాడు.

727. సవః (ఓం సవాయ నమః)

సవః = సోమయాగ రూపమున ఉండువాడు. ఏకముగా, అనేకముగా తానే యుండుటచేత తాను పూర్ణరూపుడు.

728. కః (ఓం కాయ నమః)

కః = సుఖ స్వరూపుడు.

729. కిమ్ (ఓం కస్మై నమః)

కిమ్ = అతడెవరు? అని విచారణ చేయదగినవాడు.

730. యత్ (ఓం యస్మై నమః)

యత్ = దేనినుండి సర్వభూతములు ఆవిర్భవించుచున్నవో ఆ బ్రహ్మము.

731. తత్ (ఓం తస్మై నమః)

తత్ = ఏది అయితే వ్యాపించిఉన్నదో అది అయినవాడు.

732. పదం+అనుత్తమం (ఓం పదమనుత్తమాయ నమః)

పదం+అనుత్తమం = ముముక్షువులు కోరు ఉత్తమస్థితి తాను అయినవాడు.

లోకబన్ధు- ర్లోకనాథో- మాధవో- భక్తవత్సలః॥(725-736)

- లోకములకు బంధువు - లోకములకు అధిపతి - వసంత ఋతువు - భక్తులను ప్రేమతో చూచుకొనువాడు -

733. లోకబంధుః (ఓం లోకబంధవే నమః)

లొకబంధుః = లోకమునకు బంధువైనవాడు.

734. లోకనాధః (ఓం లోకనాథాయ నమః)

లోకనాధః = లోకములకు ప్రభువు.

735. మాధవః (ఓం మాధవాయ నమః)(చూ.. 72,167)

మాధవః = మౌన, ధ్యాన, యోగాదుల వలన గ్రహించుటకు శక్యమైనవాడు.

736. భక్తవత్సలః (ఓం భక్తవత్సలాయ నమః)

భక్తవత్సలః = భక్తుల యందు వాత్సల్యము గలవాడు.

78 తా.- పరమాత్మడు ఒకే ఒకడు (తనతోపాటు రెండవది లేనివాడు). మాయచే బహురూపములుగా అగుపించు యజ్ఞ స్తోత్రరూపుడు. అతడు ఎవరు? ఏమిటి? ఏది? మొదలగు శబ్దములచే తన సంబంధము ఎఱుకపరుచువాడు. ఆయన మిక్కిలి గొప్పవాడై లోకమునకు రక్షకుడై, బంధువై ఉండును. ఆయన 'మధు' అను వంశమున జన్మించి తన భక్తులపై వాత్సల్యము చూపువాడు.

79.సువర్ణవర్ణో - హేమాంగో - వరాంగ - శ్చన్దనాంగదీ।

- బంగారు వన్నె కలవాడు - శరీరమే బంగారమైనవాడు - ఆందమైన అంగములు కలవాడు - చందనము అలంకారముగా కలవాడు -

737. సువర్ణవర్ణః (ఓం సువర్ణవర్ణాయ నమః)

సువర్ణవర్ణః = బంగారు వంటి వర్ణము గలవాడు.

738. హేమాంగః (ఓం హేమాంగాయ నమః)

హేమాంగః = బంగారు వన్నెగల అవయవములు గలవాడు.

739. వరాంగః (ఓం వరాంగాయ నమః)

వరాంగః = గొప్పవైన అవయవములు గలవాడు.

740. చందనాంగదీ (ఓం చందనాంగదినే నమః)

చందనాంగదీ = అహ్లాదకరమైన చందనముతోను కేయూరములతోను అంకృతమైనవాడు.

వీరహా-విషమ-శ్శూన్యో-ఘృతాశీ-రచల-శ్చలః॥(737-746)

- దుష్టవీరులను పరమార్చువాడు - తనకు తానేసాటి - ఇంద్రియములకు శూన్యముగా తెలియువాడు - హోమములో వ్రేల్చు నేయి తినువాడు -

741. వీరహా (ఓం వీరఘ్నే నమః)(చూ.. 166)

వీరహా = వీరులను వధించినవాడు.

742. విషమః (ఓం విషమాయ నమః)

విషమః = సాటిలేనివాడు.

743. శూన్యః (ఓం శూన్యాయ నమః)

శూన్యః = శూన్యము తానైనవాడు.

744. ఘృతాశీః (ఓం ఘృతాశిషే నమః)

ఘృతాశీః = సమస్త కోరికలనుండి విడువడినవాడు.

745. అచలః (ఓం అచలాయ నమః)

అచలః = కదలిక లేనివాడు.

746. చలః (ఓం చలాయే నమః)

చలః = కదులువాడు.

79.తా) బంగారము వంటి రంగు కలిగి, బంగారము వంటి శరీరము కలవానిగా, చక్కని అవయవ సంపద కలిగి, ఆహ్లాదకర భుజకీర్త్యాభరణాలు గలవానిగా, రాక్షసులను చంపువానిగా, అస్తవ్యస్తములుగా కనిపించు లోకమే తన నివాసంగా, నేతిని స్వీకరించు అగ్నిగా, కదలునట్టి వాయువుగా, కదలనిచోటుగా, తనచే నిండిన శూన్యముగా భావించి ధ్యానించాలి.

80.అమానీ-మానదో-మాన్యో-లోకస్వామీ-త్రిలోకధృత్।

- నిగర్వి - గౌరవ యోగ్యతనిచ్చువాడు - గౌరవించి పూజింప తగినవాడు - లోకములకు ఏలిక - ముల్లోకములందు ప్రదర్శితుడగువాడు -

747. అమానీ (ఓం అమానినే నమః)

అమానీ = నిగర్వి, నిరహంకారుడు.

748. మానదః (ఓం మానదాయ నమః)

మానదః = భక్తులకు గౌరవము ఇచ్చువాడు.

749. మాన్యః (ఓం మాన్యాయ నమః)

మాన్యః = పూజింపదగిన వాడైన భగవానుడు.

750. లోకస్వామీ (ఓం లోకస్వామినే నమః)

లోకస్వామీ = పదునాలుగు భువనములకు ప్రభువు.

751. త్రిలోకధృక్ (ఓం త్రిలోకధృతే నమః)

త్రిలోకధృక్ = ముల్లోకములకు ఆధారమైన భగవానుడు.

సుమేధా-మేధజో-ధన్యః-సత్యమేధా-ధరాధరః॥(747-756)

- ప్రజ్ఞాశాలి - యజ్ఞమేధము నుండి జనియించువాడు - కృతార్థుడు - సత్యజ్ఞానజ్ఞుడు - భూమి వెలుపలివాడు లోపలివాడు -

752. సుమేధాః (ఓం సుమేధసే నమః)

సుమేధాః = చక్కని ప్రజ్ఞ గలవాడు.

753. మేధజః (ఓం మేధజాయ నమః)

మేధజః = యజ్ఞము నుండి ఆవిర్భవించినవాడు.

754. ధన్యః (ఓం ధన్యాయ నమః)

ధన్యః = కృతార్థుడైనట్టివాడు.

755. సత్యమేధః (ఓం సత్యమేధసే నమః)

సత్యమేధః = సత్య జ్ఞానము కలవాడు.

756. ధరాధరః (ఓం ధరాధరాయ నమః)

ధరాధరః = భూమిని ధరించి యున్నవాడు.

80.తా) పరమాత్ముడు అభిమానము లేనివాడు. తన స్పర్శచే సృష్టికి గౌరవమిచ్చువాడు. అందరిచే గౌరవింపబడువాడు. ఆయన మూడు లోకములకు అధిపతియై అట్టి మూడులోకాలను తానే ఎత్తిపట్టి యున్నవాడు. ఆయన అభివృద్ధి చెందుచున్న బుద్ధి. దాని ఫలితంగా దానిని పొందువాడు. సత్యమే ఆయన ధర్మమై భౌతిక స్థితినుండి సత్యలోకం వరకు తన బుద్ధియందు సమస్తము ధరించుచున్నవాడు.

81.తేజోవృషో - ద్యుతిధరః - సర్వశస్త్రభృతాంవరః।

- తేజస్సును కురిపించువాడు - ప్రకాశమానుడు - శస్త్రధారులందరిలో అగ్రగణ్యుడు -

757. తేజోవృషః (ఓం తేజోవృషాయ నమః)

తేజోవృషః = సూర్యతేజముతో నీటిని వర్షించువాడు.

758. ద్యుతిధరః (ఓం ద్యుతిధరాయ నమః)

ద్యుతిధరః = కాంతివంతమైన శరీరమును ధరించినవాడు.

759. సర్వ శస్త్ర భృతాంవరః (ఓం సర్వశస్త్రభృతాంవరాయ నమః)

సర్వ శస్త్ర భృతాంవరః = శస్త్రములను ధరించినవారిలో శ్రేష్ఠుడైనవాడు.

ప్రగ్రహో-నిగ్రహో-వ్యగ్రో-నైకశృంగో-గదాగ్రజః॥(757-764)

- పగ్గములు కలిగియున్నవాడు - పొడచి లోబరచువాడు - ఏకాగ్ర మనస్కుడు - పలుకొమ్ములవాడు (చతుర్విధ పురుషార్థ స్వరూపుడు) - గదునకు అగ్రజుడు -

760. ప్రగ్రహః (ఓం ప్రగ్రహాయ నమః)

ప్రగ్రహః = ఇంద్రియములనెడి అశ్వములను తన అనుగ్రహము అనెడి పగ్గముతో కట్టివేయువాడు.

761. నిగ్రహః (ఓం నిగ్రహాయ నమః)

నిగ్రహః = సమస్తమును నిగ్రహించువాడు.

762. వ్యగ్రః (ఓం వ్యగ్రాయ నమః)

వ్యగ్రః = భక్తులను తృప్తి పరుచుటలో సదా నిమగ్నమై ఉండువాడు.

763. నైకశృంగః (ఓం నైకశృంగాయ నమః)

నైకశృంగః = అనేక కొమ్ములు గలవాడు, భగవానుడు.

764. గదాగ్రజః (ఓం గదా గ్రజాయ నమః)

గదాగ్రజః = గదుడను వానికి అన్న.

81.తా) పరమాత్మను తేజోవంతమైన సత్తువ కలవానిగా, కాంతిని ధరించి అన్ని అయుధములను ధరించినవానిలో గొప్పవానిగా, దీక్ష కలిగి నిగ్రహము కల పాలకునిగా, జాగరూకుడై అనేక శృంగములు కలవానిగా భావించి ధ్యానము చేయాలి.

82.చతుర్మూర్తి-శ్చతుర్బాహు-శ్చతుర్వ్యూహ-శ్చతుర్గతిః।

- నాలుగు ఆకారములు (వేదములు) కలవాడు - నాలుగు భుజములు కలవాడు - నాలుగు వ్యూహములు కలవాడు (రథ, గజ, తురగ, పదాతి) - నాలుగు మార్గముల

పొందబడువాడు (సారూప్య, సామీప్య, సాలోక్య, సాయుజ్య) -

765. చతుర్మూర్తిః (ఓం చతుర్మూర్తయే నమః)

చతుర్మూర్తిః = నాలుగు రూపములు గలవాడు.

766. చతుర్బాహుః (ఓం చతుర్బాహవే నమః)

చతుర్బాహుః = నాలుగు బాహువులు గలవాడు.

767. చతుర్వ్యూహః (ఓం చతుర్వ్యూహాయ నమః)(చూ. 138)

చతుర్వ్యూహః = శరీర, వేద, ఛందో మహాద్రూపుడైన పురుషుడు. ఈ నలుగురు పురుషులు వ్యూహములుగా కలవాడు.

768. చతుర్గతిః (ఓం చతుర్గతయే నమః)

చతుర్గతిః = నాలుగు విధములైన వారికి ఆశ్రయ స్థానము.

చతురాత్మా-చతుర్భావ-శ్చతుర్వేదవి-దేకపాత్॥(765-772)

- నిపుణుడు - నాలుగు భావములకు స్వరూపుడు (సంకల్ప, సన్నాహ, ఉద్యమ, సాఫల్య) - నాలుగు వేదములు తెలిసిన మూర్తి - అకార, ఉకార, మకారముల కలసి ఒకటైనవాడు -

769. చతురాత్మా (ఓం చతురాత్మనే నమః)(చూ.. 137)

చతురాత్మా = చతురమనగా సామర్థ్యము.

770. చతుర్భావః (ఓం చతుర్భావాయ నమః)

చతుర్భావః = చతుర్విధ పురుషార్థములకు మూలమైనవాడు.

771. చతుర్వేదవిత్ (ఓం చతుర్వేదవిదే నమః)

చతుర్వేదవిత్ = నాలుగు వేదములను తెలిసినవాడు.

772. ఏకపాత్ (ఓం ఏకపాదే నమః)

ఏకపాత్ = జగత్తంతయు ఒక పాదముగా గలవాడు.

82.తా) నారాయణుని నాలుగు విధములుగా నున్న మూర్తిగా, నాలుగు బాహువులు గలవానిగా, నాలుగు వ్యూహములుగా, నాలుగుగా వున్న తన మార్గముగా, నాలుగు విధములైన సృష్టిగలవానిగా, నాలుగు లోకములలో వ్యక్తమగువానిగా, నాలుగు వేదములు తెలిపినవానిగా, ఒకే పాదముగా

వ్యక్తమగు వానిగా భావించి ధ్యానము చేయాలి.

83.సమావర్తో - నివృత్తాత్మా - దుర్జయో - దురతిక్రమః।

- వేదాధ్యయనానంతరము వివాహమునకని గుర్వాజ్ఞ పొందిన శిష్య స్వరూపుడు -
ముందంజబుద్ధి కలవాడు - ఓడింప శక్యముకానివాడు -
అతిక్రమింప వీలుకాని ధర్మము శాసించువాడు -

773. సమావర్తః (ఓం సమావర్తాయ నమః)
సమావర్తః = సంసార చక్రమును సమర్థతతో త్రిప్పువాడు.

774. అనివృత్తాత్మా (ఓం నివృత్తాత్మనే నమః)
అనివృత్తాత్మా = అంతయు తనైయున్నందున దేనినుండియు విడివడినవాడు.

775. దుర్జయః (ఓం దుర్జయాయ నమః)
దుర్జయః = జయింప శక్యము గానివాడు.

776. దురతిక్రమః (ఓం దురతిక్రమాయ నమః)
దురతిక్రమః = అతిక్రమింపరాని విధమును శాసించువాడు.

దుర్లభో-దుర్గమో-దుర్గో-దురావాసో-దురారిహా॥(773-781)

- దొరకుటకు అసాధ్యుడు - పొందలేనివాడు - మాయ స్వరూపుడు, మాయను దాటుట
బహుకష్టము - పొంద కష్టమైన ఉనికిపట్టు కలవాడు -
కుజనశత్రువుల నశింపచేయువాడు -

777. దుర్లభః (ఓం దుర్లభాయ నమః)
దుర్లభః = తేలికగా లభించనివాడు.

778. దుర్గమః (ఓం దుర్గమాయ నమః)
దుర్గమః = మిక్కిలి కష్టముతో మాత్రమే పొందబడినవాడు.

779. దుర్గః (ఓం దుర్గాయ నమః)

దుర్గః = సులభముగా లభించనివాడు.

780. దురావాసః (ఓం దురావాసాయ నమః)

దురావాసః = యోగులకు కూడా మనస్సున నిలుపుకొనుటకు కష్టతరమైనవాడు.

781. దురారిహా (ఓం దురారిఘ్నే నమః)

దురారిహా = దుర్మార్గులను వధించువాడు.

83.తా) సంసార చక్రాన్ని తగిన విధంగా త్రిప్పుచూ దేనినుండియు నివృత్తముగాని ఆత్మ కలిగి, జయించుటకు సాధ్యముకానివాడు, ఆయన ధర్మము నతిక్రమించుట, ఆయనను పొందుట మిక్కిలి కష్టము. ఆయనను సమీపించుట దుష్కరము. మాయతో కూడిన నివాసమే ఆయనది. ఆయన భక్తులకు కోట వంటివాడు. దుష్టులను జయించి సంహరించువాడు.

84. శుభాంగో - లోకసారంగః - సుతన్తు - స్తన్తువర్ధనః।

– శుభమగు దేహము కలవాడు – లోకసార స్వరూపుడు –
జగత్తును చక్కగా అల్లువాడు – బాంధవ్యములను అభివృద్ధి చేయువాడు –

782. శుభాంగః (ఓం శుభాంగాయ నమః)(చూ.. 586)

శుభాంగః = దివ్యములైన, సుందరములైన అవయవములు గలవాడు.

783. లోకసారంగః (ఓం లోకసారంగాయ నమః)

లోకసారంగః = లోకములోని సారమును గ్రహించువాడు.

784. సుతంతుః (ఓం సుతంతవే నమః)

సుతంతుః = జగద్రూపమున అందమైన తంతువువలె విస్తరించినవాడు.

785. తంతువర్ధనః (ఓం తంతువర్ధనాయ నమః)

తంతువర్ధనః = వృద్ధి పరచువాడు, నాశనము చేయువాడు.

ఇన్ద్రకర్మా- మహాకర్మా- కృతకర్మా- కృతాగమః॥(782-789)

– ఉజ్జ్వల కర్మ నెరపినవాడు – పంచభూతములను కార్యముల నొనగూర్చినవాడు –
కర్మలను చేసి ముగించువాడు – శాస్త్రముల నేర్పరచిన వాడు –

786. ఇంద్రకర్మా (ఓం ఇంద్రకర్మణే నమః)

ఇంద్రకర్మా = ఇంద్రుని కర్మవంటి శుభప్రథమైన కర్మ నాచరించువాడు.

787. మహాకర్మా (ఓం మహాకర్మణే నమః)(చూ.. 672)

మహాకర్మా = గొప్ప కార్యములు చేయువాడు.

788. కృతకర్మా (ఓం కృతకర్మణే నమః)

కృతకర్మా = ఆచరించదగిన కార్యములన్నియు ఆచరించినవాడు.

789. కృతాగమః (ఓం కృతాగమాయ నమః)(చూ.. 655)

కృతాగమః = వేదముల నందించువాడు.

84.తా) పరమాత్ముడు శుభ్రమైన ఆకారము కలిగి, సకల లోకముల పారము తానే అయినవాడు. సృష్టియను దారము లేక సూత్రము తానే అయిననూ, మరల తానే తన నుండి సృష్టిని దారముగా తీయువాడై ఉన్నాడు. ఇంద్రునికి కల ఐశ్వర్యము వంటి ఐశ్వర్యమును ఇచ్చువాడు. ఆయన సృష్టియను మహాకార్యముగా, మరి అట్టి కార్యము పూర్తిచేయువానిగా, సృష్టియందలి శాస్త్రీయ సంప్రదాయము కూడా తానేనిర్మించువాడై ఉన్నాడు.

85.ఉద్భవ- స్సుందర- స్సుందో- రత్ననాభ- సులోచనః।

– తన ఇచ్ఛానుసారము తన జన్మలను పూనువాడు – మోహనరూపుడు – దయామయుడు – రత్నము వంటి బొడ్డు కలిగియున్నవాడు – పనికివచ్చు నేత్రములు కలవాడు –

790. ఉద్భవః (ఓం ఉద్భవాయ నమః)(చూ.. 373)

ఉద్భవః = ఉత్కృష్టమైన జన్మ గలవాడు.

791. సుందరః (ఓం సుందరాయ నమః)

సుందరః = మిక్కిలి సౌందర్యవంతుడు.

792. సుందః (ఓం సుందాయ నమః)

సుందః = కరుణా స్వరూపుడు.

793. రత్ననాభ (ఓం రత్ననాభాయ నమః)

రత్ననాభ = రత్నమువలె సుందరమైన నాభి గలవాడు.

794. సులోచనః (ఓం సులోచనాయ నమః)

సులోచనః = అందమైన నేత్రములు కలిగిన భగవానుడు.

అర్కో-వాజసని-శ్శృంగీ-జయన్తః-సర్వవిజ్జయీ॥(790-799)

- పూజింపబడినవాడు - అన్నదాత - మహా ప్రతాపుడు -
జయంతుడనబడువాడు - అన్నిటిని అందరిని గెలుచువాడు -

795. అర్కః (ఓం అర్కాయ నమః)

అర్కః = శ్రేష్ఠులైన బ్రహ్మాదుల చేతను అర్చించబడువాడు.

796. వాజసనః (ఓం వాజసనాయ నమః)

వాజసనః = అర్థించు వారలకు ఆహారము నొసంగువాడని భావము.

797. శృంగీ (ఓం శృంగిణే నమః)

శృంగీ = శృంగము గలవాడు.

798. జయంతః (ఓం జయంతాయ నమః)

జయంతః = సర్వ విధములైన విజయములకు ఆధారభూతుడు.

799. సర్వవిజ్జయీ (ఓం సర్వవిజ్జయినే నమః)

సర్వవిజ్జయీ = సర్వవిద్ అనగా సర్వము తెలిసినవాడు.

85.తా) పరమాత్మని సృష్టిలోనికి మొలకెత్తుచున్న సుందరమైన జీవులుగా ధ్యానము చేయుము. ఆయన అందమైన వరుస కలవాడు. రత్నము వంటి నాభి కలిగి చక్కని నేత్రములతో కాంతిని అన్ని వైపులకు ప్రసరింపచేయుచున్నాడు. తన సృష్టియందలి జీవుల జయమే తానైనవాడు. ఆయన సర్వమూ తెలిసినవాడు. సర్వం జయించినవాడు.

86. సువర్ణబిందు - రక్షోభ్యః - సర్వవాగీశ్వరేశ్వరః।

- బిందువగు అక్షరము రూపముగా కలవాడు (ఓంకారము) -
కలతకు లొంగనివాడు - సర్వవాక్పతికి పతి -

800. సువర్ణబిందుః (ఓం సువర్ణబిందవే నమః)

సువర్ణబిందుః = బంగారము వంటి అవయువములు గలవాడు.

801. అక్షోభ్యః (ఓం అక్షోభ్యాయ నమః)

అక్షోభ్యః = క్షోభ తెలియనివాడు.

802. సర్వవాగీశ్వరేశ్వరః (ఓం సర్వవాగీశ్వరేశ్వరాయ నమః)

సర్వవాగీశ్వరేశ్వరః = వాక్పతులైన బ్రహ్మాదులకు కూడా ప్రభువైన భగవానుడు.

803. మహాహ్రదః (ఓం మహాహ్రదాయ నమః)

మహాహ్రదః = గొప్ప జలాశయము.

మహాహ్రదో-మహాగర్తో-మహాభూతో-మహానిధిః॥(800-806)

- గొప్పమడుగైనవాడు - గొప్ప సుడిగుండమైనవాడు -
పంచభూతములను మించినవాడు - నిధులకు నిధి -

804. మహాగర్తః (ఓం మహాగర్తాయ నమః)

మహాగర్తః = ఆగాధమైన లోయ వంటివాడు.

805. మహాభూతః (ఓం మహాభూతాయ నమః)

మహాభూతః = పంచభూతములకు అతీతమైనవాడు.

806. మహానిధిః (ఓం మహానిధయే నమః)

మహానిధిః = సమస్త భూతములు తనయందు ఉన్నవాడు.

86.తా) పరమాత్మను బంగారు వర్ణము కల కాంతి యొక్క బిందువుగా మరియు చక్కగా ఉచ్చరించబడు వర్ణము యొక్క పుట్టుక స్థానముగా ధ్యానము చేయుము. ఆయన వాక్కు అను దేవతలకు అధిపతి కనుక క్షోభింపచేయుటకు సాధ్యము కానివాడు. సృష్టియను అస్థిత్వముగానున్న మహా సరస్సు వంటి వాడు. భౌతికమగు మహా అగడ్త లేక కేంద్రము అయనే. అన్ని భూతములకు కారణమైన గొప్ప భూతమై, గొప్ప సంపదయైనవాడు.

87.కుముదః-కున్దరః-కున్దః-పర్జన్యః-పావనో-ఽ(అ)నిలః

- భూమికి సంతోషమైనవాడు - మోక్షప్రదాత - మల్లెపూవు రూపము -
మేఘస్వరూపుడు - పరిశుద్ధి కలుగజేయువాడు - వాయుదేవుడు -

807. కుముదః (ఓం కుముదాయ నమః)(చూ.. 588)

కుముదః = కు అనగా భూమి. అట్టి భూమి యొక్క భారమును తొలగించి మోదమును కూర్చువాడు.

808. కుందరః (ఓం కుందరాయ నమః)

కుందరః = భూమిని చీల్చుకుపోయినవాడు.

809. కుందః (ఓం కుందాయ నమః)

కుందః = భూమిని దానమిచ్చినవాడు.

810. పర్జన్యః (ఓం పర్జన్యాయ నమః)

పర్జన్యః = మేఘము వర్షించి భూమిని చల్లబరుచునట్లు జీవుల తాపత్రయములను తొలగించి, వారి మనస్సులను శాంతింప చేయువాడు భగవానుడు.

811. పావనః (ఓం పావనాయ నమః)(చూ.. 292)

పావనః = పవిత్రీకరించువాడు.

812. అనిలః (ఓం అనిలాయ నమః)(చూ.. 234)

అనిలః = ప్రేరణ చేయువాడు, సదాజాగరూకుడు. (807-816)

అమృతాశో-ఽ(అ)మృతవపుః-సర్వజ్ఞః-సర్వతోముఖః।।

- చావులేనివాడు - అమృతము వంటి మధురాకారుడు -

అన్నియు నెరెగినవాడు - అన్ని ముఖములు తనముఖముగా కలిగియున్నవాడు -

813. అమృతాశః (ఓం అమృతాశాయ నమః)

అమృతాశః = అమృతము నొసంగువాడు.

814. అమృతవపుః (ఓం అమృతవపుషే నమః)

అమృతవపుః = అమృతస్వరూపుడు శాశ్వతుడు.

815. సర్వజ్ఞః (ఓం సర్వజ్ఞాయ నమః)(చూ.. 453)

సర్వజ్ఞః = సర్వము తెలిసినవాడు.

816. సర్వతోముఖః (ఓం సర్వతోముఖాయ నమః)

సర్వతోముఖః = ఏకకాలమున సర్వమును వీక్షించగలవాడు.

87.తా) పరమాత్మను భౌతిక సుఖములు కలిగించు పరిమళపుష్పములుగా ముఖ్యముగా మల్లెపువ్వుగా భావించి ధ్యానించాలి. ఆయన వర్షమునకధిపతియై వాయువునందలి వీచు శక్తిగా అన్నింటినీ శుద్ధము చేయుచున్నాడు. అమృతమయములగు చంద్రకిరణములే ఆయన భౌతిక శరీరము. ఆయన అన్నియూ తెలిసినవాడు. అన్నివైపులకు ముఖాలున్నవాడు.

88. సులభ- స్సువ్రత- స్సిద్ధః- శత్రుజి- చ్ఛత్రుతాపనః।

- భక్తులకు సులభుడు - మంచినియమములు కలిగియున్నవాడు- వాంచిత ప్రాప్తి స్వరూపుడు -శత్రువులను అణచువాడు - శత్రువులను తపింపజేయువాడు -

817. **సులభః** (ఓం సులభాయ నమః)

సులభః = భక్తితో తనను స్మరించు వారికి సులభముగా లభ్యమగువాడు.

818. **సువ్రతః** (ఓం సువ్రతాయ నమః)(చూ.. 455)

సువ్రతః = మంచి వ్రతము గలవాడు.

819. **సిద్ధః** (ఓం సిద్ధాయ నమః)(చూ.. 97)

సిద్ధః = సత్యస్వరూపుడై, పూర్ణరూపుడై భగవానుడు సిద్ధః అని తెలియబడువాడు.

820. **శత్రుజిత్** (ఓం శత్రుజితే నమః)

శత్రుజిత్ = శత్రువులను జయించువాడు.

821. **శత్రుతాపనః** (ఓం శత్రుతాపనాయ నమః)

శత్రుతాపనః = దేవతల విరోదులైన వారిని, సజ్జనులకు విరోధులైన వారిని తపింప చేయువాడు. (817-825)

న్యగ్రోధో-దుమ్బరో-ఽ(అ)శ్వత్థ- శ్చాణూరాన్ధ్రనిషూదనః॥

- జమ్మిచెట్టు - మేడిచెట్టు - రావిచెట్టు రూపము - కృష్ణావతారమున అట్టి నామములు కలిగిన కంసానుచరులగు మల్లయోధులను మడియజేసినవాడు -

822. **న్యగ్రోధః** (ఓం న్యగ్రోధాయ నమః)

న్యగ్రోధః = సర్వ భూతములను తన మాయచే ఆవరించి ఉన్నవాడు.

823. **ఉదుంబరః** (ఓం ఉదుంబరాయ నమః)

ఉదుంబరః = అన్నముచేత విశ్వమును పోషించువాడు.

824. **అశ్వత్థః** (ఓం అశ్వత్థాయ నమః)

అశ్వత్థః = అశాశ్వతమైన సంసార వృక్ష స్వరూపుడు.

825. **చాణూరాంధ్ర నిషూదనః** (ఓం చాణూరాంధ్రనిషూదనాయ నమః)

చాణూరాంధ్ర నిషూదనః = చాణూరుడను మల్లయోధుని వధించినవాడు.

88.తా) పరమాత్ముడు భక్తసులభుడు. చక్కగా వ్రతమాచరించుచూ కార్యసిద్ధిని పొంది యుండువాడు. తన భక్తుల అంతఃశత్రువులను నిర్మూలించుచూ దేవతల శత్రువులను తపింపచేయువాడు. సర్వభూతాలను తన మాయచే ఆవరించి ఆకాశముకంటే పై స్థితిని పొందియున్నవాడు. ఈ ప్రపంచమే అశ్వత్థ వృక్షము. ఆయన ఈ (రావి) వృక్షస్వరూపుడై, చాణూరుడనే పేరున్న ఆంధ్రుని చంపినవాడు.

89. సహస్రార్చిః - సప్తజిహ్వః - సప్తైధా - సప్తవాహనః

- వేలకొలది కిరణములు కలవాడు - ఏడునాలుకలున్న అగ్నిస్వరూపుడు - ఏడు సమిధలచే ప్రజ్వలించువాడు - ఏడు వాహనములు కలిగియున్నవాడు (సూర్యమూర్తి) -

826. సహస్రార్చిః (ఓం సహస్రార్చిషే నమః)

సహస్రార్చిః = అనంతకిరణములు కలవాడు.

827. సప్తజిహ్వః (ఓం సప్తజిహ్వాయ నమః)

సప్తజిహ్వః = ఏడు నాలుకలుగల అగ్నిస్వరూపుడు.

828. సప్తైధాః (ఓం సప్తైధసే నమః)

సప్తైధాః = ఏడు దీప్తులు కలవాడు.

829. సప్తవాహనః (ఓం సప్తవాహనాయ నమః)

సప్తవాహనః = ఏడు గుఱ్ఱములు వాహనములుగా కలవాడు.

అమూర్తి-రనఘో-ఽ(అ)చిన్త్యో-భయకృ -ద్భయనాశనః॥

- అరూపతత్వస్వరూపుడు - పాపములను నశింపజేయువాడు - చింతనకందనివాడు - దుష్కృతులకు భయము కలిగించువాడు - భక్తుల భయము నశింపచేయువాడు -

(826-834)

830. అమూర్తిః (ఓం అమూర్తయే నమః)

అమూర్తిః = రూపము లేనివాడు.

831. అనఘః (ఓం అనఘాయ నమః)(చూ.. 146)

అనఘః = పాపరహితుడు.

832. అచింత్యః (ఓం అచింత్యాయ నమః)

అచింత్యః = చింతించుటకు వీలుకానివాడు.

833. భయకృత్ (ఓం భయకృతే నమః)

భయకృత్ = దుర్జనులకు భీతిని కలిగించువాడు.

834. భయనాశనః (ఓం భయనాశనాయ నమః)

భయనాశనః = భయమును నశింపచేయువాడు.

89.తా) పరమాత్మను వేయి కిరణములు కలవానిగా, ఏడు నాలుకలు కలవానిగా, ఏడు సమిధలుగా, మరియు ఏడు వాహనములు గలవానిగా భావించి ధ్యానించాలి. ఆయనకు రూపము లేదు. పాపమంటనివాడు. ఆయన మనస్సు కందక పాపులను భయపెట్టుచూ పుణ్యాత్ముల భయం పోగొట్టువాడు.

90.అణు-ర్బృహత్-కృశః-స్థూలో-గుణభృ-న్నిర్గుణో-మహాన్।

– సూక్ష్ముడు (పరాప్రకృతియందు) – బృహత్ స్వరూపుడు (అపరాప్రకృతియందు) – సన్నటివానిలోని అంతర్యామి – లావువానిలోని అంతర్యామి – గుణములు లేనివాడు (పరాప్రకృతియందు) – మహనీయుడు –

835. అణుః (ఓం అణవే నమః)

అణుః = సూక్ష్మాతి సూక్ష్మమైనవాడు.

836. బృహత్ (ఓం బృహతే నమః)

బృహత్ = మిక్కిలి పెద్దది అయిన బ్రహ్మము స్వరూపము.

837. కృశః (ఓం కృశాయ నమః)

కృశః = సన్ననివాడై, అస్థూలమైనవాడు.

838. స్థూలః (ఓం స్థూలాయ నమః)

స్థూలః = స్థూల స్వరూపము కలిగియున్నవాడు.

839. గుణభృత్ (ఓం గుణభృతే నమః)

గుణభృత్ = సత్వరజోస్తమో గుణములకు ఆధారమైనవాడు.

840. నిర్గుణః (ఓం నిర్గుణాయ నమః)

నిర్గుణః = గుణములు తనలో లేనివాడు.

841. మహాన్ (ఓం మహతే నమః)

మహాన్ = దేశకాలాదుల నధిగమించి యున్నవాడు. (835-846)

అధృత- స్స్వధృత- స్స్వాస్యః- ప్రాగ్వంశో-వంశవర్ధనః॥

- తనకు వేరై దానిచే ధరింపబడువాడు - తనను తానే లేవదీసుకొనువాడు - సృష్టిలో తన మోము తానే చూచుకొనువాడు - వంశపరంపరకు కారణుడు - వంశములను అభివృద్ధి చేయువాడు -

842. అధృతః (ఓం అధృతాయ నమః)

అధృతః = సర్వము తానే ధరించియుండి, తనను ధరించునది మరియొకటి లేనివాడు.

843. స్వధృతః (ఓం స్వధృతాయ నమః)

స్వధృతః = తనకు తానే ఆధారమైనవాడైన భగవానుడు.

844. స్వాస్యః (ఓం స్వాస్యాయ నమః)

స్వాస్యః = విశ్వశ్రేయమునకై వేదములను వెలువరించినవాడు.

845. ప్రాగ్వంశః ఓం ప్రాగ్వంశాయ నమః)

ప్రాగ్వంశః = ప్రాచీనమైన వంశము కలవాడు.

846. వంశవర్ధనః (ఓం వంశవర్ధనాయ నమః)

వంశవర్ధనః = తన వంశమును వృద్ధినొందించువాడు.

90.తా) పరమాత్మను అణువుగా మరియు విశ్వముగా పిలువబడువానిగా, మరియు స్థూలమైన, గుణములు కలవానిగా, మరియు గుణములు లేనివానిగా స్మరించి ధ్యానించాలి. ఆయన తనను తాను ధరించుటవలన మిక్కిలి గొప్పవాడగుచున్నాడు. ఆయనను భరింపగలవారెవ్వరూ లేరు. ఆయన లోనికి సమస్తమును చేరిపోవును.

91.భారభృ- త్కధితో- యోగీ- యోగిశ- స్సర్వకామదః।

- బరువును మోయువాడు - పలువురిచే పొగడబడినవాడు - ఆత్మజ్ఞానమున రమించువాడు - యోగులకు యోగి - అన్ని అభీష్టములను తీర్చువాడు -

847. భారభృత్ (ఓం భారభృతే నమః)

భారభృత్ = భారమును మోయువాడు.

848. కథితః (ఓం కథితాయ నమః)

కథితః = వేదములచేత సర్వోత్తముడుగా కీర్తించబడినవాడు.

849. యోగీ (ఓం యోగినే నమః)

యోగీ = ఆత్మజ్ఞానము నందే సదా ఓలలాడు వాడు.

850. యోగీశః (ఓం యోగీశాయ నమః)

యోగీశః = యోగులకు ప్రభువు.

851. సర్వ కామదః (ఓం సర్వకామదాయ నమః)

సర్వ కామదః = సకల కోరికలను తీర్చువాడు.

ఆశ్రమ-శ్శ్రమణః -క్షామః -సుపర్ణో -వాయువాహనః॥

– నెమ్మదినొసగుతావు – భిక్షువైనవాడు – కృశించియున్నవాడు – గరుత్మంతుడు – వాయువును వాహనముగా కలిగియున్నవాడు –

(847-856)

852. ఆశ్రమః (ఓం ఆశ్రమాయ నమః)

ఆశ్రమః = జీవులకు విశ్రాంతి స్థానమైనవాడు.

853. శ్రమణః (ఓం శ్రమణాయ నమః)

శ్రమణః = భక్తిహీనులను, వివేకరహితులను శ్రమ పెట్టువాడు.

854. క్షామః (ఓం క్షామాయ నమః)(చూ.. 443)

క్షామః = సర్వ జీవులను క్షీణింపజేయువాడు.

855. సుపర్ణః (ఓం సుపర్ణాయ నమః)(చూ.. 192)

సుపర్ణః = రమణీయ పత్రములు కలిగిన వృక్షము తానైనవాడు.

856. వాయువాహనః (ఓం వాయువాహనాయ నమః)(చూ.331)

వాయువాహనః = వాయు చలనమునకు కారణభూతుడైనవాడు.

91.తా) పరమాత్మను నీ సమస్త భారమును వహించువానిగా, నీ జీవితమందలి కథలుగా వర్ణింపబడువానిగా భావించి ధ్యానించాలి. నీలో యున్న యోగి అతడే. ఆయన అన్ని సమస్యలను పరిష్కరించు యోగీశ్వరుడు. ఆయనే నీకు ఆశ్రయము. అవివేకులను తపింపచేయువాడు. నీవు ఉపవాసమున్నచో నీయందుండి కృంగి కృశించువాడు అతడే. ఆయనే గరుత్మంతుడు. వాయువే వాహనముగా కలవాడు.

92.ధనుర్ధరో-ధనుర్వేదో-ధణ్డో-దమయితా-దమః।(857-866)

- ధనుస్సును ధరించినవాడు - ధనువుకు సంబంధించిన వేద స్వరూపుడు - దండ స్వరూపుడు పాపులను శిక్షించువాడు - దుష్టులను దండించువాడు - దండించు గుణముగలవాడు -

857. ధనుర్ధరః (ఓం ధనుర్ధరాయ నమః)

ధనుర్ధరః = ధనస్సును ధరించినవాడు.

858. ధనుర్వేదః (ఓం ధనుర్వేదాయ నమః)

ధనుర్వేదః = ధనుర్వేదము తెలిసినవాడు.

859. దండః (ఓం దండాయ నమః)

దండః = దండించువాడు.

860. దమయితా (ఓం దమయిత్రే నమః)

దమయితా = శిక్షించువాడు.

861. దమః (ఓం దమాయ నమః) (దయాయ)

దమః = శిక్షానుభవము ద్వారా ఏర్పడు పవిత్రత తానైనవాడు.

అపరాజిత-స్సర్వసహో-నియన్తా-ఽ(అ)నియమో-ఽ(అ)యమః

- పరాజయము లేనివాడు - అన్నిటిని సహించువాడు -
సర్వస్వతంత్రుడు - శాసించువాడు లేనివాడు - చావుభీతి లేనివాడు -

862. అపరాజితః (ఓం అపరాజితాయ నమః)(చూ.716)

అపరాజితః = పరాజయము తెలియనివాడు.

863. సర్వసహః (ఓం సర్వసహాయ నమః)

సర్వసహః = సమస్త శత్రువులను సహించువాడు.

864. నియంతా (ఓం నియంత్రే నమః)

నియంతా = అందరినీ తమతమ కార్యములందు నియమించువాడు.

865. అనియమః (ఓం అనియమాయ నమః)(చూ.161)

అనియమః = నియమము లేనివాడు.

866, అయమః (ఓం అయమాయ నమః)(చూ. 162)

అయమః = మృత్యుభీతి లేనివాడు.

92.తా) పరమాత్మను (శ్రీరామావతారంలో) ధనస్సు ధరించినవానిగా విలువిద్య తెలిసినవానిగా భావించి ధ్యానించాలి. న్యాయదండునిగా, దుష్టులను అదుపులో వుంచువానిగా, దమించువానిగా ధ్యానించాలి. ఓడిపోనివాడు, అన్నింటినీ సహించుచూ నియమించువాడు, సక్రమముగా నుండునట్లు చేయుచూ క్రమశిక్షణ నిచ్చువాడు.

93.సత్త్వవాన్- సాత్త్విక- స్సత్యః- సత్యధర్మపరాయణః।

- మహాబలశాలి - సత్వగుణ స్వరూపుడు - సత్య స్వరూపుడు - సత్య ధర్మ వ్రతుడు -

867. సత్త్వావాన్ (ఓం సత్త్వవతే నమః)

సత్త్వావాన్ = సత్త్వము గలవాడు.

868. సాత్త్వికః (ఓం సాత్త్వికాయ నమః)

సాత్త్వికః = సత్త్వగుణ ప్రధానుడైనవాడు.

869. సత్యః (ఓం సత్యాయ నమః)(చూ. 106,212)

సత్యః = సత్పురుషుల విషయములో మంచిగా ప్రవర్తించువాడు.

870. సత్యధర్మ పరాయణః (ఓం సత్యధర్మపరాయణాయ నమః)

సత్యధర్మ పరాయణః = సత్య విషయమునందును, ధర్మ విషయమునందును దీక్షాపరుడైనవాడు. (867-875)

అభిప్రాయః-ప్రియార్హో-ఉ(అ)ర్హః-ప్రియకృ-త్ప్రీతివర్ధనః॥

- అభిప్రాయ స్వరూపుడు - ప్రేమార్హుడు - అన్నిటికి అర్హుడు -
ప్రియమైనది చేయువాడు - ప్రీతిని పెంపొందించువాడు -

871. అభిప్రాయః (ఓం అభిప్రాయాయ నమః)

అభిప్రాయః = అభిలషించు వారిచేత అభిప్రాయపడువాడు.

872. ప్రియార్హః (ఓం ప్రియార్హాయ నమః)

ప్రియార్హః = భక్తుల ప్రేమకు పాత్రుడైనవాడు.

873. అర్హః (ఓం అర్హాయ నమః)

అర్హః = అర్పింపబడుటకు అర్హుడైనవాడు.

874. ప్రియకృత్ (ఓం ప్రియకృతే నమః)

ప్రియకృత్ = తన నాశ్రయించినవారికి ప్రియము నొసగూర్చువాడు.

875. ప్రీతివర్ధనః (ఓం ప్రీతివర్ధనాయ నమః)

ప్రీతివర్ధనః = భక్తులలో భగవంతునిపై ప్రీతిని వృద్ధి చేయువాడు.

93.తా) పరమాత్మను సత్త్వస్థితిగా మరియు మనస్సు స్వభావము సాత్త్వికమైన వానిగా, తస్యముగా, సద్యధర్మముల కంకితమైనవానిగా మనయందు ప్రియము గల అభిప్రాయముగా భావించి ధ్యానించాలి.ఆయన అర్చనగనే తెలియబడుచున్నాడు. ఆయనకు అర్చనలవలనే జీవులపై ప్రీతి కలుగుచున్నది. అంతేకాక పూజింపబడువాడు. ఇష్టమైన పనులు చేయువాడు. ప్రీతిని వృద్ధి పొందించువాడు.

94.విహాయసగతి- ర్జ్యోతిః- సురుచి- ర్హుతభు- గ్విభుః।

- పక్షి స్వరూపుడు - సూర్య స్వరూపుడు - మంచికాంతి కలవాడు -
హవిస్సును స్వీకరించు యజ్ఞమూర్తి - శక్తి సంపన్నుడు -

876. విహాయస గతిః (ఓం విహాయసగతయే నమః)

విహాయస గతిః = ఆకాశము ఆశ్రయముగ గలదియైన విష్ణుపదము తానైనవాడు.

877. జ్యోతిః (ఓం జ్యోతిషే నమః)

జ్యోతిః = తన ప్రకాశము చేత సర్వమును ప్రకాశింపచేయువాడు.

878. సురుచిః (ఓం సురుచయే నమః)

సురుచిః = అందమైన ప్రకాశము గలవాడు.

879. హుతభుక్ (ఓం హుతభుజే నమః)

హుతభుక్ = యజ్ఞములందు ఆవాహన చేయబడిన దేవతల రూపమున హవిస్సులను స్వీకరించువాడు.

880. విభుః (ఓం విభవే నమః)(చూ. 240)

విభుః = సర్వ లోకములకు ప్రభువైనవాడు.

రవి-ర్విలోచన-స్సూర్యః-సవితా-రవిలోచనః॥(876-885)

- చీకటిని పోగొట్టువాడు - బలిచక్రవర్తి తండ్రి - వెలుగుతేడు -
పిడుగు నుండి కాపాడువాడు - సూర్యుడు కన్నుగా కలవాడు -

881. రవిః (ఓం రవయే నమః)

రవిః = తన విభూతియైన సూర్యుని ద్వారా భూమినుండి సర్వ రసములను గ్రహించువాడు.

882. విలోచనః (ఓం విరోచనాయ నమః)

విలోచనః = వివిధ రూపముల ద్వారా ప్రకాశించువాడు.

883. సూర్యః (ఓం సూర్యాయ నమః)

సూర్యః = ప్రాణులకు ప్రాణశక్తిని ప్రసాదించువాడు.

884. సవితాః (ఓం సవిత్రే నమః)

సవితాః = సమస్త జగత్తును ఉత్పన్నము చేయువాడు.

885. రవిలోచనః (ఓం రవిలోచనాయ నమః)

రవిలోచనః = సూర్యుడు నేత్రములుగా కలవాడు.

94.తా) పరమాత్మను కాంతితో కూడిన వాయుమార్గముగా, తేజోవంతునిగా, కాంతిచే సమస్తమును నియమించువానిగా, హవిస్సును స్వీకరించువానిగా, విశేషంగా అంతట నుండువానిగా, సూర్యుడే తన నేత్రముగా గలవానిగా గ్రహించి ధ్యానించాలి.

95.అనన్తో-హుతభు-గ్భోక్తా-సుఖదో-నైకదో-ఽ(అ)గ్రజః।

- అంతులేనివాడు - హోమము ద్వారా ఇచ్చినది ఆరగించువాడు - క్షేత్రములోని క్షేత్రజ్ఞుడు - సచ్చిదానంద దాయకుడు - బహుజన్మలు కలవాడు - ప్రప్రథముడు -

886. అనంతః (ఓం అనంతాయ నమః)(చూ.659)

అనంతః = అంతము లేనివాడు.

887. హుతభుక్ (ఓం హుతభుజే నమః)(చూ.879)

హుతభుక్ = హోమద్రవ్యము నారగించువాడు.

888. భోక్తా (ఓం భోక్త్రే నమః)(చూ. 143,500)

భోక్తా = భోగ్యవస్తువైన ప్రకృతిని అనుభవించువాడు.

889. సుఖదః (ఓం సుఖదాయ నమః)(చూ.. 459)

సుఖదః = భక్తులకు ఆత్మసుఖము నొసంగువాడు.

890. నైకజః (ఓం నైకజాయ నమః)

నైకజః = అనేక రూపములలో అవతరించువాడు.

891. అగ్రజః (ఓం అగ్రజాయ నమః)

అగ్రజః = సృష్ట్యారంభమునకు ముందే ఆవిర్భవించినవాడు.

అనిర్విణ్ణ- స్సదామర్షీ- లోకాధిష్ఠాన- మద్భుతః॥(886-895)

- నిరాశ చెందనివాడు - కార్యవైఫల్య దోషమంటనివాడు -

లోకమునకు పర్యావరణమైనవాడు - ఆశ్చర్యకరమైన స్వరూపము కలవాడు -

892. అనిర్వణ్ణః (ఓం అనిర్విణ్ణాయ నమః)(చూ.. 435)

అనిర్వణ్ణః = నిరాశ నెరుగనివాడు.

893. సదామర్షీ (ఓం సదామర్షిణే నమః)

సదామర్షీ = సజ్జనుల దోషములను క్షమించువాడు.

894. లోకాధిష్టానం (ఓం లోకాధిష్ఠానాయ నమః)

లోకాధిష్టానం = ప్రపంచమంతటికి ఆధారభూతుడు.

895. అధ్భుతః (ఓం అద్భుతాయ నమః)

అధ్భుతః = ఆశ్చర్య స్వరూపుడు.

95.తా) పరమాత్ముడు అంతులేనివాడై హవిస్సును భుజించుచూ, భోగ్యరూప ప్రకృతిని భుజించుచూ, సుఖమునిచ్చువాడు. సృష్టి సమస్తమునకు పెద్ద సోదరుడై, సంభ్రమము లేక, ద్వేషములేక సమస్త లోకములకు నివాసమై అన్ని విషయాలలో ఆశ్చర్యము కలిగించుచూ ఉన్నాడు.

96.సనాత్ - సనాతనతమః - కపిలః - కపి - రవ్యయః

- అనాదిగా ఉన్నవాడు - అనాదిగా ఉన్నవారిలో అనాదియైనవాడు -

గోరోజనవర్ణ స్వరూపుడు - కోతి స్వరూపుడు - సృష్టి లయించినను నశించనివాడు -

896. సనాత్ (ఓం సనాతే నమః)

సనాత్ = ఆది లేనివాడు.

897. సనాతన తమః (ఓం సనాతనతమాయ నమః)

సనాతన తమః = సృష్టికర్త యైన బ్రహ్మకు పూర్వము కూడా యున్నవాడు.

898. కపిలః (ఓం కపిలాయ నమః)

కపిలః = ఋషులలో కపిలుడు తానైనవాడు.

899. కపిః (ఓం కపియే నమః)

కపిః = సూర్యరూపుడు.

900. అవ్యయః (ఓం అవ్యయాయ నమః)(చూ.. 13)

అవ్యయః = ప్రళయకాలములో సమస్తము తనలో లీనమగుటకు విశ్రామ స్థానమైనవాడు.

స్వస్తిద-స్స్వస్తికృత్-స్వస్తి-స్వస్తిభుక్-స్వస్తిదక్షిణః॥ (896-905)

- శుభముల నొసగువాడు - శుభములను చేయువాడు - శుభస్వరూపుడు -
శుభములను అనుభవించువాడు - శుభములయందు దక్షత కలవాడు -

901. స్వస్తిదః (ఓం స్వస్తిదాయ నమః)

స్వస్తిదః = సర్వశ్రేయములను చేకూర్చువాడు.

902. స్వస్తికృత్ (ఓం స్వస్తికృతే నమః)

స్వస్తికృత్ = శుభమును కూర్చువాడు.

903. స్వస్తి (ఓం స్వస్తియే నమః)

స్వస్తి = సర్వ మంగళ స్వరూపుడు.

904. స్వస్తిభుక్ (ఓం స్వస్తిభుజే నమః)

స్వస్తిభుక్ = శుభమును అనుభవించువాడు.

905. స్వస్తిదక్షిణః (ఓం స్వస్తిదక్షిణాయ నమః)

స్వస్తిదక్షిణః = స్మరణ మాత్రముననే సర్వ శుభములు సమకూర్చువాడు.

96.తా) పరమాత్మను మిక్కిలి పూర్వీకునిగా, బ్రహ్మ కుమారసర్గములకన్నా ముందున్నవానిగా, కపిలావతారముగా, సృష్టియందలి సాంఖ్య శాస్త్రమునకు అధిపతిగా, అతడు భూమియందలి నీటిని

అవిరిచేసి పరిశుద్ధమొనరించు సూర్యునిగా, తరగనివానిగా, శుభమును కలిగించువానిగా, తాను శుభమైనవానిగా ఉండి, శుభము అనుభవించువానిగా, సత్కర్మాచరణ చేసినవారికి శుభము పంచి పెట్టు వానిగా భావించి ధ్యానము చేయాలి.

97.అరౌద్రః - కుణ్డలీ - చక్రీ - విక్రమ్యూర్జితశాసనః।

(విక్రమీ + ఊర్జిత శాసనః)

- రౌద్రము లేనివాడు - కుండలములు కలిగియున్నవాడు - సుదర్శన చక్రదారి - ఎదురులేక సాగిపోవువాడు - బలిష్టమైన శాసనము కలవాడు -

906. అరౌద్రః (ఓం అరౌద్రాయ నమః)

అరౌద్రః = రౌద్రము లేనివాడు.

907. కుండలీ (ఓం కుండలినే నమః)

కుండలీ = మకర కుండలములు ధరించినవాడు.

908. చక్రీ (ఓం చక్రిణే నమః)

చక్రీ = సుదర్శనమను చక్రమును ధరించినవాడు.

909. విక్రమీ (ఓం విక్రమిణే నమః)(చూ. 75)

విక్రమీ = గొప్ప శూరుడైన భగవానుడు.

910. ఊర్జిత శాసనః (ఓం ఊర్జితశాసనాయ నమః)

ఊర్జిత శాసనః = ఉల్లంఘించుటకు వీలులేని శాసనములు కలవాడు.

శబ్దాతిగ - శ్శబ్దసహ - శిశిర - శ్శర్వరీకరః॥(906-914)

- శబ్దాతీతుడు - శబ్దముల దారిలో పోవువాడు - శిశిరమువలె చల్లనివాడు - రేయిని కలుగచేయువాడు -

911. శబ్దాతిగః (ఓం శబ్దాతిగాయ నమః)

శబ్దాతిగః = వాక్కుకు అందనివాడు.

912. శబ్దసహః (ఓం శబ్దసహాయ నమః)

శబ్దసహః = సమస్త వేదములు తెలియబడినవాడు.

913. శిశిరః (ఓం శిశిరాయ నమః)

శిశిరః = శిశిర ఋతువువలె చల్లబరుచువాడు.

914. శర్వరీకరః (ఓం శర్వరీకరాయ నమః)

శర్వరీకరః = రాత్రిని కలుగజేయువాడు.

97.తా) పరమాత్ముడు భయంకరము కానివాడు, చుట్టలుగా చుట్టుకొనినవాడు - చక్రమును ధరించి సమస్తమును జయించి ఆక్రమించువాడు. తన వాక్కే శాసనము కనుగ ఆయన తన వాక్కునకతీతముగా ఉండి, తానుచ్చరించిన ప్రపంచమును తనయందే ధరించును. చల్లదనము మరియు రాత్రి కూడా ఆయన రూపములే.

98.అక్రూరః- పేశలో- దక్షో- దక్షిణః- క్షమిణాంవరః।

- క్రూరత్వము లేనివాడు - ఒప్పిదమైనవాడు -దక్షప్రజాపతి స్వరూపుడు -

ఔదార్యవంతుడు - ఓర్మిగలవారికి వరములిచ్చువాడు -

915. అక్రూరః (ఓం అక్రూరాయ నమః)

అక్రూరః = కృరత్వము లేనివాడు.

916. పేశలః (ఓం పేశలాయ నమః)

పేశలః = మనోవాక్కాయ కర్మలచే రమణీయముగ నుండువాడై పేశలః అని స్తుతించబడును.

917. దక్షః (ఓం దక్షాయ నమః)(చూ.. 423)

దక్షః = సమర్థుడైనవాడు.

918. దక్షిణః (ఓం దక్షిణాయ నమః)

దక్షిణః = భక్తులను ఔదార్యముతో బ్రోచువాడు.

919. క్షమిణాం వరః (ఓం క్షమిణాం వరాయ నమః)

క్షమిణాం వరః = సహనశీలు లైన వారిఅందరిలో శ్రేష్ఠుడు.

విద్వత్తమో - వీతభయః - పుణ్యశ్రవణకీర్తనః॥(915-922)

- జ్ఞానులలో ఉత్తముడు - భయము లేనివాడు -

శ్రవణ కీర్తన చేయువారికి పుణ్యము నిచ్చువాడు -

920. విద్వత్తమః (ఓం విద్వత్తమాయ నమః)

విద్వత్తమః = సర్వజ్ఞత్వము కలిగియుండి, అందరిలో ఉత్తమమైనవాడు.

921. వీతభయః (ఓం వీతభయాయ నమః)

వీతభయః = భయము లేనివాడు.

922. పుణ్య శ్రవణ కీర్తనః (ఓం పుణ్యశ్రవణకీర్తనాయ నమః)

పుణ్య శ్రవణ కీర్తనః = తనను గూర్చి శ్రవణము గాని, కీర్తన గాని పుణ్యము కలుగజేయును.

98.తా) పరమాత్ముడు క్రూరత్వము తొలగించువాడు. మధురమైనవాడు. యజ్ఞము నందు పంచబడు దక్షిణ తానే అయి అందరిని మించిన సామర్ధ్యము కలవాడు. క్షమించువారియందు శ్రేష్ఠుడు, మరియు జ్ఞానులయందు ఉత్తముడు. ఆయన భయమును తొలగించి తనను గూర్చి స్తోత్రము చేయువారిని, ఆస్తోత్రములు వినువానిని పవిత్రము చేయువాడు.

99.ఉత్తారణో- దుష్కృతిహా- పుణ్యో- దుస్స్వప్ననాశనః।

- దాటించువాడు - చెడుకర్మలను నశింపజేయువాడు -

పుణ్యమూర్తి - చెడు కలలను నశింప చేయువాడు -

923. ఉత్తారణః (ఓం ఉత్తారణాయ నమః)

ఉత్తారణః = సంసార సముద్రమును దాటించువాడు.

924. దుష్కృతిహా (ఓం దుష్కృతిఘ్నే నమః)

దుష్కృతిహా = సాధకులలో యున్న చెడువాసనలను అంతరింప చేయువాడు.

925. పుణ్యః (ఓం పుణ్యాయ నమః)(చూ.. 687)

పుణ్యః = ప్రాణులకు పవిత్రతను చేకూర్చు పుణ్య స్వరూపుడు.

926. దుస్వప్న నాశనః (ఓం దుస్స్వప్ననాశనాయ నమః)

దుస్వప్న నాశనః = చెడు స్వప్నములను నాశనము చేయువాడు.

వీరహా- రక్షణ- స్సన్తో- జీవనః- పర్యవస్థితః॥(923-931)

- చెడు ప్రభావములను నశింపచేయువాడు - రక్షణ స్వరూపుడు - సాధువుల సమూహాము - జలశక్తి స్వరూపుడు - అంతటా వ్యాప్తి పొందుతున్న వాడు -

927. వీరహా (ఓం వీరఘ్నే నమః)(చూ. 166,741)

వీరహా = భక్తుల మనస్సులు వివిధ మార్గములలో ప్రయాణించకుండ క్రమము చేయువాడు.

928. రక్షణః (ఓం రక్షణాయ నమః)

రక్షణః = రక్షించువాడైనందున భగవానుడు రక్షణః అని స్తవనీయుడయ్యెను.

929. సంతః (ఓం సంతాయ నమః)

సంతః = పవిత్ర స్వరూపుడు.

930. జీవనః (ఓం జీవనాయ నమః)

జీవనః = సర్వ జీవులయందు ప్రాణశక్తి తానైనవాడు.

931. పర్యవస్థితః (ఓం పర్యవస్థితాయ నమః)

పర్యవస్థితః = అన్నివైపుల అందరిలో వ్యాపించి యున్నవాడు.

99.తా) పరమాత్ముడు చెడ్డ పనులను తన మంచి పనుల రూపమున నశింప చేయుచూ జీవులను మోక్షస్థితిలోనికి ఉద్ధరించువాడు. చెడు కలలను నాశనము చేసి రాక్షస వీరులను చంపుచూ సజ్జనుల కొరకు రక్షణ కలిగించువాడు. ప్రాణ రూపంలో ఉండి సర్వజీవులనూ జీవింపచేస్తూ విశ్వానికి అన్ని వైపులా వ్యాపించి నిలచియున్నవాడు.

100.అనన్తరూపో-ఽ(అ)నన్తశ్రీ-ర్జితమన్యు-ర్భయాపహః।

- ముగియని రూపసంపద కలిగియున్నవాడు - ముగియని వస్తు సంపద కలిగియున్నవాడు - క్రోధమును గెలిచినవాడు - వెరపు నడంచువాడు -

932. అనంతరూపః (ఓం అనంతరూపాయ నమః)

అనంతరూపః = అనంతమైన రూపములు గలవాడు.

933. అనంత శ్రీః (ఓం అనంతశ్రియే నమః)

అనంత శ్రీః = అంతము లేని శక్తివంతుడైనవాడు.

934. జితమన్యుః (ఓం జితమన్యవే నమః)

జితమన్యుః = క్రోధము ఎఱుగని వాడు.

935. భయాపహః (ఓం భయాపహాయ నమః)

భయాపహః = భయమును పోగొట్టువాడు.

చతురశ్రో-గభీరాత్మా-విదిశో-వ్యాదిశో-దిశః॥(932-940)

- చదరాకారుడు - లోతైన స్వభావము కలవాడు - దిశలు లేనివాడు - ఆదేశించువాడు - కర్మ ఫలదాత -

936. చతురశ్రః (ఓం చతురశ్రాయ నమః)

చతురశ్రః = జీవులకు కర్మఫలములను న్యాయముగా పంచువాడు.

937. గభీరాత్మా (ఓం గభీరాత్మనే నమః)

గభీరాత్మా = గ్రహింప శక్యము గాని స్వరూపము గలవాడు.

938. విదిశః (ఓం విదిశాయ నమః)

విదిశః = అధికారులైన వారికి ఫలము ననుగ్రహించుటలో ప్రత్యేకత కలిగియున్నవాడు.

939. వ్యాదిశః (ఓం వ్యాదిశాయ నమః)

వ్యాదిశః = వారి వారి అర్హతలను గమనించి బ్రహ్మాదులను సైతము నియమించి, ఆజ్ఞాపించువాడు.

940. దిశః (ఓం దిశాయ నమః)

దిశః = వేదముద్వారా మానవుల కర్మఫలములను తెలియజేయువాడు.

100.తా) పరమాత్ముడు అసంఖ్యాకములైన రూపములు గలవాడు. అనంతమైన వైభవము కలవాడు. అతడు కోపమును జయించి చతురస్రమై భయమును పోగొట్టు లోతైన ఆత్మకలిగి, అన్ని దిశలందు వ్యాపించియున్నాడు. అన్ని దిశలు యందు అంతర్దిశల యందు వ్యాపించుటయే కాక అన్ని దిక్కులకు తానే దిక్కు అయినవాడు.

101.అనాది-ర్భూర్భువో-లక్ష్మీః-సువీరో-రుచిరాంగదః।

- ఆది లేనివాడు - భూలోకము, భువర్లోకము తానైనవాడు - లక్ష్మీదేవి తానైనవాడు - మంచి వీరుడైనవాడు - కాంతిగల బాహుపురులను కలిగియున్నవాడు -

941. అనాదిః (ఓం అనాదయే నమః)

అనాదిః = ఆదిలేనివాడు.

942. భూర్భువః ఓం భూర్భువాయ నమః

భూర్భువః = సర్వభూతములకు ఆధారమైన భూమికి కూడా భూః ఆధారమైనవాడు.

943. లక్ష్మీః (ఓం లక్ష్మ్యై నమః)

లక్ష్మీః = లక్ష్మీ స్వరూపుడు.

944. సువీరః (ఓం సువీరాయ నమః)

సువీరః = అనేక విధములైన సుందర పోకడలు గలవాడు.

945. రుచిరాంగదః (ఓం రుచిరాంగదాయ నమః)

రుచిరాంగదః = మంగళమైన బాహువులు గలవాడు.

జననో- జనజన్మాదిః- భీమో- భీమపరాక్రమః॥(941-949)

- పుట్టుక తానైనవాడు - ప్రాణుల జన్మలకు మొదటి మెట్టయినవాడు -
భయంకరుడు (దుర్జనులకు) - భయంకరమైన పరాక్రమము కలిగియున్నవాడు -

946. జననః (ఓం జననాయ నమః)

జననః = సర్వ ప్రాణులను సృజించినవాడు.

947. జన జన్మాదిః (ఓం జనజన్మాదయే నమః)

జన జన్మాదిః = జన్మించు ప్రాణుల జన్మకు ఆధారమైనవాడు.

948. భీమః (ఓం భీమాయ నమః)(చూ.. 357)

భీమః = అధర్మపరుల హృదయములో భీతిని కలిగించు భయరూపుడు.

949. భీమ పరాక్రమః (ఓం భీమపరాక్రమాయ నమః)

భీమ పరాక్రమః = విరోధులకు భయంకరమై గోచరించువాడు.

101.తా) పరమాత్మను అన్ని భూతముల పుట్టుక ప్రారంభకునిగా, తనకు తాను ప్రారంభము లేనివానిగా (భూమికి భూమిగా) ఆధారానికి ఆధారమైనవానిగా, లక్ష్మిగా, స్వయంగా ప్రకాశించు ఆభరణములు దరించిన గొప్ప వీరునిగా భావించి ధ్యానము చేయాలి. సమస్త ప్రాణులను జన్మింపచేయువాడై వాటి పుట్టుకకు మూలకారణమైనవాడు. ఆయన భయంకరమైన పరాక్రమము కలవాడు. కనుక ఆయన రూపము భయం కలిగించును.

102.ఆధారనిలయో - ధాతా - పుష్పహాసః - ప్రజాగరః॥

- ఆధార స్వరూపుడు - ఆధారరహితుడు - పువ్వువంటి నవ్వు కలవాడు -
ఎల్లపుడు జాగరూకుడైన ప్రజ్ఞానమూర్తి -

950. **ఆధార నిలయః** (ఓం ఆధారనిలయాయ నమః)

ఆధార నిలయః = సృష్టికి ఆధారమైన పృధ్వి, జలము, తేజము, వాయువు, ఆకాశము అను పంచ మహాభూతములకు ఆధారమైనవాడు.

951. **అధాతా** (ఓం అధాత్రే నమః)(చూ.. 43)

అధాతా = తానే ఆధారమైనవాడు.

952. **పుష్పహాసః** (ఓం పుష్పహాసాయ నమః)

పుష్పహాసః = మొగ్గ పువ్వుగా వికసించునట్లు ప్రపంచరూపమున వికసించువాడు.

953. **ప్రజాగరః** (ఓం ప్రజాగరాయ నమః)

ప్రజాగరః = సదా మేల్కొనియుండువాడు.

ఊర్ధ్వగ-స్సత్పథాచారః-ప్రాణదః-ప్రణవః-పణః॥ (950-958)

- ఉన్నతస్థానమునకు పయనించువాడు - శాశ్వతస్థానము చేర్చు నడవడి కలవాడు -
జీవులకు ఊపిరి నొసగువాడు - ప్రణవాకారుడు - విలువలవాడు -

954. **ఊర్ధ్వగః** (ఓం ఊర్ధ్వగాయ నమః)

ఊర్ధ్వగః = సర్వుల కన్నా పైనుండువాడు.

955. **సత్పథాచారః** (ఓం సత్పథాచార్య నమః)

సత్పథాచారః = సత్పురుషుల మార్గములో చరించువాడు.

956. **ప్రాణదః** (ఓం ప్రాణదాయ నమః)(చూ. 65,321)

ప్రాణదః = ప్రాణ ప్రదాత యైనవాడు.

957. **ప్రణవః** (ఓం ప్రణవాయ నమః)

(ప్రణవః = ప్రణవ స్వరూపుడైనవాడు.

958. **పణః** (ఓం పణాయ నమః)

పణః = సర్వ కార్యములను నిర్వహించువాడు.

102.తా) నారాయణుని ఈ సృష్టి ఆధారమే తన నివాసమైనవానిగా, అన్ని లోకాలకు ఆధారభూతునిగా, పుష్పము వికసించునట్లుఉండు తన చిరునవ్వుతో సృష్టిని భౌతిక లోకములోకి వ్యక్తీకరించువానిగా, సమస్తమందు ఎల్లప్పుడు మేల్కొని యుండు వానిగా, జీవులలో మంచిపనిచేయు ఆధారమే తన మార్గముగా, పైకి ప్రయాణము చేయువానిగా, ప్రాణశక్తి నిచ్చువానిగా, శ్వాసను, వాక్కును, సృష్టియొక్క మూలమును కూడా ఇచ్చువానిగా ఉన్నాడు.

103.ప్రమాణం- ప్రాణనిలయః- ప్రాణభృ- త్ప్రాణజీవనః।

– ప్రత్యక్ష్యాది జ్ఞాన కారణ స్వరూపము – ప్రాణములకు ఉనికి – ప్రాణములను భరించువాడు – ప్రాణములకు జీవము – జీవాత్మ స్వరూపము –

959. ప్రమాణః (ఓం ప్రమాణాయ నమః)(చూ.. 428)

ప్రమాణః = స్వయముగానే జ్ఞానస్వరూపుడై యున్నవాడు.

960. ప్రాణ నిలయః (ఓం ప్రాణనిలయాయ నమః)

ప్రాణ నిలయః = సమస్త జీవుల అంతిమ విరామ స్థానమైనవాడు.

961. ప్రాణభృత్ (ఓం ప్రాణభృతే నమః)

ప్రాణభృత్ = ప్రాణములను పోషించువాడు.

962. ప్రాణజీవనః (ఓం ప్రాణజీవనాయ నమః)

ప్రాణజీవనః = ప్రాణ వాయువుల ద్వారా ప్రాణులను జీవింపజేయువాడు.

తత్త్వం-తత్త్వవి-దేకాత్మా-జన్మమృత్యుజరాతిగః॥(959-966)

– తత్వస్వరూపము – తత్వము తెలిసినవాడు – అద్వితీయమైన ఆత్మస్వరూపము – షడ్వికారాతీతుడు –

963. తత్త్వః (ఓం తత్త్వాయ నమః)

తత్త్వం = సత్యస్వరూపమైనందున భగవానుడు తత్త్వం అని తెలియబడిన వాడు.

964. తత్త్వవిత్ (ఓం తత్త్వవిదే నమః)

తత్త్వవిత్ = సత్యవిదుడైన భగవానుడు తత్త్వవిత్ అని స్తుతించబడువాడు.

965. ఏకాత్మా (ఓం ఏకాత్మనే నమః)

ఏకాత్మా = ఏకమై, అద్వితాయమైన పరమాత్మ.

966. జన్మమృత్యు జరాతిగ (ఓం జన్మమృత్యుజరాతిగాయ నమః)

జన్మమృత్యు జరాతిగ = పుట్టుట, ఉండుట, పెరుగుట, మార్పుచెందుట, కృశించుట, నశించుట వంటి వికారములకు లోనుగానివాడు.

103.తా) భగవంతుడు సరియైన కొలతయై ప్రాణస్పందనకు స్థానమైనవాడు. అన్ని రూపములలో తానుండి ప్రాణాలను నిలుపుతూ ప్రాణములు అని పేరున్న వాయువుల ద్వారా ప్రాణులను నిలుపుతూ జీవింపచేయువాడు. అమృతమని, సత్యమని పేరుగల (తత్త్వము) పరమార్థముచే పరతత్వ స్వరూపాన్ని ఉన్నది ఉన్నట్లు ఎరిగి ఒకే ఆత్మగా నుండువాడు. కనుక పుట్టుక, చావు, ముసలితనము అనువాటిని దాటినవాడు.

104.భూర్భువస్స్వస్తరు - స్తారః - సవితా - ప్రపితామహః

- భూ భువర్లోకములకు కల్పవృక్షమైనవాడు - తరింపజేయువాడు - పితృస్వరూపుడు - పితామహునకు తండ్రి -

967. భూర్భువః స్వస్తరుః (ఓం భూర్భువః స్వస్తరవే నమః)

భూర్భువఃస్వస్తరుః = భూః భువః స్వః అను వ్యాహృతి రూపములు మూడు గలవాడు.

968. తారః (ఓం తారాయ నమః)(చూ.. 338)

తారః = సంసార సాగరమును దాటించువాడు.

969. సవితా (ఓం సవిత్రే నమః)(చూ. 884)

సవితా = తండ్రి వంటివాడైన భగవానుడు.

970. ప్రపితామహః (ఓం ప్రపితామహాయ నమః)

ప్రపితామహః = బ్రహ్మదేవునికి కూడా తండ్రియైనవాడు. (967-975)

యజ్ఞో-యజ్ఞపతి-ర్యజ్వా-యజ్ఞాంగో-యజ్ఞవాహనః॥/

- యజ్ఞకర్మ స్వరూపుడు - యజ్ఞమునకు అధిష్ఠానదైవము - యజ్ఞము చేయువాడు - యజ్ఞమునకు సంబంధించిన అంగములు కలవాడు - యజ్ఞము సఫలముగా చేయువాడు -

971. యజ్ఞః (ఓం యజ్ఞాయ నమః)(చూ.. 445)

యజ్ఞః = యజ్ఞ స్వరూపుడు.

972. యజ్ఞపతిః (ఓం యజ్ఞపతయే నమః)

యజ్ఞపతిః = యజ్ఞములో అధిష్ఠాన దేవత తానైన భగవానుడు.

973. యజ్వా (ఓం యజ్వనే నమః)

యజ్వా = యజ్ఞములో యజమాని.

974. యజ్ఞాంగః (ఓం యజ్ఞాంగాయ నమః)

యజ్ఞాంగః = యజ్ఞము లోని అంగములన్నియు తానే అయినవాడు.

975. యజ్ఞవాహనః (ఓం యజ్ఞావాహనాయ నమః)

యజ్ఞవాహనః = ఫలహేతువులైన యజ్ఞములు వాహనములుగా కలవాడు.

104.తా) పరమాత్మను భౌతికము, శక్తి, ప్రజ్ఞాలోకాలుగా భావించి ధ్యానించాలి. ఆయన సృష్టివృక్షమై తరింప జేయువానిగా, మరియు అందరికి ముత్తాతవంటి వాడైయున్నాడు. ఆయనయే యజ్ఞము. యజ్ఞమును రక్షించువాడు, యజ్ఞము చేయువాడు. మరియు యజ్ఞమునకు ప్రతిబింబము. ఆయన ఈ సమస్త యజ్ఞమున కంతటికీ వాహనము వంటివాడు.

105.యజ్ఞభృత్-యజ్ఞకృత్-యజ్ఞీ-యజ్ఞభుక్-యజ్ఞసాధనః

– యజ్ఞములను కాపాడువాడు – యజ్ఞములను నెలకొల్పినవాడు – యజ్ఞనమునకు యజమాని – యజ్ఞఫలము ననుభవించువాడు – యజ్ఞము సాధనముగా కలవాడు –

976. యజ్ఞభృత్ (ఓం యజ్ఞభృతే నమః)

యజ్ఞభృత్ = యజ్ఞములను సంరక్షించువాడు.

977. యజ్ఞకృత్ (ఓం యజ్ఞకృతే నమః)

యజ్ఞకృత్ = యజ్ఞములను నిర్వహించువాడు.

978. యజ్ఞీ (ఓం యజ్ఞినే నమః)

యజ్ఞీ = యజ్ఞములందు ప్రధానముగా ఆరాధించబడువాడు.

979. యజ్ఞభుక్ (ఓం యజ్ఞభుజే నమః)

యజ్ఞభుక్ = యజ్ఞఫలమును అనుభవించువాడు.

980. యజ్ఞసాధనః (ఓం యజ్ఞసాధనాయ నమః)

యజ్ఞసాధనః = తనను పొందుటకు యజ్ఞములు సాధనములుగా గలవాడు.

యజ్ఞాన్తకృత్-యజ్ఞగుహ్య-మన్న-మన్నాదఏవచ॥(976-984)

- యజ్ఞమును కొనసాగించువాడు - యజ్ఞ ఫలదాత -
యజ్ఞమున గుప్తమైన శక్తిరూపుడు - తినబడు ఆహారము - ఆహారము తినువాడు -

981. యజ్ఞాంతకృత్ (ఓం యజ్ఞాంతకృతే నమః)

యజ్ఞాంతకృత్ = యజ్ఞఫలము నిచ్చువాడు.

982. యజ్ఞగుహ్యమ్ (ఓం యజ్ఞగుహ్యాయ నమః)

యజ్ఞగుహ్యమ్ = గోప్యమైన యజ్ఞము తానైనవాడు.

983. అన్నం (ఓం అన్నాయ నమః)

అన్నం = ఆహారము తానైనవాడు.

984. అన్నాదః (ఓం అన్నాదాయ నమః)

అన్నాదః = అన్నము భక్షించువాడు.

105.తా) ఈ జగత్తు ఆద్యంతాలలో యజ్ఞాన్ని ఆచరిస్తూ, యజ్ఞధారణ చేస్తూ యజ్ఞములు తన సొత్తుగా గలవాడు. యజ్ఞమును అనుభవించి సాధించువాడు. యజ్ఞ సంబంధ ఫలప్రాప్తిని కలిగించువాడు. యజ్ఞాలలో తానే రహస్యంగా దాగి అన్నము తినువారియందు, తినబడు ఆహారమునందు తానే ఉన్నాడు.

106. ఆత్మయోని - స్స్వయంజాతో - వైఖాన - స్సామగాయనః।

- ఆత్మ కారణుడు - తనంతట తానే పుట్టినవాడు -
బ్రహ్మదేవుని సంతానమైనవాడు - సామగానము చేయువాడు -

985. ఆత్మయోనిః (ఓం ఆత్మయోనయే నమః)

ఆత్మయోనిః = తన ఆవిర్భావమునకు తానే కారణమైనవాడు.

986. స్వయంజాతః (ఓం స్వయంజాతాయ నమః)

స్వయంజాతః = మరొకరి ప్రమేయము లేకనే తనకు తానుగా ఆవిర్భవించువాడు.

987. వైఖానః (ఓం వైఖనాయ నమః)

వైఖానః = ప్రాపంచిక దుఃఖమును నివారించువాడు.

988. సామగాయనః (ఓం సామగాయనాయ నమః)

సామగాయనః = సామగానము చేయువాడు.

దేవకీనన్దన - స్రష్టా - క్షితీశః - పాపనాశనః॥(985-992)

- దేవకి బిడ్డ - సృష్టికర్త - భూపతి - పాపములను నశింపచేయువాడు -

989. దేవకీనందనః (ఓం దేవకీనందనాయ నమః)

దేవకీనందనః = దేవకీ పుత్రుడైన శ్రీ కృష్ణుడు.

990. స్రష్టా (ఓం స్రష్ట్రే నమః)(చూ.. 588)

స్రష్టా = సృష్టికర్త

991. క్షితీశః (ఓం క్షితీశాయ నమః)

క్షితీశః = భూమికి నాధుడైనవాడు.

992. పాపనాశనః (ఓం పాపనాశనాయ నమః)

పాపనాశనః = పాపములను నశింపజేయువాడు.

106.తా) నారాయణుని తనయందు తానే పుట్టుక కలిగినవానిగా, తనను తనలో నుండి త్రవ్వుకొనువానిగా, తనకు తనే పుట్టినవానిగా ఆయన తన గానముగా తనను సృష్టించుకొనుచున్నవానిగా, ఆయన ఈ జగత్తంతటికీ సృష్టికర్తగా అధిపతియై రక్షించుచూ, నశింపచేస్తూ పాపములను కూడా నశింపచేస్తూ దేవకీ నందనుడైయున్నాడు.

107.శఙ్ఖభృత్- నన్దకీ- చక్రీ- శార్ఙ్గధన్వా- గదాధరః।

- పాంచజన్యమను శంకము ధరించినవాడు - నందకి అను ఖడ్గము ధరించినవాడు - సుదర్శన చక్రము గలవాడు - శారంజ్గము అను ధనస్సు ధరించినవాడు -

993. శంఖభృత్ (ఓం శంఖభృతే నమః)

శంఖభృత్ = పాపములను నశింపజేయువాడు.

994. నందకీ (ఓం నందకినే నమః)

నందకీ = నందకమను ఖడ్గమును ధరించినవాడు.

995. చక్రీ (ఓం చక్రిణే నమః)(చూ.. 908)

చక్రీ = సుదర్శనమను చక్రమును ధరించినవాడు.

996. శార్ఙ్గధన్వా (ఓం శార్ఙ్గధన్వనే నమః)

శార్ఙ్గధన్వా = శారంగము అనెడి ధనుస్సు కలవాడు.

997. గదాధరః (ఓం గదాధరాయ నమః)

గదాధరః = కౌమోదకి యనెడి గదను ధరించినవాడు.

రథాంగపాణి–రక్షోభ్యః–సర్వప్రహరణాయుధః॥(993-1000)

– కౌమోదకి అను గదను ధరించినవాడు – చక్రము చేతిలో దాల్చువాడు – వ్యాకుల మందనివాడు – లోకములో నేదియైనా చక్కగా దండనార్థము వాడుకొను ఆయుధముగా గలవాడు –

998. రథాంగపాణిః (ఓం రథాంగపాణయే నమః)

రథాంగపాణిః = చక్రము చేతియందు గలవాడు.

999. అక్షోభ్యః (ఓం అక్షోభ్యాయ నమః)(చూ.. 801)

అక్షోభ్యః = కలవరము లేనివాడు.

1000. సర్వ ప్రహరణాయుధః (ఓం సర్వప్రహరణాయుధాయ నమః)

సర్వ ప్రహరణాయుధః= సర్వ విధ అయుధములు కలవాడు.

107.తా) పరమాత్ముడు శంఖమును, నందకమను పేరుగల ఖడ్గమును, చక్రమును, శార్ఙ్గమను ధనుస్సును ధరించినవాడు. రథచక్రము చేతియందు ధరించుటవలన క్షోభింపచేయుటకు అలవికానివాడు, అన్ని ఆయుధములను చక్కగా ప్రయోగించువాడు.

107. శఙ్ఖభృత్ – న్నన్దకీ – చక్రీ – శార్ఙ్గధన్వా – గదాధరః।
రథాంగపాణి – రక్షోభ్యః – సర్వప్రహరణాయుధః॥ (993-1000)

(107వ శ్లోకమును రెండు మార్లు అనుసంధించాలి)

శ్రీ సర్వ ప్రహరణాయుధ ఓం నమ ఇతి

108. వనమాలీ గదీ శార్ఙ్గీ శంఖీ చక్రీ చ నన్దకీ।
శ్రీమన్నారాయణో విష్ణుః వాసుదేవో ऽభిరక్షతు॥

108.తా) పాంచజన్యమను శంఖము, సుదర్శనమను చక్రము, కౌమోదకిఅను గదా, శార్ఙ్గమను ధనుస్సులను, నందకమను కత్తిని ధరించిన శ్రీమన్నారాయణుడు వనపుష్పములతో చేసిన మాలను ధరించినవాడై అంతటా వ్యాపించు వసుదేవుని కుమారుడు తానేయగు శ్రీమహావిష్ణువు అన్ని దిక్కుల నుండి (నన్ను) రక్షించుగాక!

(108వ శ్లోకమును రెండు మార్లు అనుసంధించలి)

ఇతి శ్రీ విష్ణు సహస్రనామ స్తోత్రమ్ సంపూర్ణమ్





(ఎక్కడైనా తప్పులు ఉంటే సహృదయంతో తెలియజేయవలసినదిగా మనవి.–944 044 9650, 994 994 1430)